సంపుటము VII
నం. 1

16 ఏప్రిల్, 1990
సోమవారము,
(శక సం. 1912
చైత్రం 26).

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

విషయ సూచిక

| | | పేజీ. నం. |
|---|---|---|
| 1. | ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు. | .. 1 |
| 2. | సభాసమక్షములో వుంచిన వివరణ | .. 2 |
| 3. | స్వల్పవ్యవధి ప్రశ్న – వాగ్రూప సమాధానములు | .. 58 |
| 4. | ఆర్థికశాఖా మంత్రిగారి ప్రకటన: | .. 60 |
| | -1990-జూన్‌లో జరుపబోవు ఇంటర్ మీడియట్ పబ్లిక్ పరీక్ష గురించి. | .. |
| 5. | సభా కార్యక్రమము. | .. 61 |
| 6. | 1990-91 సంవత్సరమునకు బడ్జెటు గ్రాంట్ల కొరకు అభ్యర్థన: | .. 84 |

1. అభ్యర్థన నెం. – XXXVII సాగునీరు.
2. అభ్యర్థన నెం. – XLV విజ్ఞానశాస్త్రము, సాంకేతిక విద్య మరియు పరిసరములు
3. అభ్యర్థన నెం. – XXXVIII చిన్నతరహా సాగునీరు
4. అభ్యర్థన నెం. – XXXIX విద్యుచ్ఛక్తి అభివృద్ధి (ప్రతిపాదింపబడినవి)

(తరువాయి మూడవ కవరులో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రింపబడినది,
1991.

<u>ఆంధ్రప్రదేశ్ శాసనసభ</u>

<u>ప్రధానాధికారులు</u>

| | |
|---|---|
| సభాపతి | : శ్రీ పి. రామచంద్రారెడ్డి |
| ఉపసభాపతి | : శ్రీ ఎ. ధర్మారావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : శ్రీ కె. ప్రభాకరరావు |
| | : శ్రీమతి ఎస్. ఉమాదేవి వెంకటస్వామిరెడ్డి |
| | : శ్రీ డి. శ్రీపాదరావు |
| | : శ్రీ కె. కళావెంకటరావు |
| | : శ్రీ కె. ఎర్రన్నాయుడు |
| | : శ్రీ జి. యాదగిరిరెడ్డి |
| కార్యదర్శి | : శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శి | : శ్రీ పి. సత్యనారాయణశాస్త్రి |
| ఉపకార్యదర్శులు | : శ్రీ వి.వి. భాస్కరరావు |
| | : ఎన్. సూర్యనారాయణమూర్తి |
| సహాయ కార్యదర్శులు | : శ్రీమతి ఎస్.జి. సుమిత్రాబాయి |
| | : శ్రీ ఏ. పద్మనాభన్ |
| | : శ్రీ జి. సూర్యనారాయణరెడ్డి |
| | : శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి |
| | : శ్రీ టి.వి. రామారావు |
| | : శ్రీ జి. రంగారెడ్డి |
| | : శ్రీ కె. శౌరిరెడ్డి |
| | : శ్రీ ధి. సుబ్రహ్మణ్యం |
| | : ఏ.డి. భాస్కరరెడ్డి |
| చీఫ్ రిపోర్టర్ | : శ్రీ ఎం.హెచ్. కేశవరావు |

పేజి·నెం

1990–91 సంవత్సరమునకు బడ్జెటు .. 86
గ్రాంట్ల కొరకు అభ్యర్థన:

1· అభ్యర్థన నెం· XXXIII మత్స్యపరిశ్రమ

2· అభ్యర్థన నెం· XXXV సహకారం

3· అభ్యర్థన నెం· XXXI వ్యవసాయం

4· అభ్యర్థన నెం· XXXIV అడవులు

5· అభ్యర్థన నెం· XLVIII పౌరసరఫరాలు పరిపాలన

6· అభ్యర్థన నెం· XXXII పశుసంవర్థక మరియు పాడిపరిశ్రమాభివృద్ధి


-(కొనసాగుతున్నది)·

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(రెండవ సమావేశము : ఇరవైయొక్కవ రోజు)

సోమవారము, ఏప్రిల్ 16, 1990.

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(ఉపసభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

## ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

### VIEWS OF THE GOVERNMENT ON SARKARIA COMMISSION

230-

*449-Q.- Sarvasri T. Purushothama Rao (Warangal), M. Narasimha Reddy (Shyampet), J. Janardhan Reddy (Mahabooba-bad), G. Chinna Reddy (Wanaparthy), and S. Chandrasekhar (Palair):- Will the Chief Minister be pleased to state:

(a) whether the Government have communicated its views on the recommendations of the Sarkaria Commission on Centre-State Relations;

(b) if so, a copy of such views may be laid on the Table of the House; anu

(c) whether the said views are still relevant?

Dr. M. Channa Reddy (Chief Minister):- (a) Yes please.

(b) Copy is placed on the table of the House.

(c) This requires some time to examine the details by the present Government.

శ్రీ టి. పురుషోత్తమరావు:- అధ్యక్షా, గత ప్రభుత్వం సర్కారియా కమీషనుపై చెప్పినటువంటి అభిప్రాయాలను యీ రిపోర్టులో చెప్పడం జరిగింది. ఆ అభిప్రాయాలు అన్నీ ఆమోదయోగ్యమేనా? దానిలో ముఖ్యంగా, గవర్నరు వ్యవస్థపై గత ప్రభుత్వం చేప్పినటువంటి అభిప్రాయాలలో యీ ప్రభుత్వం యొక్క అభిప్రాయాలు ఏమిటి అని అడుగుతున్నాను.

డాక్టరు యం. చెన్నారెడ్డి:- నేను మనవిచేశాను. ఈ ప్రభుత్వము యీ విషయాలు అన్నీ వివరంగా ఆలోచన చేస్తుంది తరువాత.

శ్రీ యం. ఓంకార్ (నర్సంపేట):- ఈ సర్కారియా కమీషను రికమండేషన్సును ఆలోచించడానికి కొంత సమయం అవసరం అవుతుందని ముఖ్యమంత్రిగారు సెలవిచ్చారు. ఒక నెల రోజులు తీసుకుంటారా లేకపోతే అరు నెలలు తీసుకుంటారా? ఏదైనా ఒకటి

* An asterisk before the name indicates confirmation by the Member.

నిర్దుష్టంగా చెబుతారా? ఇప్పుడు కేంద్రములో కూడ ప్రభుత్వం మారింది, రాష్ట్రములో కూడ మారింది. ఈ దృష్ట్యా ఒక స్పష్టమైన అభిప్రాయము రాష్ట్ర శాసనసభకు, ప్రజలకు వుండవలసిన అవసరం వుంటుంది. కనుక ఎప్పటివరకు చెబుతారు?

డాక్టరు యం. చెన్నారెడ్డి:– ఆ అభిప్రాయాల మీద ప్రస్తుత ప్రభుత్వము వివరంగా ఆలోచించడానికి కొంత సమయం పడుతుందని అన్నాను. మొత్తానికి వాటి మీద విచారణ చేసి అభిప్రాయాలు చెప్పాలనే కోరిక కనబడుతుంది. వచ్చే మూడు నెలల్లో పూర్తి చేస్తాం.

## పరిశ్రమలను నెలకొల్పుటకు పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహకములు

231–

*502–సర్వశ్రీ పి. అశోక గజపతిరాజు (విజయనగరం), బి. గోపాలకృష్ణారెడ్డి (శ్రీకాళహస్తి):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో పరిశ్రమలను నెలకొల్పుటకు, 5–1–1990న ముఖ్యమంత్రి పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకంగా అనేక సహాయకములను ప్రకటించిన విషయం వాస్తవమేనా;

(ఆ) ప్రోత్సాహకాల వివరాలేవి, అవి ఏ ఏ ప్రాంతాలలో వర్తిస్తాయి?

ముఖ్యమంత్రిగారి తరపున ఆర్థికమంత్రి (శ్రీ కె. రోశయ్య):– (అ) (ఆ) ఇందుకు సంబంధించి ఒక వివరణను సభాసమక్షంలో ఉంచడమయింది.

### సభాసమక్షములో వుంచిన వివరణ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్త పరిశ్రమలను నెలకొల్పడానికి వీలుగా ప్రభుత్వం, 16–10–1989 తేది పరిశ్రమలు, వాణిజ్య (ఐఎ) శాఖ ఎంఎస్.నెం.498 జి.ఓ.లో కొన్ని ప్రోత్సాహకాలను ప్రకటించింది. ఈ ప్రోత్సాహకాలకు సంబంధించిన ప్రధాన అంశాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

<u>పెట్టుబడి సబ్సిడీ (ఇన్వెస్టుమెంటు సబ్సిడీ)</u>

అనుబంధంలో పేర్కొన్నట్టి పరిశ్రమలు కాకుండా, రాష్ట్రంలో నెలకొల్పే ఇతర కొత్త పరిశ్రమలకు, పెట్టుబడికి సంబంధించిన ఈ క్రింది రాయితీలను పొందడానికి అర్హతలభిస్తుంది.

<u>చిన్నతరహా, మధ్యతరహా, భారీ పరిశ్రమలు</u>

| ప్రాంతం | సబ్సిడీ శాతం |
|---|---|
| శ్రీకాకుళం, అనంతపురం, అదిలాబాదు జిల్లాలు | పెట్టుబడి వ్యయంలో 20 శాతం, సబ్సిడీ మొత్తం రూ. 20 లక్షలకు మించకుండా, |
| రాష్ట్రంలోని ఇతర జిల్లాలు | పెట్టుబడి వ్యయంలో 15 శాతం సబ్సిడీ మొత్తం రూ. 15 లక్షలకు మించకుండా, |

అమ్మకం పన్ను మాఫీ/ట్యాక్సు హాలిడే

| ప్రాంతం | మాఫీ/ట్యాక్సు హాలిడే అయిన అమ్మకం పన్నుశాతం (క్రొత్త పారిశ్రామిక యూనిట్లలో తయారయిన ఉత్పత్తుల మీద) | కాలపరిమితి |
|---|---|---|
| | **మధ్యతరహా, భారీ పరిశ్రమలు - అమ్మకం పన్ను మాఫీ** | |
| శ్రీకాకుళం, అనంతపురం అదిలాబాదు జిల్లాలు | మొత్తం మాఫీ కాలంలో నిర్ణీత పెట్టుబడిలో 100 శాతం | 10 సంవత్సరాలు గరిష్ట కాలపరిమితి వరకు |
| రాష్ట్రంలోని అన్ని ఇతర జిల్లాలు | మొత్తం మాఫీకాలంలో నిర్ణీత పెట్టుబడిలో 50 నుండి 75 శాతం వరకు | 10 సంవత్సరాల గరిష్ట కాలపరిమితి |

గమనిక: (1) 50 నుండి 75 శాతం వరకు అమ్మకం పన్ను మాఫీకి అర్హతగల ప్రాంతాలకు సంబంధించిన ప్రకటనను, పరిశ్రమల స్వభావాన్ని దృష్టిలో ఉంచుకుని మాఫీ కాలపరిమితిని నిర్ణయించేందుకు మార్గదర్శక సూత్రాలను విడిగా జారీచేయడం జరుగుతుంది.

(2) కొత్త పారిశ్రామిక యూనిటులో భూమి, భవనాలు, యంత్రాల మీద పెట్టిన పెట్టుబడిని, నిర్ణీత పెట్టుబడిగా భావించాలి.

చిన్న తరహా పరిశ్రమలు - సేల్సుటాక్సు హాలిడే

| | | |
|---|---|---|
| రాష్ట్రంలోని అన్ని జిల్లాలు | మొత్తం హాలిడే పీరియడ్‌లో అమ్మకం పన్నులో రు.35.00 లక్షల గరిష్ట పరిమితికి లోబడి 5 ఏళ్ళ కాలంపాటు సేల్సు ట్యాక్సు హాలిడే. | |

గమనిక:- 16.10.1989 తేది పరిశ్రమలు, వాణిజ్య శాఖ ఎంఎస్.నెం.498 జి.ఓ.కు గల అనుబంధాన్ని జతపరచడమయింది.

పైన పేర్కొన్న ప్రోత్సాహకాలను, జి.ఓ.కు గల అనుబంధంలో పేర్కొన్న పరిశ్రమలకు, హైదరాబాదు, విశాఖపట్నం, విజయవాడ మునిసిపలు కార్పొరేషను పరిధులలో నెలకొల్పే పరిశ్రమలకు కల్పించడం జరగదు.

ఈ ప్రోత్సాహకాలు 3.10.1989 నుండి 2.10.1992 వరకు అమలులో ఉంటాయి.

Sri P. Asoka Gajapathi Raju:- The Chief Minister has announced a package of incentives, we know from the statement

which has been placed on the Table of the House. Are the incentives those which have been announced by the previous Government?

The question now is, that the central subsidy was stopped in certain areas. From which date, was it stopped? Will the State Government continue the subsidy which was under the State Government? A number of units have to be paid the subsidy. What is the amount required? What is the amount released? What is the policy of the Government in acquiring the land for industries in notified areas?

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, యాక్చువల్‌గా యీ ప్రశ్న, ఏద్నైనా ప్యాకేజ్ డీల్ ప్రకటించిందా అని. 1989లో ప్రకటించినటువంటి ప్యాకేజ్ డీల్ ఏద్నైతే వుందో దానిని సభా సమక్షములో వుంచడం జరిగింది. రెండవది, ముఖ్యమంత్రిగారు యిటీవల ఏదో ఒక ప్రకటన చేశారనే మాట చెప్పారు. దానికి సంబంధించి నావద్ద సమాచారం లేదు. మూడవది, కేంద్ర ప్రభుత్వము సబ్సిడి నిలుపుదల చేశారా అని అడిగారు. ఒకసారి నిలుపుదల చేసిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం కోరిన మేరకు 31-12-89 వరకు కూడ పొడిగిస్తూ వచ్చారు. 31-12-89 తరువాత కేంద్ర ప్రభుత్వ సబ్సిడి అమలులో లేదు. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినంతవరకు ప్రస్తుతము అమలులో వున్నటువంటి యిన్సెంటివ్ సబ్సిడి విధానము తమ ముందు వుంచినటువంటి పేపరులో వుంది.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి (నక్రేకల్):- ఇందులో శ్రీకాకుళం, అనంతపురం, అదిలాబాదు జిల్లాలను ఒక కేటగరీగా, మిగతా మొత్తం జిల్లాలను ఒక కేటగరీ క్రింద చేశారు. అసలు మిగతా మొత్తం జిల్లాలను ఒక కేటగిరి క్రింద చేర్చడం అనేది సబబుగా లేదు. ఎందుకంటే, విశాఖపట్నం, రంగారెడ్డి లాంటి జిల్లాలు, మిగతా జిల్లాలు అన్ని ఒకటే అని చెప్పడములో - ఒక పరిశ్రమ రెండు పరిశ్రమలు వున్నా కూడా - దాని క్రింద చేర్చడములో అర్థం లేదు. దయచేసి తక్కువ పరిశ్రమలు వున్నవాటి కేటగరీలో ఫండ్ వేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా? చేస్తే ఏ రూపములో చేస్తుందనేది ప్రభుత్వం ఆలోచన చేస్తుందా?

శ్రీ కె. రోశయ్య:- గౌరవ సభ్యులకు తెలుసు - ఇది అమలులోకి వచ్చేంత వరకు కూడ కొన్ని గుర్తింపబడిన జిల్లాలే గాకుండా మిగతా జిల్లాలో కూడ తిరిగి కొన్ని ప్యాకేజీస్‌ను - ఇండస్ట్రియల్లీ బ్యాక్‌వర్డ్ ఏరియాస్‌గా గుర్తించి - యిన్సెంటివ్స్‌ను యివ్వడం జరుగుతుంది. కాని అమలులోకి వచ్చిన తరువాత వారు చెప్పిన యీ జిల్లాలను మినహాయించి, మిగతా అన్ని జిల్లాలలో ఒకే పద్ధతి వుంది. దానిని తిరిగి ఆలోచిస్తాము.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి):- ఇప్పుడు అశోక్ గజపతిరాజుగారు అడిగిన ప్రశ్నకు మంత్రిగారు పూర్తి అవగాహనతో సమాధానం చెప్పలేదు. రిక్వెస్ట్ చేస్తున్నాను. ఈ ఇండస్ట్రియల్ గ్రోథ్ అనేది బ్యాక్‌వర్డ్ ఏరియాస్‌కు స్ప్రెడ్ చేయాలనే పాలసీ ప్రభుత్వ దృష్టిలో వుంది గాబట్టి నోటిఫైడ్ ఏరియాస్‌లో land acquisition has become a

problem. ట్రియిబల్ నోటిఫైడ్ ఏరియాస్‌లో – (1) ఆఫ్ 70 – నాన్ ట్రియిబల్స్ టు నాన్ ట్రియిబల్స్ ఎలా చేయాలనే విషయములో – డెవలప్‌మెంటు విషయాలు అని చెప్పి – గత ప్రభుత్వములో, ట్రియిబల్ కౌన్సిల్స్ తీర్మానాలు చేసి పంపిస్తే, దానికి వ్యతిరేకంగా కొన్ని అభిప్రాయాలు, కొంత మంది మంత్రులు వ్యక్తపరచడం జరిగింది. అటువంటి నోటిఫైడ్ ఏరియాస్‌లో యిండస్ట్రియల్ గ్రోత్‌కు ల్యాండు ఎక్విజిషను సమస్యను ఏ విధంగా సాల్వ్ చేయదలచుకున్నారు? ల్యాండు ఎక్విజిషను రైట్ వస్తేనే గాని బ్యాంకుల్నుండి గాని ఫైనాన్సియల్ కార్పొరేషన్సు నుండి గాని అప్పు తీసుకోడానికి సాధ్యపడదు. అది ఏ విధంగా పరిష్కారము చేయదలచుకున్నారనేది ఒకటి. రెండవది, ఇంతవరకు మీరు ఎనౌన్స్ చేశారు సబ్సిడీస్ – 20 పర్సంటు యిన్ టోటల్ బ్యాక్‌వర్డు ఏరియాస్ – శ్రీకాకుళం, అదిలాబాదు, అనంతపురం అన్నారు. ఇతర చోట్ల 15 పర్సంటు అన్నారు. దీనికి ఎంత కావాలి? యీ సబ్సిడీ రిలీజ్ చేయడానికి ఎంత మొత్తం కావాలి? ఎన్ని యూనిట్సువారు లబ్ధిదారులు అవుతారు? ఎంత కేటాయించారు, యిప్పటివరకు ఏమైనా విడుదల చేశారా? మంత్రిగారు స్పష్టంగా చెప్పాలి.

శ్రీ కె. రోశయ్య:– నోటిఫైడ్ ఏరియాస్‌లో ల్యాండు ఎక్విజిషను ప్రాబ్లం అనేది చెప్పారు. దానికి సంబంధించిన వివరాలు లేవు. నేను, వారు యిచ్చిన సూచనలను దృష్టిలో పెట్టుకొని I will get it examined. ఉన్నటువంటి పద్ధతి ఏమిటి, వస్తున్న చిక్కులు ఏమిటి? ఆ చిక్కులను అధిగమించి నోటిఫైడ్ ఏరియాస్‌లో ప్రాబ్లం లేకుండా యిండస్ట్రీస్ రావడానికి ఎలాగ అనువైన పద్ధతులు అనసరించాలి అనేది తప్పకుండా ఎగ్జామిన్ చేయిస్తాను. రెండవది, ఎంత డబ్బు కేటాయించారనేది అడిగారు. యాక్చువల్‌గా వారికి కూడ తెలుసు. కేంద్ర ప్రభుత్వం సబ్సిడి యిస్తున్నప్పుడు, రాష్ట్ర ప్రభుత్వం ముందు పే చేసి రీయింబర్స్ చేసుకుంటూ వుండేవారము. గత సంవత్సరము 1989–90 లో కేవలము 4 కోట్ల 25 లక్షలు బడ్జెటులో ప్రొవైడ్ చేసినప్పటికీ కూడ 1989 డిశంబరులో కేంద్ర ప్రభుత్వ సబ్సిడి విధానము ముగుస్తున్నందువల్ల, ప్రొవైడ్ చేసిన 4 కోట్లనని మెదలకుండా కూర్చోలేదు. తరువాత ఒక దఫా మూడు కోట్లు మరొక దఫా పందొమ్మిది కోట్లు, అవసరమైనవి రిలీజ్ చేయడం జరిగింది. కనుక మొత్తము 26.25 కోట్లు యిచ్చాము – బడ్జెటు ప్రొవిజన్ 4.25 కోట్లు – అలాగే 1990–91లో కూడ – దాని కొరకు – ఎన్ని యిండస్ట్రీస్ వస్తున్నవి ఏమిటి అనే అంచనాలు దృష్టిలో పెట్టుకొని యాక్చువల్‌గా ప్రొవైడ్ చేసినటువంటి ఎమౌంట్ నా వద్ద లేదు. బట్ వన్ థింగ్ – ఏమి ప్రొవిజన్ వున్నా, యిండస్ట్రీస్ ముందుకు వస్తుంటే, మనము ఆఫర్ చేసిన సబ్సిడీస్ యివ్వడానికి అదనపు ఎఫర్ట్స్ పెట్టి అయినా యిస్తామే తప్ప వాటిని వాయిదా వేసే ప్రశ్న మాత్రము లేదని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:– వారి వద్ద యిన్ఫర్మేషను లేదన్నారు గాబట్టి యీ సభ ముగిసే లోపల ఆ యిన్ఫర్మేషనును మెంబర్సుకు సర్క్యులేట్ చేస్తారా?

Sri K. Rosaiah:- I have no objection to circulate that information to the Hon'ble Members.

Sri Ch. Vidyasagar Rao (Metpally):- Sir, the transfer of land between non-tribal and non-tribal in scheduled areas is

prohibited by virtue of Act. 1 of 1970. ఆ యాక్టు నెంబరు 1 ఆఫ్ 70 ఏమి అవుతుందని తెలుసుకోడానికి విద్యాధరరావుగారు ప్రయత్నించినప్పుడు మంత్రిగారి వద్ద జవాబు లేదన్నారు. గత 5 సంవత్సరాల నుండి మేము ప్రయత్నము చేస్తున్నాము. గత తెలుగుదేశము ప్రభుత్వం యాక్టు నెంబరు 1 ఆఫ్ 1970ని ఉపసంహరించుకోడానికి ప్రయత్నం చేసిందని విద్యాధరరావుగారు అన్నారు. అది చాలా తప్పుడు పద్ధతి. అప్పుడు కూడ మేము అపోజ్ చేశాము. ఇప్పుడైనా కనీసం – షెడ్యూల్డు ఏరియాస్‌లో యిండస్ట్రీస్ అవసరం లేదు, ట్రయిబల్స్‌కు అవసరం లేదు, ఎవరికి అవసరంలేదు – మీరు షెడ్యూల్డు ఏరియాస్‌లో యిండస్ట్రీస్ పేరట వాతావరణాన్ని చిన్నాభిన్నం చేయకుండా – దయచేసి, యిందులో కాంగ్రెస్‌వారు కొంతమంది కుమ్మక్కు అవడానికి ప్రయత్నం చేస్తే మంచిది కాదు. ముఖ్యమంత్రిగారికి సవినయంగా మనవిచేస్తున్నాను. యాక్టు నెంబరు 1 ఆఫ్ 1970 ప్రకారం transfer of land between non-tribal and non-tribal is prohibited because the land in Scheduled Areas belongs to non-tribals. కాబట్టి ఖచ్చితంగా ఒక హామీ యిస్తే యీనాడు వేలాది, లక్షలాది మంది ట్రయిబల్స్‌కు ఎస్యూరెన్స్ యిచ్చినవారు అవుతారు యీ సందర్భంగా – దయచేసి ముఖ్యమంత్రిగారికి, దీనిని స్క్రాప్ చేయడానికి, ఉపసంహరించుకోడానికి ప్రయత్నం చేయవద్దని, మీద్వారా మనవిచేస్తున్నాను.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:– ఇండస్ట్రీస్‌కు కావలసిన స్కైట్ వేరు, మొత్తం లాండ్సు పాలసీ వేరు. మొత్తం లాండ్సు పాలసీ గురించి గౌరవసభ్యులు చాలా వివరంగా చెప్పారు. ఆ సమస్య దీనితో జతపరచకుండా ఇండస్ట్రీస్‌కు సంబంధించినంతవరకు ఏదైతే తీసుకోవాలో అది లీగల్ ఒపినియన్ తీసుకొని మేము ఆలోచన చేయడానికి ప్రయత్నం చేస్తాము.

Sri Ch. Vidyasagar Rao:– In the name of industries, don't loot the tribals. ట్రయిబల్ ఏరియాస్‌లో ఇండస్ట్రీస్ గురించి ఏదైతే లాండు ఉందో .....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అది లిమిటెడ్ పర్పస్. It is for agricultural purpose so on and so forth. దానిని ఏమీ డిస్టర్బ్ చేసేది లేదు. దాని విషయం వారు ఎగ్జామిన్ చేస్తామని అన్నారు కదా.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– లిమిటెడ్ అంటే లిమిట్సు లేకుండా పోతాయని మీకు కూడా తెలుసు అధ్యక్షా.

శ్రీ కె. రోశయ్య:– గిరిజన ప్రాంతాల సమగ్రాభివృద్ధి కోసం ప్రత్యేకమైన ప్రయత్నాలు జరుగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఈ ప్లాన్ పిరియడులో – దీనిని మన శక్తి కొలది వేలుగా వాడుకొనడానికి 65 కోట్లు కేటాయించడం జరిగింది. గిరిజన ప్రాంతంలో ఏదైనా ఒక చిన్న పరిశ్రమ రావలసిన అవసరం ఉంటే – దానికి కూడ అవరోధం వస్తే గిరిజనుల ఇంటెరెస్టులో ఒక ఇండస్ట్రీని సెటప్ చేయవలసి వస్తే దానికి ఈ నిబంధనలు అడ్డం వస్తే – ఇప్పుడే ముఖ్యమంత్రిగారు చెప్పారు. లీగల్‌గా ఆలోచన చేస్తామనే మాట చెప్పారు. దీనికి దానికి సంబంధం లేదు.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):- ఇది ఒక పాలసీ డెసిషనుకు సంబంధించి అనుకోండి. చర్చించి, అందరం కలసి ఒక అభిప్రాయానికి రావలసి అనుకున్నాము - ట్రయిబల్ ఏరియాలకు సంబంధించి. మణుగూరులో హెవీ వాటర్ ప్లాంటు పెడుతున్నారు. Even all the coal mines are in the scheduled area. బ్లాంకెట్‌గా ఒక నిర్ణయం తీసుకుంటే ఏ పరిశ్రమ రానటువంటి పరిస్థితి వస్తే before going to take a decision, let us all sit together ... స్టేట్ ఇంట్రెస్టులో అట్లాగే చేస్తే మంచిదని నా అభిప్రాయం.

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి:- మొత్తం లాండు పాలసీకి సంబంధించిన సమస్య వేరు. దయచేసి దానిని ఈ సమస్యతో జోడించకండి. ఇండస్ట్రీస్‌కు సంబంధించిన భూమి పరిమితులలో ఉంటుంది. మొత్తానికి మొత్తం ఎఫెక్టు కాదు కనుక దీనిని లీగల్ ఎడ్వయిజు తీసుకొని ప్రయత్నం చేస్తాము. అల్ ఇండియా యాక్టు ఏద్తైతే ఉందో దానిని ఏవిధంగా సవరించుకోగలుగుతామనే మాట నాకు అనుమానంగా ఉంది. అయినా చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నాము.

శ్రీ ఎమ్. ఓంకార్:- షెడ్యూల్డు ఏరియాలో యాక్టు 1 ఆఫ్ 1970 ఏద్తైతే ఉందో అది ఉండవలసిందే. దానిని ఉపసంహరించుకొనడానికి గత తెలుగుదేశం ప్రభుత్వం చేసిన ప్రయత్నాన్ని మేము ఖండించాము. మీ ప్రభుత్వం వచ్చిన తరువాత మేము మా మొదటి ఉపన్యాసంలో మీ వైఖరి స్పష్టపరచాలని అడిగాము. యాక్టు వన్ ఆఫ్ 1970 ఉండవలసిందే. ఇండస్ట్రీస్ విషయం వచ్చేప్పటికి దానికి పెద్ద గుంట తిరుగుడు తిరగవలసిన పని ఏమీ లేదు. గవర్నమెంటు హామీగా ఉండి ఆ ప్రాంతాలను డెవలప్ చేయడానికి అవసరమైన ఇండస్ట్రీస్‌ను పెట్టుకోవచ్చు. దానికోసం ప్రత్యేకమైన ఎగ్జంప్షను అక్కర లేదు. గవర్నమెంటు హామీ మీద నడుస్తున్నది. అది ఇప్పటివరకు ఉంది. ముందు కూడా నడుస్తుంది. దానిని గురించి యాక్టు వన్ ఆఫ్ 1970 యొక్క స్పిరిట్‌కు భిన్నం కలగని విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తారా?

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి:- గౌరవసభ్యుని అభిప్రాయానికి నేను విలువ ఇస్తాను. ఏమైనా లీగల్ ఎడ్వయిజు తీసుకుంటే ఇంకా బాగుంటుంది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర):- అధ్యక్షా, నేను ఏజన్సీ ఏరియాస్‌లో ఉన్న భూముల వివరాలలోకి పోవడం లేదు. అది ప్రభుత్వం నిర్ణయం చేసింది; ఈ కొత్తగా వచ్చేటటువంటి పరిశ్రమలకు ఇచ్చేటటువంటి ప్రోత్సాహకాల గురించి - మధ్యతరహా, చిన్న తరహా పరిశ్రమల వివరాలు మంత్రిగారు చెప్పారు. మిగిలిన వివరాలు సర్క్యులేట్ చేస్తామని అన్నారు. ఇప్పుడు ఏఏ జిల్లాలలో ఏఏ పరిశ్రమలు పెడతామని పారిశ్రామిక వేత్తలు ముందుకు వచ్చారు? వస్తే వారి పేర్లు, వివరాలు బైట పెడతారా?

శ్రీ కె. రోశయ్య:- అది చాలా పెద్ద ప్రశ్న, పెద్ద సమాధానం కూడా కాదు. నా దగ్గర ఇన్ఫర్మేషను రెడీగా లేదు. రాష్ట్రం మొత్తం మీద పారిశ్రామికీకరణ వేగంగా జరగాలనేటటువంటి భావంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంటున్నది. అయితే మధ్యలో పారిశ్రామికవేత్తలకు నిరుత్సాహం కలిగించే సందర్భాలు కొన్ని వస్తున్నాయి.

ఉదాహరణకు పవర్ యాస్పెక్టు ఉంది· పారిశ్రామికవేత్తలు నన్ను కలిసి మాకు ఇండస్ట్రియల్ యూనిట్సు పెట్టాలని ఉంది, మీరు పవర్ గ్యారంటీ ఇస్తారా, మా పవర్ రిక్వయిర్‌మెంటును మీట్ చేస్తారా అని అడిగారు· పవర్ కంజంప్షను యూనిట్సు కొన్ని ఉన్నాయి· ఈ రకంగా మొత్తం మీద చెప్పవలసి వస్తే పెద్ద ఆన్సరు అవుతుంది· ఇప్పుడు నా దగ్గర రెడీగా సమాధానం లేదు· వారు అవసరం అనుకుంటే అది తెప్పించి వారికి పంపించడానికి నాకేమీ అభ్యంతరం లేదు·

శ్రీ ఎన్·వి· కృష్ణయ్య (సిరిసిల్ల) :– వరంగల్ జిల్లా ఏటూరునాగారం, కమలాపురం ఏరియాలో రేయాన్స్ ఫ్యాక్టరీకి ఎన్ని వందల, వేల ఎకరాలు ప్రభుత్వం ఇచ్చింది? దానివల్ల అక్కడున్నటువంటి గిరిజనులకు ఎంత నష్టం వచ్చింది?

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, ఈ ప్రశ్నకు వారు అడిగిన ఉపప్రశ్నకు పొంతన లేదు· వారు ప్రత్యేకమైన ప్రశ్న వేస్తే సమాధానం తెప్పించి చెబుతాను·

శ్రీ సి· దాస్ (సత్యవేడు) :– అధ్యక్షా, బోర్డర్ ఏరియాస్‌లో ఇండస్ట్రీస్ పెట్టడానికి ముందుకు వచ్చేవారు ఉన్నారు· కాని కరువు ప్రాంతంగా దానిని డిక్లేర్ చేయకపోవడంవల్ల సబ్సిడీ పూర్తిగా ఇవ్వరనే ఉద్దేశంతో వారు వెనుకకు పోతున్నారు· అటువంటి బోర్డరు ఏరియాస్‌లో మీరు ప్రయత్నం చేసి సబ్సిడీ పూర్తిగా ఇవ్వడానికి ప్రయత్నం చేస్తారా? కరువు ప్రాంతంగా డిక్లేర్ చేసి పూర్తిగా సబ్సిడీ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ కె· రోశయ్య:– కరువు ప్రాంతం ఏది అనేటటువంటి పరీక్ష చేసి దానిని నిర్ధారణ చేయడం, దానికున్నటువంటి వసతుల ప్రకటన చేయడం ఒక పద్ధతి· దానికి, సబ్సిడీ ఇవ్వడానికి ముడిపడి లేదు· ఇండస్ట్రీస్ ఎక్కడ రావాలి, ఎక్కడ వెనుకబడిన ప్రాంతం, దానికి అదనమైన ఇన్‌సెంటివ్స్ ఎక్కడ ఇస్తే ఉత్సాహంగా ముందుకు వస్తారు అనే ఆలోచనచేసి అప్పట్లో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది· శ్రీ దాస్‌గారు చెప్పినటువంటి దానిలో – బోర్డరు ఏరియాస్‌లో ఇండస్ట్రీస్ వస్తూ ఉండి ఏమైనా సబ్సిడీల బకాయిలు ఉంటే దయచేసి నాకు పూర్తిగా ఇన్ఫర్మేషను ఇవ్వగలిగితే వాటిని క్లియర్ చేయించడానికి ప్రయత్నం చేస్తాను·

శ్రీ సి· నర్సిరెడ్డి (మక్తల్) :– అధ్యక్షా, ఇప్పుడు ఈ పారిశ్రామిక వేత్తలకు పరిశ్రమలు నెలకొల్పడానికి రాష్ట్ర ప్రభుత్వం కాని కేంద్ర ప్రభుత్వం కాని ఏ సౌకర్యాలైతే అందిస్తున్నారో అవి కేవలం పారిశ్రామిక వేత్తలకు లభిస్తున్నాయి కాని ఆ ప్రాంతాలలో ఉన్నటువంటి ప్రజలకు ఎటువంటి సౌకర్యం జరగడం లేదని ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? వస్తే దానిని ఏ విధంగా ఎదుర్కొంటున్నారు?

శ్రీ కె· రోశయ్య:– ఒక ప్రాంతంలో ఒక పరిశ్రమ వస్తే ఆ ప్రాంతానికి ప్రయోజనం కలుగుతుందనే ఉద్దేశంతోనే కొన్ని ప్రాంతాలను ఐడెంటిఫైచేసి గ్రోత్‌కు ఇండస్ట్రీస్ పెడితే గ్రోత్‌కు అవకాశం ఉంది, ఈ ఇన్‌సెంటివ్స్ ఇద్దాము, ఇంకా త్వరగా వస్తారు అని ఆలోచన చేయడం జరుగుతూ ఉంటుంది· వారు చెప్పినట్లుగా పారిశ్రామిక వేత్తలకు ఉపయోగం అనేటటువంటి మాట నాకు సంబంధించినంతవరకు సమాధానం లేదు·

కేంద్ర ప్రభుత్వం ఈవేళ కొన్ని గ్రోత్ సెంటర్సుగా డెవలప్‌చేసి ఇస్తున్నప్పటికీ, ఇంతవరకు అమలులో ఉన్నటువంటి సబ్సిడీ విధానం ఉన్నప్పటికీ పరిశ్రమలు స్థాపించేవారికి టోటల్ ఇన్వెస్ట్‌మెంటులో ఒక భాగం ఇస్తూ వచ్చాము. దానివల్ల డైరక్టుగా వారికే డబ్బు చేరినా ఇన్‌డైరక్టుగా ఆ ప్రాంతంలో కొంచెము ఉపాధి సౌకర్యాలు పెరుగుతాయి, ఆ ప్రాంతం ప్రగతి జరుగుతుంది, ఆ ప్రాంతం అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుంది, ఒక మేజర్ ఇండస్ట్రీ ఒక ప్రాంతంలో వస్తే దానికి అనుకొని కొన్ని యాన్సిలరీ ఇండస్ట్రీస్ వచ్చే అవకాశం ఉంటుంది. అన్ని కోణాలనుంచి ఆలోచించి ఈ పద్ధతిని పెట్టడం జరిగింది. 1968 లో ప్రారంభించిన ఈ ఇన్‌సెంటివ్ పద్ధతిలో కొన్ని మార్పులు చేస్తున్నా తృప్తికరంగా జరుగుతున్నదని నేను అనుకొంటున్నాను.

శ్రీ కె. రామచంద్రరాజు (ఉండి):- అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం ఈ సబ్సిడీ విధానాన్ని రద్దుచేసి ఏఏ జిల్లాలలో గ్రోత్ సెంటర్సును ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని అడిగిందా? రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని జిల్లాలలో గ్రోత్ సెంటర్సు ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి రికమెండు చేసారు? గ్రోత్ సెంటర్సు రికమెండు చేసిన జిల్లాలలోనే కాకుండా ఇతర జిల్లాలలో కూడా గత ప్రభుత్వం ఎనౌన్సు చేసినటువంటి సబ్సిడీ ఏర్పాటు చేస్తారా?

శ్రీ కె. రోశయ్య:- గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు ఏమన్నారంటే - అప్పటి 8. వరకు అమలులో ఉన్న ఇన్‌సెంటివ్ సబ్సిడీ 1-10-88 తోనే ముగిసిపోతుంది, పొడిగించము ఉ. అన్నారు. మన రాష్ట్రము, ఇంకా కొన్ని రాష్ట్రాలు విజ్ఞప్తి చేస్తే ఎట్టకేలకు 31-12-89 వరకు పొడిగించారు. 31-12-89 తరువాత ఆ పథకం లేదు. కేంద్ర ప్రభుత్వం చెబుతున్నది ఏమంటే - ప్రత్యామ్నాయంగా గ్రోత్ సెంటర్స్ రికమండ్ చేస్తున్నాము అని చెప్పారు. మన రాష్ట్రానికి నాలుగు గ్రోత్ సెంటర్స్ ఐడెంటిఫయి చేయడం జరిగింది - విజయనగరం జిల్లా బొబ్బిలి ప్రాంతంలో, ప్రకాశం జిల్లా ఒంగోలులో, ఖమ్మం జిల్లా చెంచూర్ మండలంలో ఒక ప్రాంతాన్ని, అనంతపురం జిల్లా హిందూపూర్‌లో - ఈ నాలుగు గ్రోత్ సెంటర్సను కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఏ ఏ ప్రాంతాలలో గ్రోత్ సెంటర్స్ కోరారు ఇప్పుడు నా దగ్గిర లేదు. కానీ కేంద్ర ప్రభుత్వం ఈ నాలుగు అంగీకరించింది. దీనికి గైడ్ లైన్స్ లేవు - We are awaiting for the guidelines in this regard.

Sri P. Ashok Gajapathi Raju:- There are large number of places in our districts where there are no perennial rivers; where unemployment is high. There are places like Vijayawada. Besides that industry, in our State has become a curse because the local population does not get employment in these industries. In the month of Jannuary, the C.M. made a statement, but the Governemnt says they are not aware of that statement. My request is the Minister may get that information for the C.M. about the setting up of industries, and if that policy is helpful to the people, it may be applied. Will the Honourable Minister take action?

శ్రీ కె. రోశయ్య:– నేను చెప్పింది బహుశా వారు అర్థం చేసుకోవడంలో కొంచెము వ్యత్యాసం ఉంది. సి.ఎమ్. ఎక్కడైనా ఏ సందర్భంలో అయినా మాట్లాడుతూ వారికి ఉన్న ఆలోచన – రాష్ట్రాన్ని ఏ పద్ధతిలో పారిశ్రామికీకరణ చేస్తే బాగుంటుందో చెప్పడం వేరు – దానికి జి.ఓ. జారీ చేయడం వేరు. ప్రభుత్వం ఇదివరకు ఇచ్చిన ఇన్‌సెంటివ్ స్కీము వేరు – ఇన్‌సెంటివ్ స్కీము ఏమిటి అంటే నేను ఆ వివరాలు ఇచ్చాను. ముఖ్యమంత్రులకు, మంత్రులకు, శాసనసభ్యులకు అందరికి కొన్ని విషయాల మీద కొన్ని ఆలోచనలు ఉంటాయి. ఎక్కడైనా ఏమన్నా చెబితే వేర్ ఈజ్ ది జి.ఓ. అంటే ఎలా? బాగా వెనుకబడిన ప్రాంతాలు, నదీ ప్రవాహం, నీటి సదుపాయం లేని ప్రాంతాలు దృష్టిలో పెట్టుకుని చేయాలని అన్నారు. దానిలో ఏమీ రెండు అభిప్రాయాలు లేవు. ప్రభుత్వ ఉద్దేశం కూడా అదే.

## అవనిగడ్డ నియోజకవర్గములోని కొన్ని రోడ్ల అధ్వాన్న పరిస్థితి

282–

*851–శ్రీ సింహాద్రి సత్యనారాయణరావు (అవనిగడ్డ):– పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) (1) అవనిగడ్డ నియోజకవర్గంలోని కోడూరు మరియు పాలకాయతిప్ప మధ్యన గల జిల్లా ప్రజాపరిషత్ రోడ్డు;

(2) సాలెంపాలెం నుండి వేణుగోపాల పురం ద్వారా ఉల్లిపాలెం వెళ్లే జిల్లా ప్రజాపరిషత్ రోడ్డు;

(3) కోడూరు నుండి రామకృష్ణాపురం వెళ్లే జిల్లా ప్రజాపరిషత్తు రోడ్డు;

(4) గొల్లపాలెం నుండి ఊటగుండం వెళ్లే జిల్లా ప్రజాపరిషత్ రోడ్డు మిక్కిలి అధ్వాన్న పరిస్థితిలో ఉన్న విషయము వాస్తవమేనా;

(ఆ) అయినచో, వాటిని మరమ్మత్తు చేయడానికి తీసుకున్న చర్య ఏమి?

పంచాయితీ రాజ్ శాఖమంత్రి (శ్రీ ఆర్. చెంగారెడ్డి):– (అ) అవునండీ.

(ఆ) 1989, వరద నష్టాల మరమ్మతుల క్రింద కోడూరు, పాలకాయతిప్ప మధ్య గల జిల్లా ప్రజాపరిషత్తు రోడ్డుకు రూ. 30,000 లను మంజూరు చేయడమయింది. ఆ రోడ్డుపై రాకపోకలను పునరుద్ధరించడం జరిగింది. సాలెంపాలెం నుండి వేణు గోపాలపురం ద్వారా ఉల్లిపాలెం వరకు; కోడూరు నుండి రామకృష్ణాపురం, గొల్లపాలెం నుండి ఊటగుండం వరకు గల 3 రోడ్లను నిధులు పరిమితంగా ఉన్నందున చేపట్టడం జరగలేదు.

శ్రీ ఎస్. సత్యనారాయణ:– వీకర్ సెక్షన్సుకు సంబంధించిన గ్రామాలు చాలా ఉన్నాయి. రోడ్డు పాడైపోయినందువల్ల వారు చాలా ఇబ్బంది పడుతున్నారు. వాటి మరమ్మత్తు ఎప్పుడు చేపడతారో చెప్పాలి?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- ప్రభుత్వం చేపట్టడం కాదు - వీటన్నింటిని జిల్లా పరిషత్తుకు అప్పగించడం జరిగింది. వీటిని కూడా జిల్లా పరిషత్తు తీసుకోవడం జరుగుతుంది. 50 వేల రూపాయలు ఫ్లడ్ డేమేజి రిపేర్సు కాకుండా - ఆ రోడ్డుకు 12 లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది. రెండవది, 6.4 కిలో మీటరు ఉంటే 50 వేల రూపాయలు లింక్ రోడ్డుకు ఖర్చుపెట్టడం జరిగింది. అయిదు కిలోమీటర్లు జరిగింది, పని పూర్తి అయింది. 10 లక్షల రూపాయలు అవుతుంది రిపేర్సుకు మొత్తం రోడ్డుకు. మూడవది, 6 లక్షల రూపాయలు అవుతుంది - క్యూములేటివ్ బ్యాలెన్స్ ఇన్వెస్ట్మెంట్ క్రింద 50 వేల రూపాయలు ఖర్చుపెట్టడం జరిగింది. 50 వేల రూపాయలు మినరల్ సెస్ క్రింద ఇవ్వడం జరిగింది 1989-90 సంవత్సరానికి. నాలుగవది, 15 లక్షల రూపాయలు రిపేర్సుకు ఖర్చు అవుతుంది. జిల్లా పరిషత్తు అన్ని రోడ్లతో బాటు దీనిని కూడా తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పి. రామయ్య (నిడుమోలు):- అవి అధ్వాన్నంగా ఉన్నాయని మంత్రి ఒప్పుకొంటున్నారు. ఎప్పుడు కాల్వలో పడ్తామో, ఎప్పుడు గోతిలో పడ్తామో తెలియదు. జిల్లా పరిషత్తు వారే చూడాలి అంటున్నారు. ప్రభుత్వం జిల్లా పరిషత్తులకు ఈ గ్రామీణ రోడ్ల రిపేర్సుకు ఈ సంవత్సరం ఎంత కేటాయించింది? అక్కడ అవసరం ఎంత అని చెప్పారు? ఎంత కావాలని ఎక్కువ అడిగారు? మీరు ఎంత ఇచ్చారు?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- జిల్లాల నుంచి అడుగుతూనే ఉంటారు. ఈ ప్రభుత్వం 25 కోట్ల 60 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. 1989-90లో 19.50 కోట్ల రూపాయలు ఇస్తే, ఈ ప్రభుత్వం ఈ సంవత్సరం 25 కోట్ల 60 లక్షల రూపాయలు చేయడం జరిగింది.

శ్రీ ఎమ్. పెద్దరత్నయ్య (పత్తిపాడు):- ప్రతి జిల్లాలో జిల్లా పరిషత్తు రోడ్లు చాలా అధ్వాన్న పరిస్థితిలో ఉన్న మాట వాస్తవం. ప్రతి జిల్లా పరిషత్తుకు రోడ్లకు కిలోమీటరుకు ఇంత అని గ్రాంటు ఇచ్చే ఆలోచన ఉందా? ఆ విధంగా కేటాయిస్తారా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- రాష్ట్రంలో జిల్లా పరిషత్తుల క్రింద 46 వేల కిలోమీటర్ల రోడ్లు ఉన్నాయి. ఒక కిలోమీటరుకు 19 రూపాయలు ఖర్చు అవుతుంది. సుమారు 68 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. మన ఆర్థిక పరిస్థితి మీకు తెలుసు. అంచనా ప్రకారం జిల్లా పరిషత్తు రోడ్లకు మెయింటెనెన్సుకు ఇవ్వడం జరుగుతుంది - వారు కూడా జిల్లా పరిషత్తు నుంచి ఖర్చు చేయడం జరుగుతుంది.

శ్రీ ఏ. మాధవరెడ్డి (భువనగిరి):- రాష్ట్రంలో చాలా జిల్లా పరిషత్తు రోడ్లు అధ్వాన్న పరిస్థితిలో ఉన్నాయి. గత సంవత్సరం జిల్లా పరిషత్తు రోడ్లు ఆరు వేల కిలో మీటర్లు ఆర్. అండ్ బి. కి ట్రాన్స్‌ఫర్ చేసిన విషయం వాస్తవమా? ఆ ఆరువేల కిలోమీటర్ల రోడ్లు జిల్లా పరిషత్తు గాని ఆర్. అండ్ బి. గాని మెయింటెనెన్స్ చేయకుండా అధ్వాన్న పరిస్థితిలో ఉన్న విషయం వాస్తవమా? వాటికి అదనంగా నిధులు ఇచ్చారా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- ఈ ప్రశ్న కొన్ని రోడ్ల విషయంలో వేశారు - ఆర్. అండ్ బి. కి మార్చిన రోడ్ల విషయం ఈ ప్రశ్న లేదు. వేరే ప్రశ్న వేయాలి - పుట్ సపరేట్ క్వశ్చన్.

శ్రీ ఏ. మాధవరెడ్డి:- ఆర్. అండ్ బి. వారు మావి కాదు అంటున్నారు. జిల్లా పరిషత్తు గానీ ఆర్. అండ్ బి గానీ ఎవరైనా ఖర్చు పెట్టాలి కదా? ఈ ఆరు వేల కిలో మీటర్ల మీద ఉన్న గ్యాంగ్ మెన్‌ను తీసివేశారు. ఆ రోడ్ల మీద బస్సులు నడుస్తున్నాయి. జిల్లా పరిషత్తు వారు ఖర్చుపెడ్తారా ఆర్. అండ్ బి. వారు ఖర్చు పెడ్తారా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- ప్రత్యేకమైన ప్రశ్న వేయండి - జిల్లా పరిషత్తు నుంచి ఆర్. అండ్ బి. కి ఎంత పోయింది, గ్యాంగ్ మెన్‌ను ఉంచడం, తీసేయండి, అంటే - డిస్ క్వశ్చన్ ఈజ్ పర్టెయినింగ్ టు పర్టిక్యులర్ రోడ్సు.

శ్రీ ఏ. మాధవరెడ్డి:- ఆరు వేల కిలోమీటర్లకు సంబంధించిన రోడ్ల విషయంలో గ్యాంగు మెన్‌ను తీసివేశారు, వారిని అట్లాగే ఉంచుతారా చెప్పండి?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జిల్లా పరిషత్తు, ఆర్. అండ్ బి. ఎవరో ఒకరు తీసుకోడానికి నిర్ణయం తీసుకుంటారా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- అది ప్రభుత్వం ఆలోచన చేయడం జరుగుతుంది.

శ్రీ ఎస్. సత్యనారాయణ:- జిల్లా ప్రజాపరిషత్తు రోడ్లు యేవైతె మైనింగు యేరియాలో ఉన్నాయో, ఆ మైనింగు యేరియాలో ఉన్న రోడ్లకు మైనింగ్ సెస్‌ను ఖర్చు పెట్టే వారు. కాని ఆ మైనింగు సెస్సును తీసుకుని వెళ్ళి రోడ్లు మరమత్తు చేయడానికి వీలు లేదన్న ప్రతిపాదన ప్రభుత్వం తెచ్చిందన్న మాట వాస్తవమేనా? ఏవైతే మైనింగు రోడ్లు అని గుర్తింపబడినాయో, అవి ఆ ప్రాంతంలో ఉన్న రోడ్లకు యీ మైనింగు సెస్సును ఖర్చు పెట్టాలి. ఆ రకమైన నిర్దిష్ట ఆదేశాలు మంత్రిగారు యిస్తారా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- మైనింగు సెస్సుకు సంబంధించి - అవన్నీ జిల్లా ప్రజా పరిషత్తులకు రీసెంటుగా యీ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే యివ్వడం జరిగింది. అది కూడా ఖర్చు పెట్టడం జరుగుతుంది.

శ్రీ డి. శ్రీపాదరావు (మంథని):- కిలోమీటరుకు పంచాయితీరాజ్ డిపార్టుమెంటులో మెయిన్‌టెనెన్స్ అని చెప్పినారు. అయితే కిలోమీటర్‌కు రూ. 19 వేలు అవుతాయని అన్నారు. అది ఫార్మేషన్‌కు అవుతుందా? లేక మెయిన్‌టెనెన్స్‌కు అవుతుందా? చెప్పాలి.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- అది మెయిన్‌టెనెన్స్‌కు అవుతుంది.

శ్రీ డి. శ్రీపాదరావు:- ఫార్మేషన్‌కు యెంత అవుతుంది?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- రోడ్డును బట్టి ఫార్మేషన్‌కు యెంత అనేది లెక్క వేయడం జరుగుతుంది.

డా. ఎం. వి. మైసూరారెడ్డి (కమలాపురం):- మైనింగు సెస్సును రోడ్డుకు వాడుకునేదానికి వీలు ఉందా అని గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రిగారు అటువంటిది లేదన్నట్టు చెప్పినారు. అది ఖచ్చితంగా ఉంది. గత ప్రభుత్వంలో అది విధించడం జరిగింది.

మంత్రిగారు యెందుకో వాస్తవ విరుద్ధమైన సంగతి చెబుతున్నారు. ఇప్పటికయినా ఆ బేన్ లిఫ్ట్ చేసి ఆ మైనింగు సెస్సు వసూలు చేసి ఆ యేరియాలో రోడ్డు వేసుకునే దానికి ఆ బేన్ లిఫ్ట్ చేసే దానికి మంత్రిగారు ఆదేశాలు యిస్తారా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నకు - మైనింగు సెస్సు రోడ్లకు ఉపయోగించడం లేదు. జిల్లాపరిషత్తులకు మైనింగు సెస్సును ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. నేను వాస్తవ విరుద్ధంగా యేమీ చెప్పలేదు.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- బేన్ ఉంది కదా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- బేన్ లిఫ్టు చేయడం గురించి ప్రభుత్వం ఆలోచన చేస్తుంది.

Dr. M.V. Mysoora Reddy:- There is a ban - It was imposed by the previous Government. Are you going to lift it or not?

Sri R. Chenga Reddy:- We will examine it.

శ్రీ ఎం. రఘుమారెడ్డి (నల్గొండ):- గత ప్రభుత్వం యింటర్ మండల్ రోడ్లులో మండలం అభివృద్ధి చేయాలని యింటర్ మండల్ రోడ్స్ జడ్.పి. అభివృద్ధి చేయడానికి అక్కడున్నటువంటి బస్సు రూట్లను వేలం వేసి ఆ వచ్చిన డబ్బుతో యింటర్ అయితే మండలం, యింటర్ అయితే జడ్.పి. చేయాలని ఒక ప్రతిపాదన రూపొందించింది. ఆ ప్రతిపాదన విషయం మంత్రిగారికి తెలుసునా? తెలిసినట్లయితే ప్రభుత్వం తీసుకోదలచు కున్న చర్య యేమిటో వివరిస్తారా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- దీనికి సంబంధించిన వివరాలు నా దగ్గర లేవు. వేరే ప్రశ్న వేయమనండి. దానిమీద వివరం తెప్పించుకుని చెబుతాను. ఎందుచేతనంటే అది ప్రభుత్వ దృష్టిలో యిప్పటికి లేదు ఆక్షన్ వేసి ఇంటరా మండ్ రోడ్లు అభివృద్ధి చేసే ప్రశ్న ప్రభుత్వ దృష్టిలో యిప్పుడు ఇక్కడ లేదు.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- గత ప్రభుత్వం చేసింది మీ దృష్టికి వచ్చిందా? వస్తే తీసుకున్న చర్య యేమిటి?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- ఇంతవరకు అది రాలేదు. ఏదైనా ఉంటే we will get it examined.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- ఆ వివరాలు మాకు అందచేస్తే సరిపోతుంది కదా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- అట్లాగే.

శ్రీమతి ఇ. సీతారామమ్మ (కూచినపూడి):- ఇంటర్నల్ రోడ్లు చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. వందోలు రోడ్డు వేయాలని కలెక్టరు ఆర్డరు వేసినారు. అక్కడ కాస్త వర్షం పడితే ఆ రోడ్డు చాలా అధ్వాన్నంగా ఉండి బస్సులు పోవడానికిలేదు. ఆ రోడ్డు విషయం అడిగితే జిల్లా పరిషత్తువారు డబ్బు లేదని దీనిని ఆర్. అండ్ బి. వారికి యిచ్చినామని అంటారు. ఆర్. అండ్ బి.ని అడిగితే జడ్.పి. వారే వేస్తారని అంటారు. దీనిని ఎవరు

వేస్తారో మాకు తెలియదు. మాకు రోడ్డు వేయాలి. ఆ గ్రామానికి బస్సులు వెళ్ళక అక్కడ మహిళలు చాలా యిబ్బంది పడుతున్నారు. ముఖ్యమంత్రిగారు యీ హౌసులోనే ఉన్నారు. ముఖ్యమంత్రిగారు దీనిని గురించి చెప్పాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇది ముఖ్యమంత్రిగారికి సంబంధించింది కాదు. ఇది రోడ్లుకు సంబంధించింది. గౌరవ సభ్యురాలు చెందోలు రోడ్డు బాగా డేమేజ్ అయిందని అన్నారు. మంత్రిగారు దీనికి సమాచారం ఉంటే చెప్పండి.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- వారు ఇంటర్ మండల్ రోడ్స్ అని అడిగినారు. దీనికి సర్ కేపిటా గ్రాంటు రూ. 5 లు యిస్తున్నాము వారు యింటర్ మండల్స్‌లో రోడ్లు వేస్తున్నారు. మిగిలినవి అన్నీ యింతకు ముందు చెప్పినాను. పోయిన సంవత్సరం కన్నా యీ సంవత్సరం సుమారు రూ. 8 కోట్లు, రూ. 9 కోట్లు పెంచడం జరిగింది. ఈ రోడ్లు గత 7 సంవత్సరములలో అధ్వాన్న పరిస్థితిలో ఉన్న విషయం మీకు అందరకు తెలుసు. దీనిని యీ ప్రభుత్వం గుర్తించి రూ. 9 కోట్లు యెక్కువ వేయడం జరిగింది. మన ఆర్థిక పరిస్థితి మెరుగు అయితే రోడ్లు బాగుచేయడానికి యీ ప్రభుత్వం ఆలోచన చేస్తుంది.

శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి):- జిల్లా పరిషత్తు రోడ్లు ఆర్. అండ్ బి. వారు తీసుకున్నారు. ఆర్. అండ్ బి. వారు దీనిపైన యెటువంటి కార్యక్రమం చేపట్టలేదు. ఇది అంతవరకు జిల్లా పరిషత్తు బాధ్యత ఉంటుందా? లేకపోతే దాని రిప్పేరింగు, మ్యాయిన్‌టెనెన్స్ జిల్లా పరిషత్తు వారే చేసేందుకు అవకాశం ఉందా? లేదా? మీరు వారు కాకుండా ఎక్కడికక్కడ ఉట్టికి, స్వర్గానికి లేకుండా రోడ్లు అన్నీ చెడిపోయి అధ్వాన్న పరిస్థితిలో ఉన్నాయి. వీటి గురించి తగు చర్య తీసుకోవడానికి మంత్రిగారు యేమి సెలవిస్తారు?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- అవి తెప్పించుకుని ఆ వివరాలు కావాలంటే మరల తెలియ జేస్తాను. కాని అది మాత్రం పరిశీలన చేస్తాను. ఎందుచేతనంటే జిల్లా పరిషత్తు రోడ్లను ఆర్. అండ్ బి. కి పంపించడం, అది యెందుకు పంపించినారో? దానిని యెవరు తీసుకుంటారో అనేది Government will examine it.

వెదురు దొంగ రవాణా

233-

*364-సర్వశ్రీ జి. ఎస్. ఎస్. శివాజి (సోంపేట), కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్ర పురం):- వ్యవసాయ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో పెద్ద ఎత్తున వెదురు దొంగ రవాణా జరుగుతున్న విషయం వాస్తవమేనా; అయినచో, దానిని అరికట్టుటకు తీసుకొన్న చర్య ఏమి;

(ఆ) ఏలూరులో 1983 సం.లో 17 లారీల వెదురును నిఘా అధికారులు పట్టుకున్న విషయం వాస్తవమేనా;

(ఇ) అయినచో, అందుపై తీసికొన్న చర్య ఏమి?

వ్యవసాయశాఖామంత్రి (శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి):- (అ) ఆంధ్రప్రదేశ్ నుండి వెదురు దొంగరవాణా జరగటం లేదు.

(ఆ) ఏలూరు డివిజనులు అటవీ అధికారి 1983లో వెదురు ముక్కలు గల 17 లారీలను స్వాధీనం చేసుకున్నారు. ఈ వెదురు ఒరిస్సా రాష్ట్రం నుండి వస్తున్నది.

(ఇ) అటవీ, పోలీసు శాఖలు వరుసగా అవసరమైన విచారణ, దర్యాప్తు జరిపిన తర్వాత బాధ్యులైన వ్యక్తులపై ఏలూరులోని 2వ అదనపు జుడీషియలు ఫస్టుక్లాసు మేజిస్ట్రేటు కోర్టులో అభియోగం దాఖలు చేస్తున్నారు.

శ్రీ డి. చిన్నమల్లయ్య:- అదిలాబాదు జిల్లాలో వెదురు కుదురుకు పురుగు తగిలి మొత్తం ఎండిపోయింది. ఆ ఎండిపోయినటువంటి వెదురును దొంగతనంగా కొట్టుకొని పోయి విక్రయిస్తున్నారు. దీనికి పురుగు తగలడానికి కారణం యేమిటి? ఆ పురుగు నివారణకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు యేమిటి? ఆ విధంగా దొంగతనంగా తీసుకుని పోవడం నేను కళ్లారా చూసినాను. దీనికి ప్రభుత్వం తీసుకునే చర్య యేమిటి?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- ఈ వెదురు పురుగుకు, యీ దొంగ రవాణాకు యెక్కడా సంబంధం లేదు.

శ్రీ డి. చిన్నమల్లయ్య:- దీనివల్ల వెదురు లేకుండా పోతోంది. దీనికి చర్య యేమిటి?

(జవాబు లేదు)

శ్రీ పి. పురుషోత్తమరావు (సిరిపూర్):- ఈ వెదురు అదిలాబాదు జిల్లాలో విస్తృతంగా ఉంది. అక్కడ పేపరు మిల్లుకు కొంత అలాట్‌మెంటు చేయడం జరుగుతోంది. దీనికి కొన్ని నారమ్స్ ఉంటాయి. విత్తనం చెట్లు అని ఉంటాయి. ఆ విధంగా విత్తనం చెట్లు లేకుండా యిష్టం వచ్చినట్లు కొట్టడం జరుగుతోంది. ఈ వెదురు అంతా వారికి యిచ్చిన పర్మిట్స్ దుర్వినియోగం చేస్తున్నారు. దీనిమీద ప్రభుత్వం చర్య తీసుకొనడానికి వీలు ఉందా? లేదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇది కూడా ప్రశ్నకు సంబంధం లేదు. మంత్రిగారు సభ్యులను సంతృప్తిపరచడానికి యేదైనా సమాచారం ఉంటే చెప్పాలి.

Sri N. Janardana Reddy:- It has nothing to do with that. వారు చెప్పేది యిది బాంబూ బేస్డ్ యిండస్ట్రీ. దానిని వాడిన వారి దగ్గర యిరెగ్యులర్ కటింగ్స్ ఉన్నాయని - అటువంటివి యేమైనా ఉంటే విచారిస్తాము. జరగనివ్వకుండా చేస్తాము.

శ్రీ కె. ప్రభాకరరావు (అమలాపురం):– మంత్రిగారు సమాధానం చెప్పినారు. కాని (ఇ) కి సమాధానం చెప్పినారు కాదు. 17 లారీలు పట్టుకున్న మాట వాస్తవం అన్నారు. పట్టుకున్న దానిని కాన్ఫిస్కేట్ చేసినారా? లేకపోతే కేసు లేదని వదిలిపెట్టినారా? యింకా అది యిర్రెలెవెంట్ అయినా వావున్ను ఎల్బ్లైటిన్ చేయమని అడుగుతున్నాను. ౪0 సంవత్సరముల తర్వాత యీ వెదురు పొదలన్నీ బాగా పూత వేస్తున్నాయి. అది పూతపూయడం అనేది సంతోషం అయినా కాని ట్రయిబల్స్ మాత్రం యిది ఒక బేడ్ యీవెంట్‌గా తలుస్తారని coming events cast a shadow before hand అన్నట్లు యిది క్షామ పరిస్థితికి దారితీస్తుంది అంటున్నారు. ఇది ఎంతవరకు నిజము?

శ్రీ యన్. జనార్ధన్‌రెడ్డి:– ఈ కేసును ఫిబ్రవరి రెండవ తేదీన డి.జి.పి.కి రిఫరు చేశారు. వారు ఇన్వెస్టిగేట్ చేశారు. ఫ్రైల్ చేశారు. అయిదు మంది ఎక్యూజ్డ్‌ను బుక్ చేశారు. వారు కేసు వేసారు. హైకోర్టు ఆర్డరు మీద లారీలకు బాండ్స్ తీసుకుని రిలీజ్ చేయడం జరిగింది. ఎక్యూజ్డ్ కేసు వేరే చోట మార్చి పెట్టమన్నందువలన పెండింగులో ఉంది. జూనులో కేసు వస్తుంది. ఎప్రెహెన్షన్స్ ఉన్నాయి. అటువంటివి హౌస్‌లో చెప్ప లేను. బయటకు వస్తే చెబుతాను.

## గీత కార్మికుల సంక్షేమ మండలి

234–

*1583 – సర్వశ్రీ వి. నాగేశ్వరరావు, మహమ్మద్ రజబ్ అలీ (సుజాతానగర్), సి. విఠల్‌రెడ్డి (నర్సపూర్), డి. చినమల్లయ్య, కె. బిక్షం (బూర్గంపహాడ్), ఎస్. సత్యనారాయణరావు:– పౌర సరఫరాలు శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కేరళ రాష్ట్రమండలి మాదిరిగా, గీత కార్మికుల సంక్షేమ నిధి లేదా మండలిని ఏర్పాటు వేయుటకు ఏదేని ప్రతిపాదన కలదా;

(ఆ) అయినచో, అందు గూర్చిన వివరములేవి?

పౌరసరఫరాలు, ఆబ్కారీ శాఖామాత్యులు (శ్రీ యం. పద్మనాభం):– (అ) అవునండీ.

(ఆ) గీతకార్మికుల సంక్షేమాన్ని అభివృద్ధిపరచడమే గీత కార్మికుల సంక్షేమ నిధి ఉద్దేశ్యం. ఇందులో గీత కార్మికుల సహకార సంఘంలోని సభ్యులు లేదా గీసేవానిదే చెట్టు పథకం క్రింద వ్యక్తిగత గీత కార్మికులు, వేలం వేసిన దుకాణాల కాంట్రాక్టర్లచే నియమించిన పనివారలు వుంటారు.

ప్రతి గీత పనివాడు పనిచేసే సభ్యుని నుండి నిధికి విరాళం వసూలు చేస్తారు. వీటికి ప్రభుత్వం ఇచ్చే దామాషా విరాళాన్ని జత చేస్తారు. నిధుల వ్యవహారాన్ని మండలి నిర్వహిస్తుంది.

ఈ క్రింది కార్యాల కొరకు సభ్యులకు నిధి నుండి అడ్వాన్సులను మంజూరు చేయడ మవుతుంది.

1. ఉపాధి లేని కాలంలో.
2. వైద్య చికిత్స కోసం.

3. గృహ నిర్మాణం కోసం.

4. పిల్లలకు విద్య నిమిత్తం.

5. జీవిత భీమా ప్రీమియం చెల్లింపు కోసం.

శ్రీ డి. చిన్నమల్లయ్య:- కేరళ రాష్ట్ర మండలి మాదిరిగానే గీత కార్మికుల గురించి మండలి ఏర్పాటు చేస్తారని మంత్రిగారు చెప్పారు. అయితే కేరళలో ఏ నారమ్స్ ప్రకారం కార్పోరేషను ఏర్పాటు చేశారు? అందులో సభ్యులను ఎట్లాగు తీసుకుంటారు? ఎన్నిక ద్వారానా లేక నామినేషను ద్వారా తీసుకుంటారా? యింకా అందులో వారి ముడి సరుకులు గురించి, పిల్లల సంక్షేమం గురించి, ఈ విధంగా ఈ మూడు అంశాలు చేర్చడానికి ఆలోచన చేయడానికి ప్రయత్నం చేస్తారా? పనులు చేసేటప్పుడు ఏ రూపంలో వారికి పని కల్పిస్తారు? కార్పోరేషను రూపములో పని కల్పించడానికి వారికి అదనపు సహకారం యివ్వడానికి ఆ ప్రభుత్వం పూనుకుంటున్నది. యిప్పుడు ఈ ప్రభుత్వం యిటు వంటి చర్యలు తీసుకోవడానికి పూనుకుంటుందా?

శ్రీ యం. పద్మనాభం:- 21-11-1988వ తేదీన అప్పటి ఎక్సైజు మంత్రి, జాయింటు శక్రటరిగారు కేరల పర్యటించారు. వారు వెళ్లి వచ్చాక స్కీము తయారు చేసి 6-12-88న ఎక్సైజు కమీషనరుకు, ఆ తరువాత 23-6-1989 తేదీన లేబరు డిపార్టు మెంటుకు స్కీము పంపించడం జరిగింది. బిల్లు తయారు చేయమని, ఆ తరువాత బిల్లును శాసనసభలో పెట్టమని చెప్పడం జరిగింది. తయారు చేసిన పాయింట్సు చాలా ఉన్నాయి. అవి అన్నీ చదవాలంటే చాలా టైము పడుతుంది. యిది అందరికి అందచేస్తాను తరువాత. మీ ఒపినియన్ పంపినట్లయితే బిల్లులో పొందుపరచమని చెప్పడం జరుగుతుంది.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- కేరళ మాదిరిగా మండలిని ఏర్పాటు చేస్తామన్నారు. దాని ప్రకారంగా కార్యక్రమాలు నిర్వహించుతామని చెప్పారు. బిల్లు రూపముగా శాసనసభలో బిల్లు ప్రవేశపెడతామన్నారు. బిల్లు ఎప్పుడు ప్రవేశపెడతారు? యిది చాలా ఇంపార్టెంట్ సమస్య కనుక, 40 లక్షల మంది గీత కార్మికుల సమస్య కనుక శాసనసభలో బిల్లును తీసుకుని వచ్చి వెంటనే కేరళ రాష్ట్ర మండలి మాదిరిగా రాష్ట్రములో వీరి గురించి బృహత్తర కార్యక్రమ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వము పూనుకుంటుందా? ఎప్పుడు పూనుకుంటుంది? ఎప్పుడు బిల్లును ప్రవేశపెట్టి పాసు చేస్తారు?

శ్రీ యం. పద్మనాభం:- దీనికి శాసనసభలో బిల్లు తయారు చేసి బిల్లు శాసనసభలో ప్రవేశ పెట్టేది లేబరు డిపార్టుమెంటు. ఈ సెషనులో కాక - నెక్స్ట్ సెషనులో బిల్లు పెట్టించే ఏర్పాటు చేయిస్తాను.

శ్రీ పి. వెంకటారావు (నూజివీడు):- గీత కార్మికుల సంక్షేమం కోసం మీరు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారు. దీనిని తాగే వారు గురించి మీరు ఏమీ సంక్షేమ కార్యక్రమాలు తీసుకోవడం లేదు. వారి వలన ప్రభుత్వానికి ఎంతో ఆదాయం వస్తున్నది. వారు తాగి ఎంతో నాశనమవుతున్నారు. తాగి నాశనమవుతున్న వారి సంక్షేమం కోసము మీరు ఏమైనా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- యిది ప్రశ్నకు సంబంధించినది కాదు. వేరే సోషల్ కార్యక్రమాలు గురించి వారు అడుగుతున్నారు ......

శ్రీ యం. పద్మనాభం:- దీని గురించి సెపరేట్ ప్రశ్న వేస్తే దీనికి రిప్లయి యిస్తాను.

శ్రీ యస్. సత్యనారాయణ:- మండలి ఏర్పాటు చేసిన తరువాత ప్రభుత్వం ఆర్థిక సహాయం ఎంతమొత్తం చేస్తారు? ఆ సహాయం ఏ రూపములో ఉంటుందో మంత్రిగారు తెలవిస్తారా?

శ్రీ యం. పద్మనాభం:- టి.యస్.టి; టి.సి.యస్; కంట్రాక్టు దగ్గర పని చేసే కార్మికుల విషయంలో దీని గురించి ఆలోచించి దాని దామాషాను యివ్వడానికి ప్రభుత్వము ఆలోచిస్తున్నది. కాంట్రాక్టరు దగ్గర అయితే కార్మికుడు కూడా చెల్లించాలి. కంట్రాక్టరు చెల్లించాలి. టి.యఫ్.టి; టి.సి.యఫ్ అయితే కార్మికుడు చెల్లించాలి.

శ్రీ యన్. రాఘవరెడ్డి:- కంట్రాక్టర్సు క్రింద లేరు. టి.యఫ్.టి; టి.సి.యఫ్ ల క్రింద ఉన్నాయి. చెల్లించే వారు ఎవరు? కార్మికుల సమస్యలు ఆలోచించేది ఎవరు? మీరు కార్మికునికి కొంత చెల్లించాలి. ప్రభుత్వము ఎట్లాగు అయితే పి.యఫ్.క్రింద చెల్లిస్తున్నారో అదే మాదిరిగా వీరికి కూడా ప్రభుత్వము కొంత మొత్తాన్ని ఏర్పాటు చేస్తారా?

శ్రీ యం. పద్మనాభం:- టి.ఎఫ్.టి; టి.సి.ఎఫ్ ఎంత అయితే చెల్లిస్తుందో అంత మొత్తాన్ని ప్రభుత్వము చెల్లిస్తుంది.

శ్రీ పి. లక్ష్మయ్య (జనగామ):- యిది ప్రశ్నకు సంబంధించినది కాకపోయినా చాలా ముఖ్యమైన సమస్య కనుక మంత్రిగారు సమాధానం చెప్పాలి తప్పకుండా? కొన్ని ప్రాంతాలలో గౌడు కులస్థులు కాని వారితో కూడా టాపింగు చేయించే ప్రయత్నం చేస్తున్నారు. దీని వలన కుల పోరాటాలు, వర్గ పోరాటాలు రావడానికి అవకాశం ఉంది కాబట్టి చట్టపరంగా మార్పులు తీసుకుని రావడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ యం. పద్మనాభం:- ఏ కులమైనా అందరి సభ్యులు భాగస్వాములే.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- చెట్టు మీద నుంచి క్రింద పడిపోయి మృతి చెందిన వారికి, అవయవ లోపము ఏర్పడిన వారికి ప్రభుత్వము కాంపెన్సేషను చెల్లించే విషయంలో చాలా ఆలస్యమవుతున్న మాట వాస్తవమేనా? ఎన్ని రోజులలో కాంపెన్సేషను చెల్లిస్తారు? యింకా ఎంతమందికి ప్రభుత్వపరంగా కాంపెన్సేషను చెల్లించవలసి ఉంది? ఎప్పటి లోగా చెల్లిస్తారా వారికి?

శ్రీ యం. పద్మనాభం:- అది ప్రత్యేక ప్రశ్న. దీని మీదనే 19వ తేదీని శాసనసభలో ఒక ప్రశ్న వస్తున్నది. దానికి సమాధానం వస్తుంది.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- వారికి కాంపెన్‌సేషను పే వేయకుండా రెండు మూడు సంవత్స రాల నుంచి త్రిప్పి పంపుతున్నారు వారిని. ఎన్ని రోజులలో వారికి పే చేస్తారో మంత్రిగారు చెప్పవచ్చు కదా!

శ్రీ యం. పద్మనాభం:- దీనికి సంబంధించిన ప్రశ్న 19వ తేదీన పోస్టు చేశారు.

శ్రీ ఎం. మాధవరెడ్డి:- అప్పటి దాకా కాకపోతే మీ సమాధానంలో చెప్పవచ్చు. ఒకటి రెండు నెలలో యిస్తామని మీరు చెప్పవచ్చు కదా!

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- కంట్రాక్టరు సమస్య కాదు. గీత కార్మికుల గురించి, పని చేసే గీత కార్మికుల గురించి కేరళ రాష్ట్రం మాదిరి మండలిని ఏర్పాటు చేయబోతున్నారు. వారితో నిధిని సేకరిస్తారు. వారికి సౌకర్యాలు కల్పించడం కోసము నిధిని సేకరిస్తారు. కేరళ మండలి పద్ధతి ఏమిటి? ప్రభుత్వం ఎంత షేర్ యిస్తుంది? యిది కాంట్రాక్టరు సమస్య కాదు. గీత కార్మికుల సమస్య. పని చేసే వారి సమస్య. కేరళలో మాదిరిగా ప్రవేశ పెడతారా అని అడుగుతున్నాను. ప్రభుత్వము ఎంత చెల్లిస్తుంది?

శ్రీ యం. పద్మనాభం:- బిల్లు తయారు చేసేది లేబరు డిపార్టుమెంటు. మీ సూచనలు యిస్తే - లేబరు డిపార్టుమెంటుకు పంపించి అందులో పెట్టించే ఏర్పాటు చేస్తాను.

శ్రీమతి ఈ. సీతారామమ్మ:- కేరళలో మాదిరిగా యిక్కడ గీత కార్మికుల గురించి ఒక మండలిని ఏర్పాటు చేస్తామంటున్నారు మంత్రివర్యులు. కాబట్టి దీనికి సంబంధించిన బిల్లు ఈ బడ్జెట్ సెషనులోనే తీసుకుని రావాలని మంత్రిగారిని కోరుకుంటూ - వీరికి చెట్టు మొదలకు ఒక పన్ను, చెట్టు తలకాయ దగ్గర గీత గీస్తే దగ్గర ఒక పన్ను, అమ్మడానికి ఒక పన్ను - ఈ విధంగా వీరికి మూడు రకాల పన్నులు వేయడంవలన వారు కట్టలేక నానా యిబ్బందులు పడుతున్నారు. మూడు పన్నులు లేకుండా ఒకే పన్ను ఉండే విధానాన్ని ఏర్పాటు చేస్తామని మంత్రిగారు స్పెసిఫిక్‌గా వారి జవాబులో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. పద్మనాభం:- మొదటి ప్రశ్నకు ఈ బిల్లును ఈ సెషన్‌లో పెట్టడానికి వీలు పడదు. వచ్చే సెషన్‌లో ఏర్పాటు చేస్తానని మనవిచేస్తున్నాను. రెండవ ప్రశ్న దీనికి సంబంధించింది కాదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దానికి వేరే గీత కార్మికులకు సంబంధించిన ప్రశ్న 19న వస్తుందట.

శ్రీ టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల):- గీత కార్మికులప్పై వచ్చే హార్రాజుల మీద కోట్ల రూపాయల ఆదాయం వచ్చినా, వాస్తవంగా చెప్పాలంటే, వారి సంక్షేమం గురించి తీసుకున్న చర్యలు ఏ మాత్రం లేవు. గత ప్రభుత్వము వారికున్న చెట్టు పన్నును రు. 8 లను 12 రూపాయలుగా, రు. 10 లను 12 రూపాయలుగా చేయడం జరిగింది. ఇప్పుడు పట్టేదార్లు చెట్లను పెంచడానికి సముఖంగా లేనందువల్ల, చెట్లు నశించిపోవడం

జరుగుచున్నది. ఒకవైపు ప్రభుత్వము వైపు నుండి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఏమని వెళ్ళినాయంటే, ఎక్కడయితే ప్రభుత్వ భూములకు అవకాశముంటుందో, వాటిని సొసైటీల కిచ్చి, చెట్లు పెంచాలని క్లియర్‌గా ఆర్డర్సు వున్నప్పటికీ, ఎక్కడా ఎలాటి చేయడం లేదు. భూములులేని చోట ప్రయివేటు భూములను కొనడానికి సొసైటీలకు ఆర్థిక సహాయం చేయడానికి ప్రభుత్వము ముందుకు వస్తుందా?

శ్రీ ఎం. పద్మనాభం:– దీనికి సంబంధించిన ప్రశ్న కాదు.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:– గీత కార్మికుల సంక్షేమాన్ని ఏర్పాటు చేస్తామని అంటున్నారు. ఈ ప్రతిపాదనను అందులో పెట్టవచ్చు కదా? ఎక్కడయితే సొసైటీలు చెట్లు కొనడానికి లేదా భూములు కొనడానికి ముందుకు వస్తాయో, వారి సంక్షేమ నిధి నుండి భూములు కొనడానికి నిధులను ఇచ్చే ఏర్పాటు చేయవచ్చు కదా?

శ్రీ ఎం. పద్మనాభం:– ప్రభుత్వము పరిశీలన చేస్తుంది.

శ్రీ సిహెచ్. జయరాం బాబు (గుంటూరు II):– చెట్లకు లిఫ్ట్ పెట్టే ప్రతిపాదన వుందా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆ ప్రశ్న అయిపోయింది. ఇది ఎలెక్ట్రిసిటీకి సంబంధించిన ప్రశ్న.

శ్రీ కె. రోశయ్య:– లిఫ్ట్ డబ్బులున్నవారు పెట్టుకోవచ్చు. కానీ విద్యుత్ సరఫరా మధ్యలో ఆగిపోతే – పాపం నాగేశ్వరరావు లాంటి వాళ్ళు ఇబ్బంది పడతారు.

(నవ్వులు)

### వినియోగదారుల నుండి ఎ.పి.ఎస్.ఇ.బి.కి రాకుండా మిగిలి వున్న ఆదాయం

235–

*348 – సర్వశ్రీ కె. ప్రభాకరావు, పి. జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాదు), పి. రాజం (నేరెళ్ల), ఎం.వి. మైసూరారెడ్డి:– ఆర్థిక, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) వినియోగదారుల నుండి యీనాటి వరకు ఎ.పి.ఎస్.ఇ.బి.కి రాకుండా మిగిలి వున్న ఆదాయమెంత;

(ఆ) రూ. 10,000/– లు అంతకుమించి బకాయి వున్న వ్యక్తుల పేర్లేవి; ఎన్ని కేసుల విషయంలో న్యాయస్థానపు నిలుపుదల ఉత్తర్వులు వున్నాయి, నిలుపుదల ఉత్తర్వులను ఎత్తివేయించుటకై తీసుకున్న చర్యలేవి?

విద్యుచ్ఛక్తి శాఖమంత్రి (శ్రీ కె. రోశయ్య):– (అ) 1990, జనవరి చివరి నాటికి వినియోగదారులు చెల్లించవలసిన బకాయిలు రూ. 363.00 కోట్లుగా ఉన్నాయి.

(ఆ) మొత్తం రూ. 363.00 కోట్ల బకాయిలువుండగా, రూ. 197.50 కోట్లకు సంబంధించి కేసులు వివిధ కోర్టులలో వున్నాయి. ఆ ప్రకారంగా, రూ. 10,000/- అంతకుమించి బకాయి వున్న వ్యక్తుల పేర్లు, కోర్టు స్టే ఉత్తరువుల క్రిందకు వచ్చే కేసులకు సంబంధించిన వివరణను త్వరలోనే సభాసమక్షంలో వుంచడమవుతుంది. హెచ్.టి. వినియోగదారులకు సంబంధించి రూ. 20 లక్షలు, అంతకుమించి బకాయి ఉండి కోర్టులో వుండి పోయిన కేసుల సమాచారాన్ని సభాసమక్షంలో వుంచడమయింది. వినియోగదారులు దాఖలు చేసిన కేసులను సత్వరమే పరిష్కరించగానికి గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థ అన్ని చర్యలను తీసుకుంటున్నది.

వారడిగిన ప్రశ్న 10 వేల వరకున్న అప్పులు, ఆ పైన వున్న అప్పులు ఎవరెవరికి సంబంధించినవి వున్నాయి? ఆ కేసుల వివరాలు అడిగారు. ఇవన్ని కూడా చాలా ఏరియాల నుండి రావలసి వుంది. ప్రతి ఏ.ఆర్.ఓ. ఆఫీసు నుండి కోటి రూపాయలకు మించిన కేసులున్నాయి. ఆ సమాచారాన్ని సేకరించడానికి సాధ్యము కాలేదు. నా సమాధానములో 10 వేలు ఆ ప్రాంతములో వున్న బకాయీల జాబితా, ఆ పైన వున్న బకాయీల జాబితా తరువాత పెడతానని అన్నాను. కానీ రెడిలీ అవైలబుల్ హెచ్.టి. కన్స్యూమర్స్ 20 లక్షలకు పైన వున్న బకాయీల జాబితా సభా సమక్షములో వుంచడమైంది.

**Statement laid on the Table of the House in regard to LAQ.No.348 (Starred). List of Major H.T. Consumers from whom heavy amounts (Above Rs. 20 lakhs) are outstanding to end of 1/90.**

| Sl. No. | Name of the Consumer | Period of arrears | Amount of arrears (Rs.in lakhs) | Reasons for Outstanding |
|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) |
| | | (PENDING IN COURTS) | | |
| 1. | M/s. Hindustan Zinc Ltd. Vizag. | 7/80 to 12/89 | 2536.2 | Filed W.P. on Tariff revision, category classifiction, voltage surcharge. |
| 2. | M/s. A.P. Carbides Ltd. | 81-82 to 9/89, 11/89 and 12/89 | 3476.7 | Concessional Tariff. |
| 3. | M/s. Facor-I and II | 3/82 to 6/89 | 1104.1 | Tariff revision and category classification. |
| 4. | M/s. Ridhi Sidhi Alloys Ltd. | 10/87 to 10/89 | 151.4 | Tariff revision, category classification, with drawal of 25% rebate. |
| 5. | M/s. Navabharat Ferro Alloys. | 4/87 to 11/89 | 1478.2 | C.C. Charges (old) Tariff revision, voltage surcharge. |

| (1) | (2) | (3) | (4) | (5) |
|---|---|---|---|---|
| 6. | M/s. A.S. Corporation | 12/77 to 12/89 | 187.8 | Withdrawal of concessional tariff, Voltage surcharge tariff revision. |
| 7. | M/s. Nellimerla Jute Mill. | 2/82 to 10/89 | 37.6 | Tariff Revision. |
| 8. | M/s. Priyadarshini Spinnning Mills. | | 24.7 | -do- |
| 9. | M/s. Chandra Pharamacouticals | | 51.8 | -do- |
| 10. | M/s. Monarch Alloys and Steels | | 27.9 | -do- |
| 11. | M/s. Poddar Project | 11/79 to 5/89 | 75.4 | Concessional Tariff. |
| 12. | M/s. Coastal Chemicals | 1/88 to 12/89 | 32.8 | Filed W.P. on Revision of Tariff. |
| 13. | Akkamamba Taxtiles | 9/87 to 12/89 | 24.8 | -do- |
| 14. | M/s. ACC. Mancherial | 6/82 to 11/83 11/89 to 12/89 | 141.9 | Low Voltage surcharge |
| 15. | M/s. A.P. Paper Mill | 3/82 part 5/84 to 7/87 to 12/89 | 334.3 | Non encashment of B.G. and on Tariff revision. |
| 16. | M/s. Andhra Ferro Alloys Ltd. | 11/87 to 10/89 | 90.6 | Category classification withdrawal of 25% rebate. |
| 17. | M/s. Andhra Sugars | 3/85 to 4/88, 7/85 to 12/89 | 2145.3 | Voltage surcharge |
| 18. | M/s. N.F.C. | 7/85 to 12/89 | 64.8 | -do- |
| 19. | M/s. Panyam Cements | 6/83, 9/85(P) to 8/87, 6/88 6/89, 8/89, 9/89, 11/89 and 12/89. | 171.3 | Revision of bills, additional charge, Voltage charge, surcharge levied on low voltage charge. |

| (1) | (2) | (3) | (4) | (5) |
|---|---|---|---|---|
| 20. | M/s. Sree Rayalaseema Paper Mills | 4/82 and 5/84, 8/89, 9/89, 11/89 and 12/89 | 162.6 | Withdrawal of 25% rebate. |
| 21. | M/s. CCI/Yerraguntla | 82-83, 86-87 3/87 to 7/87 | 84.9 | Voltage surcharge. |
| 22. | M/s. Alkali Metals Ltd. | 5/81 to 8/84 | 78.1 | Actual billing instead of M.M. |
| 23. | M/s. Bhadrachalam Paper Board | 10/79, 11/89 25% rebate for 4/88. | 219.3 | R & C penalities, low voltage surcharge, withdrawal of 25% rebate. |
| 24. | M/s. Grindwell Norton | 82-83 to 1/88 to 8/89 | 379.6 | Writs pending in High Court/Supreme Court. |
| 25. | M/s. Hyd. Vanaspathy | 1/88 to 1/89 | 31.3 | Tariff revision |
| 26. | M/s. Super Spinning Mills 'A' Unit | 9/84, 5/86 to 12/89 | 89.2 | W.P. on FCA charges. |
| 27. | M/s. Super Spinning Mills 'B' Unit | 7/85 to 12/89 | 72.0 | -do- |
| 28. | M/s. Deccan Cements | 11/89 | 32.4 | W.P. on Tariff revision. |
| 29. | M/s. Precat Mills | 9/86 to 12/89 | 66.1 | W.P. on revision of tariff. |
| 30. | M/s. I.D.P.L. | 8/87 to 10/89 4/87 to 7/87 | 1283.9 | Low voltage surcharge Restriction and Constrol, Addl. charges for belated payment of bill. |
| 31. | M/s. Someswara Cements and Chemicals | 10/86 to 9/89, 11/89 and 12/89 | 50.3 | Enhancement of Tariff withdrawal of 25% rebate and on penalities for exceeding quota. |
| 32. | M/s. Priyadarshini cements. | 11/89 | 33.7 | W.P. on Tariff revision. |
| 33. | M/s. Surya Laxmi Cotton Mills. | 6/88 | 46.8 | Revision of Tariff, Voltage surcharge |
| 34. | M/s. Kap. Steels | | 143.4 | Enhancement of Tariff 25% of rebate, collection of M.M. Charges in rotation period. |

| (1) | (2) | (3) | (4) | (5) |
|---|---|---|---|---|
| 35. | M/s. Ennar Steels Alloys | | 28.9 | Pending in Court |
| 36. | M/s. Hindustan Flure Castings. | | 35.4 | R & C Penalities. |
| 37. | M/s. Electro Thermics | | 115.1 | Classification of category. |
| 38. | M/s. Andhra Cement Co. Vizag. | 2/88 to 5/89 and 12/89 | 36.8 | Revision of Tariff, surcharge levied on Bank Guarantee. |
| 39. | M/s. Singareni Steels | 11/89 | 20.1 | W.P. on withdrawal of 25% rebate |
| 40. | M/s. Texmo Co.Ltd. | 88-89, 3/89 to 8/89 and 10/89 to 12/89 | 112.2 | Pending in Court. |
| 41. | M/s. Kesoram Cements | 8/88, 11/88 to 3/89 | 121.5 | Addl. Charges for belated payment on low voltage surcharge |
| 42. | M/s. Sirpur Paper Mills Ltd. | 1/88 to 12/89 | 341.7 | Revision of tariff and on non-encashment of B.G. on voltage surcharge. |
| 43. | M/s. Triveni Steels | 88-89, 3/89 to 12/89 | 32.6 | Pending in Court |
| 44. | M/s. Nagarjuna Cements. | 7/88 to 9/89 | 33.9 | -do- |
| 45. | M/s. Rayalaseema Alkalies & Allied Chemicals Ltd. | 10/87, 11/89 12/89 | 783.5 | Classification of Service and on Tariff revision. |
| 46. | M/s. Raasi Cements Ltd. | 1/88 to 7/89 | 249.7 | Revision of Tariff, R&C penalties. |
| 47. | M/s. Ramakrishna Cements, Macherla | 6/88 to 9/89 | 65.9 | Levy of surcharge imposed for the Bank Guarantee invoked. |
| 48. | M/s. Vishnu Cements | 12/87 to 11/89 | 122.9 | Revision of Tariff. |
| 49. | M/s. Andhra Cements Co. Vijayawada. | 1/88 to 2/89 and 10/89 to 12/89. | 41.1 | Filed W.P. on Tariff Revision and surcharge levied on Bank Guarantee. |

| (1) | (2) | (3) | (4) | (5) |
|---|---|---|---|---|
| 50. | Sundar Steels | | 36.1 | W.P. on Tariff revision. |
| 51. | Chittivalasa Jute Mills. | 4/83 to 12/89 | 55.9 | Filed W.P. on revision of Tariff and Voltage surcharge. |
| 52. | M/s. Hemadri Cements | 1/88, 9/89 Part, 12/89 | 71.9 | Pending in Court. |
| 53. | Shanti Castings | 7/88 to 12/89 | 67.3 | W.P. on revision of tariff. To be adjusted from 25% rebate as per High Court order. |
| 54. | Madanapalle Spinning Mills. | 2/88 to 11/89 | 42.4 | W.P. on revision of tariff |
| 55. | M/s. Mahrishi Alloys Ltd. | 4/87,7/87 5/89 to 12/89 | 37.3 | Pending in Court. |
| 56. | M/s. Andhra Cements Co. D'Palli (Point) VJA. | 1/88 to 12/89 | 289.3 | Filed W.P. on revision of tariff. |
| 57. | Ganga Steels (P) Ltd. | 12/87 to 11/89 | 50.2 | Filed W.P. on 25% rebate, and surcharge in respect of low power factor |
| 58. | A.P. Rayans | 2/89(P) to 11/89 | 25.2 | Filed W.P. on revision of tariff. |
| 59. | Circar Paper Mill | 4/88 to 12/89 | 33.7 | -do- |
| 60. | M/s. Pioneer Alloys Castings | 4/87 to 7/87, 1/88 to 11/89 | 25.1 | W.P. on Tariff revision |
| 61. | M/s. Parthasarathy cements | 3/88 to 12/89 | 22.0 | -do- |
| 62. | M.B. Smelters | 7/88 to 12/89 | 38.4 | W.P. on tariff revision |
| 63. | M/s. Ashok Carbides | 12/87 to 12/89 | 34.0 | W.P. on revision of tariff and on 25% rebate. |
| 64. | M/s. Delta Paper Mill | 1/88 to 12/88 | 44.2 | -do- |

| (1) | (2) | (3) | (4) | (5) |
|---|---|---|---|---|
| 65. | Sarvaraya Taxtiles Kakinada | 12/87 to 12/89 | 21.2 | W.P. on revision of tariff and on 25% rebate. |
| 66. | Rayalaseema Mills Ltd. Adoni | 1/88, 11/89 and 12/89 | 21.8 | -do- |
| 67. | M/s. Hamsons Steels (P) Ltd. | 2/89 to 12/89 | 25.1 | -do- |
| | | Total | 18014.2 | |

శ్రీ కె. ప్రభాకరరావు:- టారిఫ్ అంటే ఏమిటో చెప్పాలి. టారిఫ్ రివిజన్ అని స్టేట్‌మెంటులో వుంది. అది వున్నప్పుడు అగ్రిమెంట్ అండర్‌గో అయినప్పుడు, కోఆపరేట్ చేయకుండా వున్నారా? స్పెసిఫిక్ కండిషన్స్ ఇన్‌కార్పొరేట్ చేయకుండా వున్నారా? ఒకసారి ఇన్‌కార్పొరేట్ చేసిన తరువాత మాట్లాడితే టారిఫ్ రివిజన్ అనేమాటపై కోర్టుకు వెళ్ళే పరిస్థితి వస్తున్నది. సిక్ పరిశ్రమలు విషయంలో వాటిని రివైవ్ చేయాలంటే బ్యాంకర్స్ కన్‌సార్టియమ్ అఫిషియల్స్, ఎ.పి.ఎస్.ఇ.బి. అందరూ కూర్చుంటారు కదా. అటు వంటప్పుడు, ఆ కన్‌సార్టియమ్‌లో అరయివ్ అయిన కన్సెషన్‌ను ఎ.పి.ఎస్.ఇ.బి. దాన్ని సబ్సిడీగా ఇంప్లిమెంట్ చేస్తున్నారు. ఇందులో మేజర్ పరిశ్రమలున్నాయి. ఇవన్నీ గోల్డ్ మ్యాన్స్ లాంటివి. ఆంధ్ర సుగర్స్ వుంది. మేసర్స్ ఫాకార్, శ్రీకాకుళం, మాడసీ అపరంటి వీటన్నింటికి ఏమంటే, మాట్లాడితే వీరందరూ కోర్టుకు వెళ్ళి, ఏదో సాకు చూపించి తామున్న కోట్ల బకాయీలపై స్టే తేవడం వల్ల కోట్ల బకాయిలు అట్లాగా నిలిచిపోయి వున్నాయి. what exactly is the chronic disease? వీటిని డిటెక్ట్ చేయువలసిన అవసరం వుంది. కోట్ల రూపాయలు హౌసింగ్ బోర్డుకు రావలసి వుంది. హౌస్ కమిటీని వేస్తే - I am passionate about the House Committee లేక కనీసం అనుభవం వున్న లెజిస్లేటర్సుతో కమిటీని వేసినట్లయితే సలహాలు ఇవ్వడానికి to overcome this muddle దానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ కె. రోశయ్య:- ఎలక్ట్రిసిటీ బోర్డు కన్‌స్యూమర్స్‌కు విద్యుచ్ఛక్తి సరఫరా చేసుకొనే కార్యక్రమంలో టారిఫ్ ఎప్పుడు జరిగినా, కూడా దానికి బద్ధులై వుండవలెననే నిబంధన తప్పకుండా వుంది. కాని తమరికి తెలుసు. ఒకసారి కొంచెము పెద్ద బిల్లు వచ్చిన తరువాత - ప్రత్యేకంగా నేను ఎవరినీ మనసులోపెట్టుకొని అనటం కాదు. ప్రత్యేకంగా కొన్ని పరిశ్రమలు వున్నాయి. ఎక్కువగా పవర్‌ను కన్‌స్యూమ్ చేసి, ఖర్చును పెద్దగా చేసేవారు. వారు న్యాయవాదుల దగ్గరకు వెళ్ళి, స్టే కొరకు ఏదో ఒక సలహా చెప్పండి అని అడగడం, వారు ఏదో ఒక ప్లీ మీద కోర్టుకు వెళ్ళితే, స్టే ఒకేసారి లభ్యమయితే, 2-3 సంవత్సరాలు బిల్లు చెల్లించకుండా వుంటే బై వే ఆఫ్ వడ్డీ డబ్బుతో ఆదా చేసుకోవచ్చుననే ఉద్దేశముతో జరుగుచున్న ప్రయత్నాలుగా కనబడుతున్నవి. బోర్డుకు సంబంధించినంతవరకు ఎప్పటికప్పుడు బోర్డు కేసులు డిఫెండు చేయడానికి ప్రయత్నములు

మాత్రము చేస్తున్నారు. అంతేకాకుండా, మేము ప్రభుత్వములోకి రాగానే, ఎలక్ట్రిసిటీ బోర్డు చైర్మన్‌గారిని, సిబ్బందిని కూర్చోపెట్టుకొని చెప్పాను. ఈ ప్రశ్న కంటే ముందే నేను ఈ సమాచారాన్ని అడిగి, ప్రతికేసులో, ఇండివిడ్యువల్ కేసులలో కూడా, ఎక్కడ స్టే ఆగి వుంది? ఎప్పటి నుండి వాయిదాలు పడుతున్నాయి? మన తరఫున ఎప్పియర్ అయ్యేవారు ఏమి చేశారు? అని అడిగాను. కొన్ని సందర్భాలలో నేను కూడా బాధపడ్డాను. బోర్డు తరఫున వాదించే ఎడ్వకేట్స్ సరుకుగా పని చేయలేదా అనే మాట బోర్డు వారిని అడిగాను. చిన్న చిన్న వారి నుండి రావలసిన బకాయీలు చాలా తక్కువ. పెద్ద పెద్ద వారి నుండి రావలసిన బకాయీలు చాలా ఎక్కువగా పేరుకొని వున్నాయి. దీన్ని చూసేదానికి హౌస్ కమిటీ అక్కర లేదు. I am assuring the House that we are very serious in looking into the matter. We are trying to hasten up and we are trying to expendite the matter.

మరొక ప్రశ్న సిక్ పరిశ్రమలకు సంబంధించినంతవరకు ఏమి చేస్తారని అన్నారు. వాటి విషయంలో ఇంతవరకు ప్రభుత్వము ఏ రకంగా అయితే సదుపాయాలు కల్పిస్తూ వుందో, సిక్ పరిశ్రమల విషయంలో ఎలక్ట్రిసిటీ వైపు నుండి పేమెంట్ డెఫర్ చేయడం వంటి కొన్ని సదుపాయాలు కల్పిస్తున్నాము. పరిశ్రమలు రివైవ్ అవడానికి అవకాశం వున్న చోట బోర్డు తమచేతనైనంత వరకు సహాయం చేస్తున్నదని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):- హౌస్‌లో విద్యుచ్ఛక్తి పవర్ ఒక్కసారిగా డిమ్‌గా అవడంతో అధ్యక్షా, ఎలక్ట్రిసిటీ మినుకుమినుక్కుమంటూ పోయేట్లుంది.

శ్రీ కె. రోశయ్య:- నాగేశ్వరరావుగారు ఇంకా సంతోషించాలి. కరెంటు మినుక్కు మినుక్కుమంటూ తిరిగి వస్తున్నది. ఇదివరకు మొత్తం ఆగిపోయి వుండేది. ఇప్పుడు ఆగకుండా వుంది.

(నవ్వులు)

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- పవర్ మినిష్టరుగారు జవాబు చెబుతూ వుంటే, పవర్ వస్తూ వుంది, పోతూ వుంది. అది వారు తెలుసుకోవలెనని మనవిచేస్తున్నాను. మొత్తం 363 కోట్లు బకాయిలు వున్నాయని చెబుతున్నారు. అందులో 197.50 కోట్లు కోర్టులో పెండింగులో వుంది; స్టే తీసుకొని రావడం జరిగిందని అన్నారు. మిగతా 165.50 కోట్లు రూపాయలకు సంబంధించిన వాటి సంగతి ఏమిటి? ఎవరు ఇవ్వాలి? ఎందుకు వసూలు చేయ లేకపోతున్నారు? మరి ఎవరు ఇవ్వాలి? ఎందుకు ఇవ్వడంలేదు, అది ఏదీ చెప్పలేదు. వారు ఎందుకు వసూలు చేయలేకపోతున్నారు? మంత్రిగారు 20 లక్షలకన్న ఎక్కువ ఉన్నాయి 67 ఇండస్ట్రీస్ పేర్లు ఇవ్వడం జరిగింది. ఆ 67 ఇండస్ట్రీస్‌లో కొన్ని సిక్ ఇండస్ట్రీస్ ఉన్నాయి. కొన్ని ఎలట్రికల్ పవర్ కన్‌సెషన్సు ఇచ్చినవి కూడా ఉన్నాయి. ఉదాహరణకు ఇక్కడ ఏ.పి. కార్బైడు ఉన్నది. దానికి కన్‌సెషనల్ టారిఫ్ ఇచ్చిన తరువాత కూడ అప్పుడు ఇండస్ట్రీ నడిచేప్పుడు పవర్ కట్ చేయడం అది అంతా తెలుసు అధ్యక్షా, మీకు. మరి అటువంటి సిక్ ఇండస్ట్రీస్ గురించి ఏమి కన్‌సెషన్ ఇస్తుంది ఈ గవర్నమెంటు? తరువాత హిందూస్థాన్ జింకు గాని సిమెంటు ఇండస్ట్రీ గాని వారు కోట్లకొద్దీ రూపాయలు ఇవ్వాలి

మరి 1980వ సంవత్సరం నుంచి 1989 వరకు 25 కోట్ల రూపాయలు బకాయి ఇచ్చేది ఉన్నది అన్నారు. మరి 1980 నుంచి 1989 వరకు ఏమి చేస్తున్నది ఈ ప్రభుత్వము, ప్రభుత్వము మరి ఎందుకు వారి దగ్గర నుంచి వసూలు చేయడం లేదు? మామూలుగా ఏద్కైనా బీద ప్రజలు టాక్సు ఇవ్వాలి అంటే వారి ఇంటి సామాను తీసుకోవడం కోర్టులో వేస్తే వెంటనే ఇమీడియట్‌గా వెకేట్ చేయించడం జరుగుతూ ఉంది. ఎందుకు ఈ అధికారులు నిద్రపోతున్నారు? ఎందుకు దానిమీద చర్యలు తీసుకోవడం లేదు? పవరు సంగతి తెలుసు అధ్యక్షా, డబ్బులు లేకనో ఏమి లేకనో కట్ రోజు రోజుకి పెరుగుతూ ఉంది. మరి ఆ డబ్బులు ఎందుకు వసూలు చేయలేకపోతున్నారు? ఇందులో సిక్ ఇండస్ట్రీస్ ఎన్ని ఉన్నాయి? ఏమి ఉన్నాయి, వాటికి కన్‌సెషన్ ఏమి ఇస్తున్నారు?

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, సిక్ ఇండస్ట్రీస్ ఏటీ ఎ కేటగిరి ఇన్‌సెంటివ్స్ ఇవ్వడానికి ఎలక్ట్రిసిటీ బోర్డులో ఏమీ ఆలోచన లేదు. కాని ఇండివిడ్యువల్ కేస్, సిక్ ఇండస్ట్రీ ఏ పరిస్థితిలో ఉంది. రివైవు చేయడానికి తీసుకున్న ప్రయత్నాలు ఏమిటి, ప్రభుత్వ ఆలోచన ఏమిటి, మిగిలిన ఫైనాన్షియల్ ఏజన్సీలు రివైవల్ గురించి ఏమి అభిప్రాయ పడుతున్నాయి ఇవి అన్నీ కూడ దృష్టిలో పెట్టుకుని బోర్డువారు పరిశీలన చేస్తున్నారు. అధ్యక్షా, వారు ఒక మాట అడిగారు. 363 కోట్లలో కోర్టు స్టేలతో పోను మిగిలినటువంటి బాకీలు సంగతి ఏమిటి అని? మిగిలిన బాకీలు రకరకాలుగా ఉన్నాయి అధ్యక్షా. ఉదాహరణకు రాష్ట్ర ప్రభుత్వ డిపార్టుమెంటులు అన్నీ కూడ 13 కోట్ల 90 లక్షల రూపాయలు ఇవ్వాలి. వారిని ఎప్పటికప్పుడు ఎలక్ట్రిసిటీ బోర్డు వారు అడుగుతున్నారు. మాకు బడ్జెట్ ప్రొవిజన్ లేదు, ఇదుగో చెల్లిస్తాము, అదిగో చెల్లిస్తాము అంటున్నారు. అలాగే మరొక 14 కోట్లని లోకల్ బాడీస్ అంటే మున్సిపాలిటీస్ గాని, పంచాయతీలుగాని వారు మంచినీటి సరఫరా కోసం వాడుకున్నటువంటిది. మిగిలినటువంటిది వారు చెల్లించాలి. అంతేకాకుండా అధ్యక్షా, కొన్ని కంపెనీలు డిసీకనెక్టు అయి ఉన్నాయి. వాళ్ళ దగ్గర నుంచి మరికొంత రావాలి. వీటన్నిటిని మించి లైవ్ సర్వీస్ ఏరియర్సు అని అంటే ఇప్పటి వరకు రావలసింది వివిధ స్థాయిలలో ఆగిపోయినటువంటిది రమారమి 80 కోట్ల 30 లక్షలు ఉన్నాయి. అధ్యక్షా, దీంట్లో రైతుల దగ్గర నుంచి రావలసింది 17 కోట్ల 50 లక్షలు ఉంది. రూరల్ ఎలక్ట్రికల్ కార్పొరేషన్ దగ్గర నుంచి ఒక 20 కోట్లు రావాలి. తరువాత ఆర్.ఇ.సి.సి. సొసైటీ ఇవి అన్నీ కూడ నష్టములో ఉండి వారు పే చేయలేని పరిస్థితి ఉంది. ఇలాగ బాకీలు రకరకాలుగా ఉన్నాయి. కాని బోర్డు వారు ఎప్పటికప్పుడు ఈ బాకీలను వసూలు చేసే దానికి ఎఫర్టు పెడుతున్నారు. ఇంకా అధికం అయినటువంటి ఎఫర్టు కూడ పెట్టమని మీ ద్వారా నేను కూడ చెబుతున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- ఎ.పి. కార్బైడు ఉంది. అది సుమారు 34 కోట్ల 76 లక్షల బకాయి ఉందని చెప్పారు. మరల కన్‌సెషనల్ టారిఫ్ అని వ్రాసినారు. అయితే ప్రభుత్వము ఎప్పుడైతే వారికి ఇండస్ట్రీ ఇచ్చిందో ఆ ఇచ్చినప్పుడు ఈ ఎలక్ట్రిసిటీకి కన్‌సెషన్ ఎందుకు ఇవ్వాలి, ఇది కలుపుకుని ఇస్తాము అని చెప్పడం జరిగింది. మరి కన్‌సెషన్ ఇచ్చింది కూడ కలుపుకుని ఈ 34 కోట్ల రూపాయలు అవుతుందా, మరి ఏ విధంగా అవుతుంది?

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, వారు బకాయి పడింది 34 కోట్ల 76 లక్షల 70 వేల రూపాయలు. ఎంతవరకు అయితే కన్‌సెషన్ ఇవ్వాలో, అంత మేరకు కన్‌సెషన్ రేటు

చొప్పున ఛార్జి వేశాము అంటున్నది. అది కాకుండా ఈవేళ ఆ ఇండస్ట్రీ కూడ సిక్ అయి పోయిన ఇండస్ట్రీలలో ఒకటి. అధ్యక్షా, అది రివైవు చేయాలి అంటే ఎలక్ట్రిసిటీ బోర్డు ప్రధానమైనటువంటి పాత్ర తీసుకుని రివైవు చేయడం సాధ్యమైన మాట కాదు. Though it is a power consuming unit, మనకున్నటువంటి ఫైనాన్షియల్ ఏజన్సీ కానివ్వండి, గవర్నమెంటు ఇండస్ట్రీస్ విభాగము కానివ్వండి, వీరిద్దరు కలసి ఏదైనా ఒక సిక్ యూనిట్‌ని రివైవు చేసే పాసిబిలిటీ ఏ మేరకు ఉంది అని పరిశీలన చేసినప్పుడు దానిలో ఒక భాగముగా ఎలక్ట్రిసిటీ బోర్డు పాత్ర కూడ వస్తుంది. ఎలక్ట్రిసిటీ బోర్డు ఈ సిక్ ఇండస్ట్రీస్ రివైవు చేసే సందర్భంలో ఇండివిడ్యువల్ కేస్ చూసి మిగిలినటువంటి ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ సలహాలు తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన కూడ తెలుసుకుని కన్‌సెషన్ ఇస్తుంది అని ఇంతకు ముందు కూడ చెప్పాను. అదే దీనికి కూడ వర్తిస్తుంది.

డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి:- మంత్రిగారు మరి 10 వేల రూపాయలకు పైబడి ఎవరైతే ఎ. పి. ఎస్. ఇ. బి. కి బకాయిలు ఉన్నారో వారు ఎవరు అని మేము అడిగాము. దానిమీద 330 కోట్ల రూపాయల వరకు బాకాయిలు ఉన్నాయని చెప్పారు. కాని ఎంత ఘోరము అంటే ప్రజాధనాన్ని పెట్టుబడిదారులకు స్వైఫనాట్ చేయడమే, అధ్యక్షా, దానికి అంతకంటే వేరే గత్యంతరం లేదు. ఇది అధికారులు కుమ్మక్కు అయి చేస్తున్న విషయం అని కూడ నేను మీ దృష్టికి తెస్తున్నాను. ఇప్పుడు ఈ 330 కోట్లు ఉంది చూడండి, నేను మంత్రిగారిని ప్రశ్నిస్తున్న విషయం ఏమిటంటే 1982-83వ సంవత్సరంలో గత ప్రభుత్వానికి ప్రభుత్వాన్ని హేండోవరు చేసేప్పటికి ఇటువంటి బకాయి ఎంత ఉన్నది? ఈ దినము 1989-90వ సంవత్సరంలో ఈ ప్రభుత్వం గత ప్రభుత్వం నుంచి హేండోవర్ చేసుకునేప్పుడు ఈ బకాయి ఎంత అంటే ఆరోజుకి గత ప్రభుత్వానికి ఇచ్చిన బకాయి ఎంత? ఈ రోజు హేండోవరు చేసుకునేప్పటికి ఉన్న బకాయి ఎంత? తరువాత పెద్ద బిల్లులు వచ్చిన వారు కొందరు వకీలు దగ్గరికి పోయారు అంటున్నారు, వారు ఏ ఇండస్ట్రీస్, ఏ పవర్ కన్‌స్యూమింగు ఇండస్ట్రీస్, అది ఎంత? వారి పేర్లను కూడ చెప్పాలి, పెద్ద బిల్లు వస్తూనే వకీలు దగ్గరికి వెళ్లి ఏదో ఒక విధంగా ఒక స్టే ఆర్డరు తెచ్చుకుని స్టే ఆర్డరు తెచ్చుకున్నాము కాబట్టి మా కనెక్షన్ కట్ చేయవద్దు అంటున్నారు, వారి పేర్లు ఏవి? లీగల్ డిపార్టుమెంటు ఉంది. ఎ. పి. ఎస్. ఇ. బి. కి. ఈ లీగల్ డిపార్టుమెంటు ఏమి చేస్తుంది? వారి మీద ఏమి చర్యలు తీసుకుంటున్నారు? కోర్టులలో పెండింగు ఉన్న కేసులు అన్నీ తీసి వేయడానికి, వీటికి వెంటనే విద్యుచ్ఛక్తి కూడ కలిగించకుండా డిస్‌కనెక్టు చేస్తారా? కోర్టులలో ఉండని వాటిని. ఇది ఘోరమైన సమస్య.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, మొదటి ప్రశ్న 1982-83 వరకు బకాయిలు ఎంత ఉన్నాయి? ఈ వేళటి బకాయిలు ఎంత అనేది నా దగ్గర రెడీగా సమాచారము లేదు. మొత్తం బకాయిలు 1-1-90 వరకు ఉన్నటువంటి బకాయిలు చెబుతూ మీ ముందు ఉంచాను. మరల వారు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పాలి అంటే మళ్లీ దీనికి ఒక పెద్ద ఎక్సర్‌సైజు చేయాలి, అది ఒకటి. రెండో మాట ఏమిటంటే దీనిలో ఎవరెవరు న్యాయవాదుల దగ్గరికి వెళ్లారు అంటే పెద్ద పెద్ద కంపెనీలను జనరలైజు చేశాను తప్ప స్పెసిఫిక్‌గా ఫలానా కన్స్యూమర్ పోయినట్లు మొత్తం ఇన్‌ఫర్మేషన్ నా దగ్గర ఉండి కాదు. నేను బోర్డు వారితో మాట్లాడినప్పుడు ఎందుకని ఇలా ఏళ్లతరబడి జరుగుతున్నాయి, ఏమిటి అని అంటే బోర్డు ఛైర్మన్ మెంబర్సు చెప్పినటువంటి వివరణలో అయ్యా మనం టారిఫ్ రివైజు చేసినది నోటీసు ఇస్తాము. ఇవ్వగానే వాళ్లు ఆ క్వాంటమ్ పెద్దగా ఉంది కాబట్టి కోర్టులో కొద్ది

ఖర్చు పెట్టినా కూడా మనం స్టే తెచ్చుకుంటే మంచిది అని ప్రయత్నం చేస్తున్నారు· కోర్టు డైరెక్షన్సు వల్ల నేను ఇందాక చెప్పినట్లుగా 197 కోట్ల రూపాయల వరకు రాబట్టుకోలేకపోతున్నాము అనే మాట వారు చెప్పారు· ఆ మాటతో నేను అంగీకరిస్తున్నాను· వారు కూడ చెప్పారు· ఇది కోర్టు వైపు డిఫెండు చేయవలసినటువంటి మన లీగల్ డిపార్టు మెంటు ఎక్స్‌పర్ట్సు వారు ఎఫెక్టివ్‌గా చేస్తున్నారా, లేదా అంటే ఇంకా ఎఫెక్టివ్‌గా కోర్టు కేసుని డిఫెండు చేసుకుని ఈ కేసులో రావలసినటువంటి డబ్బును రాబట్టే దానికి ప్రయత్నం చేయవలసిన అవసరం మాత్రం స్పష్టంగా ఉంది· నేను మరొకసారి ఈ సభకు హామీ ఇస్తున్నాను· నేను కోర్టు వారికి చెప్పి, నేను ఇదివరకే చెప్పాను, నా అభిప్రాయం, సభ అభిప్రాయం కూడ వారికి చెప్పి ఒక్కొక్క కేసు చూసి త్వరగా ఎక్స్‌పెడైట్ చేసే దానికి మార్గాలు అన్వేషింపుతాము అని కూడ నేను చెప్పాను·

శ్రీ కె· రఘుమారెడ్డి:– ఇది ఏమిటంటే దాదాపు ఎలక్ట్రిసిటీ బోర్డుకి సంబంధించినటువంటి 363 కోట్ల రూపాయలు బాకీ ఉన్నాయి· అందులో ఒక 7, 8 ఫరములు మాత్రమే 150 కోట్ల దాకా ఉన్నటువంటివి· వారు ఇచ్చిన స్టేటుమెంటులో ఉంది· మొత్తం వ్యవసాయదారుల నుండి సుమారు 17 కోట్లు మాత్రమే ఉంది; అన్నారు· నేను ఈ సభ దృష్టికి తెస్తున్నాను· వ్యవసాయదారులకు ఇచ్చినదాంట్లో మొత్తం 17 కోట్లు మాత్రమే బాకీలు ఉంటే పెద్ద పెద్ద ఇండస్ట్రియలిస్టు 363 కోట్లు ఉంది· వ్యవసాయానికి ప్రభుత్వం ఏ దృష్టితో ఆలోచిస్తున్నదో గాని నేను మనవిచేస్తున్నాను, వ్యవసాయదారులకు ఇచ్చింది ఒకనాడు కట్టకపోతే మూడోనాడు, వరి చేను ఎండిపోతున్నా ఇమ్మీడియట్‌గా కట్ చేసే అధికారం ఈ సిబ్బంది ఉపయోగిస్తుంది· అదే పెద్ద ఇండస్ట్రియలిస్టులు అయితే ఎన్నో వందల కోట్లు ఎక్కుములేట్ అయ్యేదాక ఎందుకు ఏక్షన్ తీసుకోలేదు, ఉన్న 363 కోట్లు వసూలు ఏవిధంగా చేస్తారు; వారు ఏమి చర్యతీసుకుంటారు. అనేది కాదు, ఇక ముందు ఇలా ఎక్కుములేట్ కాకుండా ఇండస్ట్రియలిస్టులకు ఇంత ఎక్కువ ఇవ్వకుండా వీరు సరి అయిన టైములో కట్టకపోతే ఏమి చర్యలుతీసుకోబోతున్నారు; ఆ చర్యలు చెప్పాలి· అదే విధంగా అదే సానుభూతితో రైతాంగాన్ని కూడ చూడాలి అని మంత్రిగారికి మనవిచేస్తున్నాను· మరి ఈ ప్రభుత్వం ఈ సంవత్సరం రైతాంగానికి ఎన్ని కనెక్షన్సు ఇస్తున్నారు? గత ప్రభుత్వం సంవత్సరానికి 75 వేల నుంచి లక్షవరకు····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అది వేరే ప్రశ్న·

శ్రీ కె· రఘుమారెడ్డి:– ఇది ఈ క్వశ్చనుకి సంబంధించిందే· 17 కోట్లు ఉన్నటువంటిది రైతాంగం బకాయి అంటే 70 శాతం ఉన్న రైతాంగంలో ఇంత నష్టము జరిగితే 5, 6 గురు కొరకు వందల కోట్లు నష్టము ఉంటే ఈ ప్రభుత్వము నిర్దుష్టముగా ఏమి చర్యలు తీసుకోబోతున్నది, దీనిమీద ప్రభుత్వము రైతాంగాన్ని ఆదుకోడానికి నీరు అంద చేయడంలో ఇక ముందు ఏమి చర్య తీసుకోబోతోంది వివరంగా తెలియచేస్తారా?

9·40 ఉ· శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, గౌరవనీయులైన సభ్యులకు తెలుసునని అనుకుంటాను· మన రాష్ట్రంలో రైతులకు 1982 నవంబరు నుంచి స్లాబ్ సిస్టమ్ అమలులో ఉన్నందువల్ల కరెంటు చార్జీల బకాయిలు 17 కోట్ల రూపాయల ఎర్రియర్స్ ఉన్నాయి· నార్మల్ టారిఫ్ ప్రకారంగా అంచనా వేస్తే మామూలుగా కన్నా కూడా యీ ఫిగర్ కంటె కూడా ఎక్కువగానే ఉంటుంది·

శ్రీ కె. విద్యాధరరావు:- నార్మల్ టారిఫ్‌ను కూడా వసూలు చేయలేకపోతున్నామని మంత్రిగారు బాధపడుతున్నారా?

శ్రీ కె. రోశయ్య:- ఆ బాధ ఉంటే సభ్యులకు ఉండాలి. వారు అడిగిన ప్రశ్నకు నేను సంతోషంగానే సమాధానం చెబుతున్నాను. కాలిక్యులేషన్స్‌లో కొంత తప్పుడు ఉండవచ్చును. అయినా యీ అంచనాల ప్రకారంగా బకాయిలను రాబట్టడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాము. ఉదాహరణకు 10 లక్షల రూపాయలు కన్‌జ్యూమర్స్ పే చేయాలి. బోర్డు అధికారులు దానిని వసూలు చేయడానికి ఉత్తర్వులు జారీచేసే లోపల కన్‌జ్యూమర్స్ కోర్టు ఉత్తర్వులు తీసుకొని వస్తున్నారు. గౌరవసభ్యులు అందరికీ కూడా యీ బకాయిల వసూలు గురించి ఆందోళన చెందుతున్నారు కాబట్టి మేజర్ యూనిట్స్ 7, 8 యూనిట్స్ వారిని పిలిచి యిక్కడ ప్రతిపక్ష నాయకులు అందరూ కూడా నెగోసియేషన్స్ చేసి ఒక అంగీకారానికి వస్తే నాకేమీ అభ్యంతరంలేదు. అది ఒక పద్ధతి. ఆ పద్ధతి ప్రకారం మనం యీ లిటిగేషన్స్‌ను ఎవాయిడ్ చేయవచ్చును. అంతే కాకుండా కొంత డబ్బును కూడా మనం రాబట్టవచ్చును.

శ్రీ కె. రఘుమారెడ్డి:- ఈ విధంగా కరెంటు ఎరియర్స్ ఎక్యుములేషన్ కాకుండా యీ ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నది. రైతుల విషయంలో మీరు ఏమి చర్యలు తీసుకోబోతున్నారు?

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, సభ్యులు అడిగినది సపరేట్ ప్రశ్న. ఈ సంవత్సరం రైతులకు యిచ్చే రాయితీలు విషయం అది. కాని యిపుడు యీ బకాయీలు రాబట్టడం విషయంలో సాధ్యమైనంతవరకూ ఎలక్ట్రిసిటీ బోర్డువారు లీగల్‌గా ఏమీ లేకున్నా లేకుండా జాగ్రత్తపడుతున్నారు. అయినా కన్‌జ్యూమర్స్ కోర్టుకు వెడుతున్నారు. ఈ ప్రజా స్వామ్యంలో కోర్టులకు వెళ్ళేవారిని మనము వారించలేము.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, మంత్రిగారు చేదుమాత్రకు చాలా చక్కని పంచదార పూసి సమాధానం చెబుతున్నారు. అధ్యక్షా, నేను అడిగేది ఏమిటంటే వారు చెప్పిన జవాబులోనే 20 లక్షల రూపాయలపైన ఉన్నాయని 67 మంది యిందులో ఉన్నారని లిస్టు యిచ్చారు. 180 కోట్ల రూపాయలు రైతుల వద్ద నుంచి బకాయీలు రావాలని చెప్పారు. రైతుల విషయంలో అయితే గోళ్ళు ఊడగొట్టి వారివద్ద నుంచి రాబట్టిన విషయం యిదే సభలో ప్రస్తావనకు వచ్చింది. 1500 మంది రైతులు ఆ విధంగా బాధలు అనుభవించారు. ఏ ప్రభుత్వం వచ్చినా రైతులకు చేసినది ఏముంది గర్వంగా చెప్పుకోవడానికి, వారి మాడులు పగలగొట్టి అన్ని బకాయిలు వసూలు చేస్తున్నారు. కాని పెద్ద పెద్ద ఇండస్ట్రియలిస్టులకు రాయితీలు కల్పిస్తున్నారు. ఇపుడు వారితో నెగోషియేషన్స్ చేసి దాని ద్వారా మంత్రిగారు డబ్బు వసూలు చేస్తామంటున్నారు. ఇపుడు చట్టం యిక్కడ ఉన్నా అధికారులు లాలూచీ లేకుండా యీ విధంగా కన్‌జ్యూమర్స్ నుంచి బకాయిలు యింతవరకూ పేరుకుపోవు. ఇపుడు యీ లెకూనాను గ్రహించి కొత్తగా ఏమైనా యీ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం వారితో సంప్రదించి కొత్తగా చట్టం తీసుకురావాలి. ఎందుకంటే అధికారుల పాత్ర లేకుండా ఇన్ని కోట్ల రూపాయలు బకాయిలు పడవు. ఇపుడు మంత్రిగారు చెప్పిన ప్రకారం 367 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయి అంటే కడుపు మండిపోతున్నది. ఇపుడు యీ బకాయిలు వసూలు చేయడానికి దోషులైన పారిశ్రామికవేత్తలను కఠినంగా శిక్షించడానికి యిపుడు ఉన్న చట్టాన్ని సవరణ చేస్తారా?

శ్రీ కె. రోశయ్య:- పారిశ్రామికవేత్తల పట్ల యీ ప్రభుత్వానికి మోజుగాని, ప్రేమ గాని ఏమీ లేదు. కోర్టులలో స్టే ఉత్తర్వులు ఉన్నపుడు యీ ప్రభుత్వం ఏమీ చేయడానికి వీలులేకపోతున్నది. గౌరవనీయులైన సభ్యుల వద్ద సమాచారం ఏమైనా యీ విధంగా ప్రభుత్వ అధికారులు లాలూచీపడి యీ బకాయిలు వసూలు చేయకుండా ఉన్నారనేది ఉంటే వారు నాకు అందజేస్తే అందుకు బాధ్యులైన ఆఫీసర్ల మీద చర్యలు తీసుకోవడానికి యీ ప్రభుత్వం ఏమీ వెనుకాడదు. కాని అధ్యక్షా, సభ్యులు యిపుడు ఉన్న చట్టాన్ని సవరణ చేయాలని అంటున్నారు కాబట్టి నేను ఆ విషయం పరిశీలన చేస్తాను. మన చట్టాలలో ఉన్న లెకూనాలను సవరణచేస్తూ ఎమెండుమెంట్సు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, యిపుడు 180 కోట్ల రూపాయలు ప్రభుత్వం వారు వసూలు చేయడానికి కోర్టు నుంచి ఏమీ స్టే ఆర్డర్సు లేవు. ఇపుడు యీ కన్జ్యూమర్స్ నెగోషియేషన్సుకు రావాలన్నా యీ ప్రభుత్వం వారిమీద కఠిన చర్యలు తీసుకోవాలి. అపుడే వారు నెగోషియేషన్సుకు వస్తారు. తరువాత ఆర్థికమంత్రిగారి సమాధానంలో గవర్నమెంటు డిపార్టుమెంట్సు నుంచి 13 కోట్ల రూపాయలు బకాయిలు రావాలని అన్నారు. ఆర్థికమంత్రిగా ఆయన ఆ డిపార్టుమెంటులకు డబ్బు యిస్తే యీ సమస్య కొంతవరకు పరిష్కారం అవుతుంది కదా? ఆ విధంగా ఆ డిపార్టుమెంటులకు డబ్బు యిస్తారా?

శ్రీ కె. రోశయ్య:- నేను ఆర్థికమంత్రిగా చెప్పవలసి వస్తే యిక్కడ చిక్కు ఏమిటంటే ప్రభుత్వం యొక్క ఆర్థిక స్థోమతు చూసుకోవాలి. ఇక్కడ 13 కోట్ల 90 లక్షల రూపాయలు గవర్నమెంటు డిపార్టుమెంట్సు నుంచి బకాయిలు ఉన్నాయి. ఆ డబ్బును డిపార్టుమెంటుల వారికి యిచ్చే విధంగా బడ్జెటు కేటాయింపులు చేసుకోవలసిందిగా సంతో యివ్వడం జరిగింది. డిపార్టుమెంటుల వారికి డబ్బు సహాయం చేయడానికి చూస్తున్నాము. రెండవది సప్లయి ఆపుచేయడం విషయంలో ఇండివిడ్యువల్ కేసెస్‌ను చూడాలి. మునిసిపాలిటీలవారు లక్షల రూపాయలు కరెంటు ఛార్జీల క్రింద బకాయిలు పడినా అక్కడ కరెంటు సప్లయి ఆపుచేస్తే డ్రింకింగు వాటర్ సప్లయి ప్రాబ్లమ్ వస్తుంది. ప్రజలు చాలా యిబ్బందులు పడతారు. అందువల్ల నేను గౌరవనీయులైన సభ్యులకు హామీ యిస్తున్నాను ఇండస్ట్రీస్ విషయంలోగాని, ఇండివిడ్యువల్స్ కన్జ్యూమర్సుగాని, ఎవరుగాని నిబంధనలను ఉల్లంఘించి ప్రవర్తిస్తే వారిని బోర్డు వారు శిక్షించడంలో వెనుకాడరని మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఇప్పటికే దాదాపు పెద్ద మొత్తం డబ్బు బకాయిలు రూపంలో పేరుకుపోయి మన బడ్జెటుకు లోటు వస్తున్నది. ఇపుడు మంత్రిగారు యీ ఇండస్ట్రియలిస్టులతో నెగోషియేషన్స్ యిక్కడ లీడర్సు చేయాలంటున్నారు. ఇపుడు ప్రభుత్వానికి యీ విషయంలో అనేక అధికారాలు ఉన్నాయి. అధికారాలు ఉండి కూడా ఆ డబ్బు రాబట్టలేకపోతున్నారు అంటే యీ ప్రభుత్వం ఎంత నిస్సహాయ స్థితిలో ఉన్నది తెలుస్తున్నది. ఈ పారిశ్రామికవేత్తలు, వ్యాపారస్థులు పప్పులో ఉప్పు కలిపి, పాలల్లో నీళ్లు కలిపి వారు చేసే పనులు వారు చేస్తారు. కాబట్టి యీ ప్రభుత్వం దోషులైన వారికి డిటరెంటు పనిష్మెంటు యివ్వాలి. ఏమైనా లోపాలు చట్టాలలో ఉంటే వాటికి ఎమెండు మెంట్సు తీసుకువచ్చి చట్టాలను అమలుచేయడానికి చూడాలి. ఇపుడు ఉన్న పరిస్థితులలో యీ పాత చట్టంతో యీ బకాయిలు వసూలు చేయలేకపోతున్నారు. కాబట్టి కొత్తగా పెద్దైన చట్టాన్ని తీసుకురావడానికి మంత్రిగారు పూనుకుంటారా?

శ్రీ కె. రోశయ్య:- పెద్దగా బకాయిలు ఉన్న కేసులు దాదాపు 10 ఉంటాయి. నేను మనవిచేసేది ఏమిటంటే ఒక వైపున కోర్టులో లిటిగేషన్స్ ఉండి కేసు పెండింగులో ఉన్నప్పుడు ప్రభుత్వమునకు నెగోషియేషన్స్‌కు పిలిచి వారితో సెటిల్ చేసుకోవడం అనే పద్ధతికి నేను సిద్ధంగా లేను. గౌరవనీయులైన ప్రతిపక్షనాయకులు వారు తయారయితే యీ పారిశ్రామికవేత్తలను వారు కూర్చోపెట్టుకొని నెగోషియేషన్స్ చేయవలసిందే తప్ప ప్రభుత్వం ముందుకు రావడంలో యిబ్బంది ఉంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇపుడు కొత్త చట్టాన్ని తీసుకువస్తారా అని సభ్యులు అడుగుతున్నారు.

శ్రీ కె. రోశయ్య:- అది కూడా పరిశీలన చేస్తాము.

శ్రీ పి. వెంకటరావు:- అధ్యక్షా, ఈ బోర్డులో ఉన్నటువంటి కన్‌స్యూమర్స్‌కి సంబంధించినటువంటి అగ్రిమెంట్ తీసుకున్నప్పుడు చూస్తే ఒక్క క్లాజ్ కూడా కన్‌జ్యూమర్‌కి ఉ అనుకూలంగా లేదు. ఇది ఎప్పుడో బ్రిటిష్ కాలములో చట్టం చేసిన పరిస్థితి. కాని ఇక్కడ ఈ పెద్ద పెద్ద ఇండస్ట్రీస్‌కి సంబంధించినది చూస్తే ఇంత బకాయిలు ఎలా పడుతున్నాయి అనేది ఉంది. సరిగ్గా ఒక మంత్ దాటిన తరువాత డెఫినెట్‌గా అది బోర్డు బాధ్యతే అయి ఉండాలి. మొట్టమొదటి నెలలో బాకీ పడితే అది బోర్డు బాధ్యత కాదు. అది కన్‌జ్యూమరే తప్పు చేశాడు కట్టలేక అని బయట అనుకుంటాము. కాని ఇక్కడ కాన్‌సికూ్యటివ్ మంత్స్ బాకీలు ఉన్న పరిస్థితి ఉంది. అటువంటప్పుడు బోర్డు ఎట్లా పవర్ సప్లయి చేసింది? అందువల్ల కోర్టుకి వెళ్ళడానికి అవకాశం వచ్చింది అసలు. అక్కడ ఉండే లాయర్స్ కన్నయివెన్స్ ఉంది. ఇందులో బోర్డు కన్నయివెన్స్ ఉంది. ఇక్కడ ఈరోజు మంత్రిగారి చాటున బోర్డు దాక్కోడానికి ప్రయత్నం చేస్తోంది తప్ప ఈ రూ. 300 కోట్ల ఈరోజున చీకటితో అలమటిస్తున్న ఆంధ్రదేశానికి ఈ దుర్గతికి కారణం ఈ బోర్డు అనేది. ఆ బోర్డులో ఉన్న వారిని ముందు పుల్ అప్ చేయవలసిన అవసరం ఉంది. ఈ రూ. 300 కోట్ల బాకీకి కారణం డెఫినెట్‌గా ఆ బోర్డులో ఉన్న వారే బాధ్యత వహించవలసి ఉంటుంది. గత మూడు నాలుగు సంవత్సరాలుగా. దానికి మీరు పుల్ అప్ చేయకుండా మనము అపోజిషన్ పార్టీలతో, మరొకరితో సమావేశాలు చేస్తే ఇది అయ్యేటటువంటిది కాదు. మీరు కావాలంటే ఆర్డినెన్స్ తీసుకురండి, మరొకటి తీసుకురండి. ఈవేళ ఈ విషయం పేపర్స్‌లో వస్తే ప్రజలు ఈ బోర్డు గురించి ఏమనుకుంటారో తిరిగి ఆలోచించండి. మీరు ఏదైనా ఆర్డినెన్స్ ద్వారా కాని, చట్టం ద్వారా కాని తెండి. మీరు బోర్డులో ఉన్న అధికారులను అలాగే లాయర్స్‌ను పుల్ అప్ చేసి ఈ వ్యవహారం పరిష్కారం చేయకపోతే ఈ రూ. 300 కోట్ల బకాయిలతో గవర్నమెంట్ నడపడం కష్టమవుతుంది.

శ్రీ కె. రోశయ్య:- బోర్డు తరఫున అప్పియర్ అవుతున్న లాయర్స్‌ను పుల్ అప్ చేయవలసిన అవసరం ఉంది; కొంత వాజన్ అప్ చేయాలనేటటువంటి మాటతో నేను కూడా ఏకీభవిస్తున్నాను. Government will advise the Board accordingly. బ్లాంకెట్‌గా బోర్డు మెంబర్స్, అధికారులు అందరు దీనికి బాధ్యులని అనేది సరయినది కాదు. ఇండివిడ్యుయల్‌గా ఎవరయినా కన్నయివెన్స్ చేస్తూ ఉంటే we will not hesitate or we will not be slow in taking drastic action against such people.

శ్రీ సి. నర్సిరెడ్డి:- ఇప్పుడు మంత్రిగారు అందించిన పత్రికను చూస్తే హిందుస్థాన్ జింక్ లిమిటెడ్, వైజాగ్ వారు రూ. 25 కోట్లు వైబడి బాకీ పడ్డారు. అదేవిధంగా ఎ.పి. కార్బయిడ్స్ వారు రూ. 34 కోట్లు బాకీపడి ఉన్నారు. ఇన్ని కోట్లు బకాయిలు ఉంటే చూస్తూ కూర్చున్నారు. ఎప్పటికప్పుడు డిస్‌కనక్షన్‌కి ఏమీ ఆలోచించలేదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆ అస్పెక్టు ఆల్‌రెడీ వచ్చింది. వారు అడిగారు, మినిస్టర్ గారు చెప్పారు.

శ్రీ సి. నర్సిరెడ్డి:- నేను అడిగేది ఏమిటంటే ఈ విధంగా ఎలా చేయడం వల్ల పేరుకుపోవడానికి కారణమయింది. అది ఎంక్వయిరీ చేసి ఎలా చేసిన వారిపైన ఏక్షన్ తీసుకుంటారా అని అడుగుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:- ఉదాహరణకు హిందుస్థాన్ జింక్, వైజాగ్ ఉంటే 1980 జూలై నుంచి 1989 డిశంబరు వరకు ఉన్నటువంటి బకాయిలు ఇచ్చాము. ఒకసారి టారిఫ్ రివైజ్ చేయగానే వారు కోర్టుకి వెళ్లి స్టే తెచ్చుకుని గతములో పే చేయవలసినటువంటి ఏరియర్స్‌కి స్టే తెచ్చుకోవడమే కాకుండా సబ్‌సీక్వెంట్‌గా కోర్టు ఆర్డర్ అలాగే కంటిన్యూ అవుతోంది. అందువల్ల చిక్కుల్లో ఉన్నాము. కొన్ని కేసెస్‌లో అయితే పాతవి అలాగే పెట్టి కొత్త పరేడ్‌లో, అంటే ప్రాస్పెక్టివ్‌గా కలక్టు చేసుకొనే దానికి కూడా అనుమతి ఇవ్వమని అడగడం జరుగుతోంది. అయినప్పటికి ఏది చేసినా .కోర్టు డైరక్షన్ లేకపోతే ఇంటీరిమ్ ఆర్డర్స్‌కు లోబడి చేయవలసిన ఇబ్బంది కలుగుతోంది. రెండవది, ఎ.పి. కార్బయిడ్స్ - ఇది సిక్ ఇండస్ట్రీ. దాని నుంచి డబ్బు రాబట్టడానికి మార్గాలు ప్రత్యక్షంగా కనపడవు. ఆ రకంగా ఒక్కొక్క కేసులో ఒక్కో రకంగా ఉన్నాయి. ఏమైనా సభ ఆందోళన కూడా బోర్డుకి తెలియపరచి బోర్డు తరఫున అప్పియర్ అవుతున్న లీగల్ పీపుల్ ఎవరైతే ఉన్నారో వారిని కొంచెము వాకెన్ అప్ చేయండి, బి కేర్‌ఫుల్, లీనియంట్‌గా ఉండకూడదనే మాట స్పష్టముగా చెపుతాను.

శ్రీ సిహెచ్. జయరాంబాబు:- మంత్రిగారు తమ సమాధానములో బకాయిలు ఉన్న ఇండస్ట్రీస్ మీద ఏమైనా కఠినమైన చర్యలు తీసుకొనే దానికి ముఖ్యంగా సి.పి.ఐ. సభ్యులు వారు ఒక సమస్యను లేవనెత్తారు. బకాయిలు ఉన్న పీరెడ్‌లో డిస్‌కనక్టు చేయమంటున్నారు. గుంటూరు భజరంగ్ జూట్ మిల్లు ఉంది. వారు రూ. 10 లక్షలు, రూ. 15 లక్షలు బాకీ ఉన్నారు. నేను, ఇతర పార్టీల వారు చాలాసార్లు మంత్రిగారికి రిప్రజెంట్ చేసి ఇన్‌స్టాల్‌మెంట్స్ అడుగుతున్నాము. అక్కడ పవర్ డిస్‌కనక్టు చేస్తే కార్మికులు రోడ్డు మీద పడతారు. ఒక ఫ్యాక్టరీకి యజమానులు ఒకరిద్దరు ఉండవచ్చు కాని వేలాది మంది కార్మికులు ఉంటున్నారు. వారు అన్యాయం అయిపోతారు. ఈ ఎక్యుమలేషన్ ఎట్లా వచ్చింది అంటే పవర్ కన్‌జమ్షన్ కాదు. మినిమమ్ గారంటీ తీసుకుంటుంది ఫాక్టరీల నుంచి. దానివల్ల కోట్లు రూపాయలు పెరిగాయి ఫ్యాక్టరీస్ వారు వాడకున్నా. మంత్రిగారు ఇప్పుడు ఏదైనా కఠినమైన నిర్ణయం తీసుకుంటే కార్మికులు రోడ్డున పడతారు. ఆ విషయం కూడా ఆలోచించి చేయమని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:- ఇండివిడ్యుయల్ కేసెస్‌ను చూచినప్పుడు మాత్రమే బోర్డు వారు ఒక నిర్ణయానికి రావడానికి వీలుంటుంది. వారు చెప్పినది ఒకటి. అలాగే నెల్లిమర్ల జూట్

ఫ్యాక్టరీ సిక్ ఇండస్ట్రీగా తయారవుతూ ఉంటే దానిని కంటిన్యూ చేయడానికి కావలసి వచ్చినప్పుడు కొంచెం కాలం ఇన్‌స్టాల్‌మెంట్ ఇచ్చి ఏదో చేయడం జరుగుతుంది. అందువల్ల బ్లాంకెట్‌గా అందరికి డిస్‌కనక్టు చేయడం కాని, లేకపోతే అందరికి ఇన్‌స్టాల్ మెంట్స్ ఇవ్వడం కాని కాదు. ఆ ఇండస్ట్రీ కేసు చూసి అసలు ఎంతమంది అనెంప్లాయ్డ్ అయ్యే ప్రమాదం ఉంది, బకాయి ఎంత, వారి ధోరణి ఏమిటనేదిచూసి The Board will take a decision.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి (కర్నూలు):- అధ్యక్షా, .....

Mr. Deputy Speaker:- We have spent more than half-an-hour on this.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఇప్పుడు క్వశ్చన్ అవర్ 9-30 వరకే. Already we have come to 10° Clock. We have got a lot of other business to go on.

## డోర్నకల్ నియోజకవర్గంలో 132 కె.వి. సబ్ స్టేషను

236-

*1140- శ్రీ డి. రెడ్యానాయక్ (డోర్నకల్):- ఆర్థిక, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) వరంగల్ జిల్లా, డోర్నకల్ నియోజకవర్గంలో లో ఓల్టేజి వలన మోటార్లు కాలిపోవుటను నివారించుటకు ఒక 132 కె.వి. సబ్‌స్టేషనును నిర్మించుటకు ఏదేని ప్రతిపాదన కలదా;

(ఆ) అయినచో, సదరు పని ఎప్పుడు ప్రారంభించబడును?

శ్రీ కె. రోశయ్య:- (అ) వరంగల్లు జిల్లా, డోర్నకల్ అసెంబ్లీ నియోజక వర్గం అయ్యగారిపల్లెలో రెండు 16 ఎం.వి.ఎ. 132/33 కె.వి. ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యంతో 132/33 కె.వి. సబ్ స్టేషనును నిర్మించాలనే ప్రతిపాదన వుంది. ఈ సబ్ స్టేషను పని చేయడం ప్రారంభమైతే ఆ ప్రాంతంలో ఓల్టేజి హెచ్చు తగ్గుల స్థితి మెరుగవుతుంది.

(ఆ) లైను వేయడానికి సర్వే పనులు, భూసేకరణ ప్రతిపాదనలు చేపడుతున్నారు. ఈ పనిని 1990-91లో చేపట్టడం జరుగుతుంది.

శ్రీ డి. రెడ్యానాయక్:- డోర్నకల్ నియోజకవర్గములో మొత్తం 18,629 సర్వీసులు ఉన్నాయి. అందులో అగ్రికల్చరల్ సర్వీసెస్ 8590. మిగతావి డొమెస్టిక్ సర్వీసెస్. ఇండస్ట్రియల్ సర్వీసెస్ ఉన్నాయి. అదేవిధంగా ఇంకొక 10 వేల 'సి' ఫారమ్స్ పెండింగులో ఉన్నాయి. గత ప్రభుత్వ హయాములో ఈ నియోజకవర్గానికి చాలా అన్యాయం జరిగింది. అదేవిధంగా మహబూబాబాద్ నియోజకవర్గానికి కూడా అన్యాయం జరిగింది. లో వోల్టేజ్ వలన వందల మోటార్స్ కాలిపోవడం నిత్యం జరుగుతూ ఉంది.

అందుకోసం గౌరవ మంత్రిగారు ఆరు నెలల కాలములో 132/33 కె.వి. ట్రాన్స్‌ఫార్మర్ పూర్తి చేస్తారా? అదేవిధంగా సర్వీసుల సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. కాబట్టి 33/11 కె.వి. సబ్ స్టేషన్ ఆవశ్యకత కూడా ఉంది. కాబట్టి మరిపెడ మండలములో ఎల్లంపేట గ్రామములో ఇంకొక 33/11 కె.వి. సబ్‌స్టేషన్ చేపడతారా?

శ్రీ కె. రోశయ్య:- ఇవి అన్నీ కూడా దృష్టిలో పెట్టుకొనే ఫీజిబిలిటీ రిపోర్ట్సు కాల్‌ఫర్ చేయడం జరిగింది. అక్కడ అవసరం అనే మాట గుర్తించడం జరిగింది. బోర్డుకు ఉన్నటువంటి ఆర్థికపరమైన ఇబ్బందులు - ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని సాధ్యమైనంత త్వరలో దీని కన్‌స్ట్రక్షన్ టేకప్ చేయడం జరుగుతుంది.

## నీటిపన్ను వసూలు

237-

*935- సర్వశ్రీ టి. రాజేశ్వరరావు (వర్ధన్నపేట), టి. జీవన్‌రెడ్డి, యం. నర్సయ్య (మైదారం), ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి (ఆలంపూర్), బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్), సిహెచ్. విద్యాసాగరరావు, వి. జయపాల్ (పరకాల), కె. సుబ్బరాయుడు (నరసాపురం), డి. శివరామరాజు (అత్తిలి), పి. కనకసుందరరావు (తాడేపల్లిగూడెం):- రెవెన్యూ శాఖా మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1988 సంవత్సరం చట్టంపై ఉన్నత న్యాయస్థానమువారు ఇచ్చిన తాత్కాలిక ఉత్తరువుల తర్వాత ఏ రేటుపై నీటిపన్నులు వసూలు చేస్తున్నారు;

(ఆ) 1988 చట్టము ప్రకారము రైతుల నుండి రావలసిన నీటిపన్ను బకాయిలు ఎంత మరియు సదరు పన్నును ఏవిధంగా వసూలు చేయాలని తలంచారు;

(ఇ) నీటి సరఫరా చేయని భూములకు, చిన్న చిన్న చెరువులు, కుంటల క్రింది భూములకు కూడా నీటిపన్నును వసూలు చేస్తున్న విషయం వాస్తవమేనా? అయినచో, దానికిగల కారణాలేమి?

రెవెన్యూ శాఖ మంత్రి (శ్రీ డి.కె. సమరసింహారెడ్డి):- (అ) ఈ ప్రశ్న 1988లో 11వ నీటిపన్ను చట్టం క్రింద విధించిన నీటిపన్ను రేట్లకు సంబంధించినదని భావిస్తూ 1986లో డబ్ల్యు.పి.ఎం.పి. నెంబర్లు 9284, 10139లలో 21-6-1989 తేదీగల తమ తాత్కాలిక ఉత్తరువులో హైకోర్టు ఆదేశం ప్రకారం, 1988లో 11వ చట్టం ప్రకారం నీటిపన్నును లేదా 1986లో 12వ చట్టంతోపాటు 18-3-1986 తేదీగల ఎం.ఎస్.నెం.316 జి.ఓ. ప్రకారం నీటి రేటును లేదా భూమి శిస్తును వీటిలో ఏది తక్కువైతే ఆ ప్రకారంగా వసూలు చేయడానికి ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది.

(ఆ) రూ. 124.57 కోట్ల మొత్తాన్ని బకాయిలు చెల్లించవలసి ఉంది. ఈ మొత్తంలో మాగాణి పన్ను, నీటి రేటు, నీటి రేటు జరిమానాలు, సెస్సులు మున్నగునవి చేరి వున్నాయి. బకాయిలను, భూమిశిస్తు వసూలుచేసే పద్ధతిలో వసూలు చేయడమవుతున్నది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, రైతులను పీడిస్తున్న ఈ నీటితీరువా గురించి హాఫెన్ అవర్ డిస్కషన్‌కు అనుమతించండి లేదా పోస్ట్‌పోన్ అయినా చేయండి. ఉ.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, మీరు పోస్ట్‌పోన్ చేస్తామంటే నాకు అభ్యంతరంలేదు. లేదా డిమాండ్స్‌పై చర్చ సందర్భంలో దీనిగురించి వివరంగా చెప్పమన్నా చెపుతాను. Even now, I am ready with the necessary information.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- పోస్ట్‌పోన్ చేస్తే మళ్లీ పోస్ట్ కాదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అందుకే ఒక సప్లిమెంటరీకి అవకాశం ఇవ్వండి. మంత్రిగారు సెలవిచ్చినట్లు ఆక్టు నెం. 11 గాని, 12 గాని, లేక జి.ఓ.నెం.316 గాని - ఈ మూడింటిలో దేని ప్రకారం తక్కువ వుంటే అలా వసూలుచేయమని మెమో ఇచ్చామని అంటున్నారు. ల్యాండ్ రెవెన్యూ కమీషనర్ నటరాజన్‌గారు జిల్లాలవారీగా కరపత్రాలు పంచి వున్నారు. దానిలో స్పష్టంగా ఏమి చెప్పారంటే నీటితీరువా వసూలు చేయడానికి కేటగిరీ 1, కేటగిరీ 2 క్రింద ఇంకా భూమిని స్థిరీకరించలేదు. అంతే కాకుండా నీటి తీరువా నిబంధనల లోని సెక్షన్స్ 1 టు 9 ప్రకారం ఏ భూమి కేటగిరీ 1 క్రిందికి వస్తుంది లేదా 2 క్రిందికి వస్తుందని రైతుకు తెలియజేయాలి, ఈ విషయాన్ని తెలుపుతూ గ్రామ చావిడిలో ఒక నోటీసు అంటించాలి. ఆ విధంగా చేయలేదు, డిమాండ్ నోటీసు కూడా ఇవ్వలేదు. రైతులు ఏ సోర్స్ క్రింద నీరు పారించుకొంటున్నారో ఆ వివరాలు వారు తయారుచేయలేదు కాబట్టి 1975 రేట్ల ప్రకారమే నీటి తీరువా కట్టాలి. As per the leaflet distributed by the Commissioner for Revenue, కాని మంత్రిగారేమో హై కోర్టు చెప్పింది కాబట్టి నీటి తీరువాను వసూలు చేస్తున్నామంటున్నారు. నేను మనవిచేసేది అది చట్టబద్ధం కాదు. అక్కడ డిమాండ్ నోటీసులు ఇచ్చే పరిస్థితి లేదు, యంత్రాంగం లేదు, సర్వే సెటిల్‌మెంట్‌కోసం మీరు స్టాఫ్‌ను కూడా నియమించలేదు. కాబట్టి ఈ ఇష్యూను కాంప్లికేట్ చేయకుండా 1975 రేట్ల ప్రకారమే బకాయీలు వసూలు చేయండి, పెరిగిన నీటి తీరువాను ఆపుచేయాలని మనవిచేస్తున్నాను.

Sri D.K. Samarasimha Reddy:- Sir, should I take this as the only supplementary on this question? Anyway, I will answer for the querry raised by the Hon'ble Member. ఇక్కడ మూడు చట్టాలు ఉన్నాయి. ఒకటేమో 1975 చట్టం, ఇంకొకటి 1986, మరొకటి 1988. ఆక్ట్ 12 ఆఫ్ 1986 అండ్ ఆక్ట్ 11 ఆఫ్ 1988 - ఈ రెండింటికీ మధ్య ఉన్న వ్యత్యాసం ఏదైతే ఉందో- This has cropped up into four Writ Petitions which are pending in the High Court. ఈ నాలుగు రిట్ పిటిషన్స్‌లో కూడా There is a positive direction.....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మీకు హైకోర్టు ఆర్డరు ప్రకారం అధికారం ఉంది అంటున్నారు.

Sri D.K. Samarasimha Reddy:- Sir, if he hears me, I think all his doubts will be cleared.

Sri Ch. Vidyasagara Rao:- Sir, the Hon'ble Minister for Revenue wants to divert the attention of the House. He wants to take advantage of the Writ Petitions pending before the High Court and the High Court decisions. Sir, we are agreeing that there is a High Court decision and the Government is entitled to collect the revenue. దానిలోకి మేము పోవడంలేదు. ప్రభుత్వం హైకోర్టు విషయం వర్ణించకుండా మాకు అధికారం ఉంది వసూలు చేయడానికి అనవచ్చు. కాని మీకు స్టాఫ్ లేదు. ఇక కేటగిరీ 1, 2ల క్రింద భూములు స్థిరీకరింపబడలేదు. తరువాత రైతులకు డిమాండ్ నోటీసులు కూడా ఇవ్వలేదని మీ కమీషనర్‌గారే ఒప్పుకొన్నారు. వారే కరపత్రాలు జిల్లాలవారీగా పంపించారు. కరీంనగర్ జిల్లా ప్రజా పరిషత్ మీటింగులో కలెక్టరుకు ఈ విషయం చెపితే ఆయన కరపత్రాలు చూశారు. కేటగిరీ 1, 2ల క్రింద భూములను స్థిరీకరించలేదు. మేము డిమాండ్ నోటీసు ఇచ్చే ప్రసక్తి లేదు కాబట్టి 1975వ సంవత్సరపు రేట్ల ప్రకారమే వసూలు చేయమని కలెక్టరుగారు చెప్పారు. అన్ని జిల్లాలకు కూడా అదే వర్తిస్తుంది. ఇప్పుడు డిమాండ్ నోటీసు ఇచ్చే వ్యవస్థ లేదు కాబట్టి పాత రేటులోనే వసూలు చేయడానికి ఆదేశాలు ఇస్తారా?

Sri D.K. Samarasimha Reddy:- Sir, on the face of a positive direction from the High Court, we are bound to implement the orders of the High Court. గౌరవసభ్యులతో నా మనవి ఒక్కటే. వారు ఏదైతే అభిప్రాయం వ్యక్తపరిచారో – ఈ రెండు ఎనాక్ట్‌మెంట్ల మధ్య ఏదైతే కన్‌ఫ్యూజన్ ఉందో – దాని విషయంలో నేను పరిపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. కాని ఇంప్లిమెంటేషన్ యాస్పెక్ట్‌లో మాకు కొన్ని ప్రాబ్లమ్స్ వచ్చాయి. 1975 చట్టంలో వున్న దానిని 100 శాతం పెంచుతూ 1986లో ఒక చట్టాన్ని తెచ్చారు, 1986లో వున్న చట్టం ప్రకారం వున్న దానిని మళ్లీ 100 శాతానికి పెంచుతూ 1988లో ఒక చట్టం చేశారు. 1986, 1988లలో తెచ్చిన చట్టాలలో కొన్నింటిలో తగ్గుదల, కొన్నింటిలో హెచ్చుదల కనపడితే కేటగిరీ 1, 2 క్రిందికి తెచ్చిన విషయం గౌరవ సభ్యులకు తెలుసు. ఈ రెండింటి మధ్య వున్న వ్యత్యాసాన్ని సబ్జెక్ట్ మాటర్‌గా ఛాలెంజ్ చేసినప్పుడు మేము చెప్పింది ఏమిటంటే, హైకోర్టు ఆర్డరును కూడా దృష్టిలో పెట్టుకొని చేయాలి. కాని వాటన్నింటినీ ప్రక్కకు పెట్టి 1975 రేట్ల ప్రకారం నీటి తీరువా వసూలు చేయమంటే ఇబ్బందికరమైన పరిస్థితి. అందువల్ల నేను గౌరవ ప్రతిపక్ష నాయకులు చాలా మందితో మనవిచేశాను. కొన్ని సబ్జెక్ట్స్ మీద వారితో డిస్కస్ చేస్తానని మనవిచేస్తున్నాను. ఆ సందర్భంలో నీటి తీరువాకు సంబంధించిన మూడు చట్టాలను కూడా మేళవించి కాంప్రిహెన్సివ్‌గా ఒక లెజిస్లేషన్ తేవాలని మేము భావిస్తున్నాం. అది వారి ముందు పెడతాను. During the course of my discussions with other floor leaders డిస్కస్‌చేసి నిర్ణయం తీసుకుంటాము అప్పటివరకు ఈ బాకాయీ ఏదైతే ఉందో, We have given a positive direction also to the revenue administration that they should not harass the small and marginal farmers. స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్‌ను వదలివేసి బకాయీ పడిన పెద్ద పెద్ద కామందుల నుంచి, బాగా పంటలు పండించుకొంటూ పన్నులు కట్టకుండా వున్న వారి నుంచి వసూలు చేయమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. సన్నకారు, చిన్నకారు రైతులను ఇబ్బంది పెట్టకుండా ఒకవేళ వారు ఇన్‌స్టాల్‌మెంట్ మీద

కట్టినా కట్టించుకోమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది· జరగబోయే మీటింగ్‌లో అందరికీ దాని గురించి ఒక నోట్ కూడా ఇస్తాను· ఈ చట్టాలు మూడింటికీ కలిపి ఒక చట్టం చేస్తే బాగుంటుందని నేను ప్రతిపక్ష సభ్యులతో ప్రైవేటుగా మాట్లాడినప్పుడు వారు ఒప్పుకొన్నారు·

(అంతరాయము)

శ్రీ సిహెచ్· విద్యాసాగర్‌రావు:- లీఫ్‌లెట్స్ పంచారు· చట్టానికి విరుద్ధంగా మీరు వసూలు చేస్తే ఎట్లా? జిల్లాలవారీగా కేటగిరీ 1, 2 క్రింద భూములను నిర్ణయించలేదని కరపత్రాలు ఇచ్చారు· అయినా అలాగే వసూలుచేస్తామంటే ఎట్లా?

Sri D.K. Samarasihma Reddy:- Sir, number one is that I have not seen that leaflet at all. Number two is the Commissioner for Land Revenue has a role to play. If he plays a role contrary to the enactments, we are not going to take cognizance of it. I am making a statement on the floor of the House.

శ్రీ సిహెచ్· విద్యాసాగర్‌రావు:- డిమాండ్ నోటీసు ఇచ్చే కెపాసిటీ లేదు, కేటగిరీ 1, 2 ల క్రింద భూములను స్థిరీకరించేందుకు యంత్రాంగం లేనప్పుడు బాకీ వున్నారు, వసూలు చేస్తామంటే ఎట్లా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీ పాయింట్ కేచ్ చేశారు· కాంప్రెహెన్సివ్ లెజిస్లేషన్ చేయబోతున్నామన్నారు· He will take the opinion of all the floor leaders.

శ్రీ సిహెచ్· విద్యాసాగర్‌రావు:- యంత్రాంగం లేనప్పుడు వసూలుచేసే అధికారం ఎక్కడుంది? నేను స్పష్టంగా చెపుతున్నాను, జిల్లాలో జిల్లాప్రజాపరిషత్ కూడా తీర్మానం చేసింది·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- జిల్లా ప్రజాపరిషత్‌కు దీని గురించి చర్చించే హక్కులేదు·

శ్రీ సిహెచ్· విద్యాసాగర్‌రావు:- మీరు వసూలుచేయండి· కాని కేటగిరీ స్పెసిఫై చేశాక, డిమాండ్ నోటీసు ఇచ్చాక వసూలు చేయండి· They are attaching the properties even. ఏమీ లేకుండా వసూలుచేస్తామంటే ఎట్లా? క్యాటగిరీస్ స్పెసిఫై చేసిన తరువాత, డిమాండ్సు ఇచ్చిన తరువాత వసూలు చేయాలి· రైతులను పీడించి వసూలు చేస్తామంటే ఎట్లా? దె ఆర్ ఎటాచింగ్ ది ప్రాపర్టీస్· నానా హింసలు పెడుతున్నారు· మీరు కూడా రైతులే, మీరు మా రిస్క్‌కు రావాలి· మీరు అడ్వకేటు కూడా, మీకు అన్నీ తెలుసు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మినిష్టరుగారిని రిప్లయి కోరదాము .....

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, తమరు రైతే, ఆయన రైతే, నేను రైతునే; రైతును ఇబ్బంది పెట్టాలని మా దృష్టిలో ఎప్పుడూ లేదు. మేము ఏ చట్టమూ చేయలేదు.....

శ్రీ టి. జీవన్‌రెడ్డి:– అధ్యక్షా, .....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మినిస్టర్‌గారి రిప్లయి కానివ్వండి? ... రైతాంగానికి సంబంధించిన క్వశ్చన్ కాబట్టి ప్రిన్సిపుల్ డీవియేట్ అయి ఇటు ట్రెజరీ బెంచెస్ నుంచి ఒకరికి, అటు అపోజిషన్ పార్టీ నుంచి కూడా అవకాశం ఇచ్చి మినిస్టరుగారిచే రిప్లయి ఇప్పించాలి అంటే ... ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు అడిగితే ఎట్లా? మినిష్టరుగారు థరోగా రిప్లయి ఇవ్వడానికి తయారుగా ఉన్నారు.

శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి (తుంగతుర్తి):– అధ్యక్షా, మంత్రిగారు తెలియచేసినట్లు మూడుసార్లు చట్టాన్ని తీసుకురావడం జరిగింది. దీనికి సంబంధించి సమగ్రమైన నిర్ణయాన్ని తీసుకునేవరకు నీటితీరువాను కలెక్టు చేస్తామన్నారు. ఏక్టు 11 ఆఫ్ 88, ఫిబ్రవరి మాసంలో జిల్లా కలెక్టరు తరఫున కరపత్రాన్ని విడుదల చేయడం జరిగింది. క్యాటగిరి 1 – 2 నీటితీరువాను ఏక్టు 88 ప్రకారం ఏ విధంగా కలెక్టు చేయాలని ఇందులో వివరంగా తెలియచేయడం జరిగింది. అయితే, దీని గురించి కూడా ఒక నిర్ణయం తీసకునే వరకూ నీటితీరువాను ఆపివేస్తారా? రెండవది – రెవిన్యూ అధికారులు నోటిఫికేషన్ జారీ చేయకుండా చట్టప్రకారం క్యాటగిరి వన్‌కు రు. 60, క్యాటగిరి టుకు 40 పద్ధతి అమలు జరుపుతున్నారు. నోటీసు ఇవ్వకుండా ఏ విధంగా అమాయక రైతుల దగ్గర రాష్ట్ర ప్రభుత్వం నీటితీరువా వసూలు చేస్తున్నారు? ఇప్పటికైనా నిర్బంధ వసూళ్ళు ఆపు చేస్తారా, లేదా యని మీద్వారా ప్రశ్నిస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– జీవన్‌రెడ్డిగారు మీరు కూడా ఒక ప్రశ్న అడగండి? ....

(ఇంటరప్షన్)

శ్రీ టి. జీవన్‌రెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారు హైకోర్టు డైరెక్షన్ ప్రకారంగా ఏది తక్కువ ఉంటే ఆ విధంగా పన్ను కలెక్టు చేయడం జరుగుతుందని మంత్రిగారు స్పెసిఫిక్‌గా చెప్పారు. కాని, గ్రామాల్లో అధికారులు మాత్రం పెంచిన పన్నును ఖచ్చితంగా, ఎటాచ్‌మెంటు చేస్తూ రైతుల వద్ద ఉన్న ఆస్తులను బయట పడేస్తూ వసూలు చేసున్నారు. భూకామందుల దగ్గర కలెక్టు చేయమంటున్నామని అన్నారు. సన్నకారు, చిన్నకారు రైతుల వద్ద వసూలు చేయవద్దని ఖచ్చితంగా చేయవద్దని అంటున్నారు. లాండు సీలింగు వచ్చిన తరువాత భూకామందులు ఎక్కడ ఉన్నారు? మంత్రిగారిని ఏది అయితే తగ్గించిన పన్ను అని అంటున్నారో దానిని స్పెసిఫై చేయమనండి? ఈ పన్ను మాత్రం స్పెసిఫిక్‌గా 40 రూపాయలు కలెక్టు చేయాలని చెప్పండి? తగ్గించిన పన్ను ఏ విధంగా స్పెసిఫై అవుతుంది? లాండు రెవిన్యూ ఏక్టు క్రింద మూడు సంవత్సరాల నుంచి మించి బకాయి పడితే దానిని బలవన్తంగా వసూలు చేయడానికి వీలులేదు. లీగల్‌గా కోర్టుకు పోయి మాత్రమే రికవరీ చేయాలి. కాని, అధికారులు 3 సంవత్సరాలకు మించి ఉన్న బకాయిలను బలవన్తంగా వసూలు చేయడం జరుగుతున్నది. అటువంటి దానిని ఆపుచేయడానికి చర్యలు

తీసుకోవాలి. ఫ్లోర్ ఆఫ్‌ది హౌసు మీద ఎంత కలెక్టు చేయాలో స్పెసిఫిక్‌గా చెప్పండి? ఒక సమగ్ర నిర్ణయం తీసుకునే వరకూ రెవిన్యూ రికవరీనే ఆపాలని చెప్పండి.

శ్రీ ఎన్.టి. రామారావు (హిందూపూర్):– అధ్యక్షా, దీని విషయంలో ఎంతో తర్జన భర్జనలు జరిగాయి. గత ప్రభుత్వం ఎందుకు పెంచవలసి వచ్చింది చెప్పడం ధర్మంగా నేను భావిస్తున్నాను. అప్పుడు .....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– దయచేసి క్వశ్చన్ ఫారమ్‌లో అడగండి? .....

శ్రీ ఎన్.టి. రామారావు:– ముఖ్యమైన విషయం చెప్పుతానండి ..... వరల్డు బ్యాంకుకు యీ ప్రాజెక్టు ఎప్రోచ్ చేసినప్పుడు వారు ఈనాడు ఉన్నటువంటి నీటి తీరువాను సరిగా వసూలు చేయడం లేదు కాబట్టి దీన్ని పూర్తిగా హెచ్చిస్తే గాని లోన్ ఇవ్వడం జరగదని చెప్పడం జరిగింది. దానికి అనుగుణంగా చేశాము. కాని, వారిని తృప్తిపరచడం కోసం, తరువాత, రైతుల ఇబ్బందులను గుర్తించి క్లాసిఫికేషన్ జరగలేదు; అన్యాయం జరుగుతున్నది కాబట్టి దీన్ని స్టే చేయవలసిందిగా ఆనాడు ప్రభుత్వం తాఖీదులు ఇచ్చిందని మనవిచేస్తున్నాను. క్లాసిఫికేషన్ అయిన తరువాత ధర్మపరంగా చేయాలి. ఇవాళ వారి ఇంట్లో పెట్టి బేడా బజారులో వేస్తాము; పశువులను వేలం వేస్తాము అంటే న్యాయ సమ్మతం కాదని మంత్రిగారికి మీద్వారా మనవిచేస్తున్నాను.

(ఇంటరప్షన్)

శ్రీ కె. విద్యాధరరావు:– దానికి సమాధానం చెప్పమనండి? ....

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అందరి ప్రశ్నలు అయిన తరువాత చెప్పుతాను ...

శ్రీ పి. నాగేశ్వరరావు:– గత ప్రభుత్వం ఏ పరిస్థితుల్లో పెంచారో వారు చెప్పారు. ఏ పరిస్థితులలో స్టే చేశారో చెప్పారు. మార్జినల్ ఫార్మర్స్, స్మాల్ ఫార్మర్స్ దగ్గర వసూలు చేయడం లేదు, జాగ్రత్త తీసుకుంటున్నామని మంత్రిగారు అంటున్నారు. కానీ, చాలా చోట్ల మేము పోయిన ప్రతిచోట చిన్నచిన్న రైతుల గోళ్ళు ఊడగొట్టి వసూలు చేస్తున్నారు. జప్తులు చేస్తున్నారు. కిందికి తాఖీదులు పంపిస్తున్నారు. మీరు ఇక్కడ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు యీ నీటితీరువా గురించి సజెషన్ చేశారు. దానికి కమిట్ అయి పెంచిన నీటితీరువాను రిపీల్ చేస్తూ ఏక్టు తీసుకువస్తారా చెప్పండి. 5 నిమిషాల్లో తేలిపోతుంది కదా.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు ఒక విధంగా అంగీకరిస్తున్నారు – మూడు చట్టాలను మళ్ళీ తెస్తున్నామని, మళ్ళీ తెచ్చేముందు, ఇదివరకు ఏ క్లాసిఫికేషన్ భూములు ఉన్నాయో వాటిని దృష్టిలో పెట్టుకుని తేవలసిన అవసరం ఉన్నది. ఇదివరకు నిర్ణయించిన చెరువులకు కూడా అసలు క్లాసిఫికేషన్ అనే పేరు మీద ఉరికే క్యాటగిరి 1, 2 అని పెట్టి 5 నెలలు పారడం అనేది పెట్టి నాలుగేళ్ళ నుంచి బకాయిలను మొత్తంగా ఒకేసారి వసూలు చేయడానికి పూనుకుంటున్నారు. ఇదే మంత్రిగారు ఇక్కడ ప్రైపు కూర్చున్నప్పుడు ఇది తప్పు, చట్టరీత్యా తప్పు, మీరు దేన్ని దృష్టిలో పెట్టుకుని చట్టం చేశారని, ఆర్బిట్రరీగా ఉందని ఆనాడు చట్టానికి వ్యతిరేకత

తెలిపాము. ఆ తరువాత వాపస్ తీసుకోవాలని కూడా కోరాము. కోర్టు స్టే ఇచ్చినప్పుడు కూడా తిరిగి ప్రభుత్వం ఆలోచించాలని కూడా చెప్పాము. దీంట్లో వారు కూడా భాగస్వాములుగా ఉన్నారు ఆ రోజు. వసూలు చేయాలని చెప్పడం ధర్మంకాదు. అందుకని వసూళ్లు ఆపాలని కోరుతున్నాము. మీరు చేసే సవరణ చేసిన తరువాత వసూలు చేయండి? అది ధర్మం అవుతుంది. లేకపోతే, 1975లో ఉన్నవి వసూలు చేయమనండి? మీరు మార్చిన తరువాత ఎక్కువ వస్తే దాన్ని వసూలు చేయమనండి. అట్లాకాకుండా, మొత్తం వసూలు చేస్తూ, తరువాత చట్టాన్ని చేస్తామంటే ఉపయోగం లేదు.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, నీటితీరువాకు సంబంధించి రైతులపైన చాలా దౌర్జన్యం జరుపుతున్నారు ప్రభుత్వంవారు. డి.కె. సమరసింహారెడ్డిగారు ఇక్కడ ప్రక్కన ఉన్నప్పుడు ....

(ఇంటరప్షన్)

ఇన్నిసార్లు చెప్పినా కూడా దానికి అనుగుణంగా జవాబు చెప్పుతారనే ఉద్దేశ్యంతో మళ్లీ మళ్లీ చెప్పడం జరుగుతున్నది. దాన్ని అమలుపరుస్తామంటే కూర్చుంటాం అందరం. చెప్పింది ఒకటి చేసింది ఒకటి అన్నప్పుడు బాధగా ఉంటుంది. అందుకే మళ్లీ మళ్లీ చెప్పవలసి వస్తున్నది. వారు ఇక్కడప్రక్క ఉన్నప్పుడు, ఇప్పుడు చూస్తే వ్యత్యాసం కనిపిస్తున్నది. చాలా విరుద్ధంగా కనిపిస్తున్నది. వారు తెలిసిన వారు. ఇలాంటి తప్పులకు ఎందుకు పూనుకుంటారని. ఈ మధ్యే వారు చెప్పిన మాటలను నమ్మి ప్రజలు ఏదో ఓటు వేశారు. దానికి విరుద్ధంగా సాగితే ఏ విధంగా నడుస్తుంది? వసూళ్లు మానుకుంటారా లేదా? ఏ నోటీసు లేకుండా, ఏ పద్ధతి లేకుండా, వారిపై ఒత్తిడి చేసి, జప్తులు చేసి వసూలు చేయడం ఇదెక్కడి న్యాయం అధ్యక్షా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మినిస్టర్‌గారు జవాబు చెబుతారు. దయచేసి కూర్చోండి.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, తమరు మా రెస్క్యూకు రావాలి. ఇది రైతుల పైన జరుగుతున్న అన్యాయం. చట్టరీత్యా పరిపాలన జరుపవలసిన ప్రభుత్వమే దాన్ని దురుపయోగం చేస్తే ఎలా? అధ్యక్షా, నోటీసు యివ్వకుండా వసూలు చేస్తున్నారు, వారు రైతుల పైన జులుం చేస్తున్నారు, జప్తులు చేస్తున్నారు. రైతులు మాత్రం ఎంతవరకు సహించగలరు? తమరు గతంలో చెప్పిన మాటకు కట్టుబడి, మానుకుంటారా?

Sri D.K. Samarasimha Reddy:- My answer will two-fold. ఒకటి, వారు యిండివిడ్యువల్‌గా నన్ను గురించి చెప్పిన దానికి చెప్పాలి. రెండు, సబ్జెక్టు మీద చెప్పాలి. నేను అటువైపు (ప్రతిపక్షం) వున్నప్పుడు ఏమాట చెప్పానో ఇటువైపు వున్నప్పుడు కూడా అదే మాట చెబుతాను తప్ప వేరు మాట చెప్పను. నాలో మార్పు లేదనే పెద్ద కంప్లయింట్ వచ్చింది.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:- ఆవేశంలో మార్పు లేదు తప్ప, యితర విషయాల్లో మార్పు వుంది.

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- అధ్యక్షా, రెండవ యాస్పెక్ట్‌లోకి వచ్చినప్పుడు ఈ 1988వ సంవత్సరంలో వచ్చిన చట్టం విషయంలో, అది సక్రమంగా పని చేయడం జరుగలేదు· ఈ చట్టం సరిగా లేదు అని చెప్పిన వారిలో నేను కూడా ఒకడిని· మేము అధికారంలోకి వచ్చే వరకు, మా చేతులు ఎలా కట్టుబడి పోయాయంటే, కోర్టు ఉత్తర్వుల చేత మా చేతులు కట్టుబడిపోయాయి· కోర్టు ఉత్తర్వులను అమలు పరచాలన్నప్పుడు, స్టిల్ ఫర్దర్, రైతులను దృష్టిలో వుంచుకొని, మేము చట్టం చేయకున్నా, ఎవరో చేసిన చట్టం వల్ల రైతులకు యిబ్బంది కలుగుతున్నప్పుడు, కోర్టు ఉత్తర్వు ప్రకారం వసూలు చేయవలసినప్పుడు ·····

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- కోర్టు రైతుల దగ్గర నుండి వసూలు చేయమని చెప్పిందా?

(ఇంటరప్షన్స్)

ఏ కోర్టూ రైతుల నుండి వసూలు చేయండని తీర్పు యివ్వలేదు·

శ్రీ యన్·టి· రామారావు:- అధ్యక్షా, ·····

Sri D.K. Samarasimha Reddy:- Let me say Sir, May I complete? I have not completed. If you want me to sit down, I will sit down.

శ్రీ యన్·టి· రామారావు:- అధ్యక్షా, ·····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మంత్రిగారు పూర్తి చేశాక, మీరు మాట్లాడండి·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- అధ్యక్షా, 1986, 1988 సంవత్సరాల మధ్య వున్నటువంటి వ్యత్యాసం దృష్టిలో పెట్టుకున్నప్పుడు, 1988 సంవత్సరంలో కేటగరైజేషన్ విషయంలో రెండు కేటగిరీస్ చేశారు· No. 1 category was, lands falling under Class I and Class 2 sources కేటగిరీ రెండులో క్లాజ్ - 3 సోర్స్ అన్నారు· క్లాస్ - 1, మరియు క్లాస్ 2 మేజర్ అండ్ మీడియం యిరిగేషన్ ప్రాజెక్ట్స్, వీటి క్రింద యిరిగేట్ కాబడ్డాయో, కమేండబుల్ ఏరియా ఏదయితే వుందో, ఆ పరిధిలోని భూమి కేటగిరీ వన్ క్రింద వస్తుంది· కేటగిరీ రెండు క్రింద, క్లాస్ - 3 సోర్స్, source with five months of assured source of water supply, other than those less than five months.5 నెలలు ఏదయితే వుందో, దానికి ఎలాంటి నీటి తీరువా లేకుండా చట్టం చేయబడింది· This is the scheme of the Enactment which is now subjudice...and the validity of this enactment is under the judicial scrutiny. In spite of the order of the Court, feeling the interests of the ryots to be dearer to us, we have given a categorical direction to the Officers that they should not trouble the small and marginal farmers, that they should not create any sort of problem. Even during the course of the Collector's Conference also, a

positive direction has been given to the Collectors, that in respect of any subordinate officer or staff doing anything, bring it to our notice, definitely we will initiate action against them. అది ఒకటే కాదు అధ్యక్షా, వాళ్ళు ఒకవేళ కట్టడంలో ·····

(ఇంటరప్షన్స్)

రైతులు తాము యిన్‌స్టాల్‌మెంట్సులో కడతామన్నా, కట్టించుకోండని ఉత్తర్వులు యివ్వడం జరిగింది· We are not interested in protecting the interests of the rich land-lords. పెద్ద భూస్వాములు ఎవరయితే వున్నారో, వారు రెండు సార్లు పంటలు పండించుకున్నప్పుడు వారి నుండి ఖచ్చితంగా వసూలు చేయవలసిన అవసరం వుంది· That is my view. Always I want the rich people to be in a position to pay the tax to the Government. నేను గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను· అధ్యక్షా, నేను మొట్టమొదటే మనవిచేసినట్లు I have got certain notions. ఈ విషయంలో మా ముఖ్యమంత్రిగారికి కొన్ని అభిప్రాయాలు వున్నాయి· మా అభిప్రాయాలను దృష్టిలో వుంచుకుంటూ, గౌరవ ప్రతిపక్ష నాయకులతో యిదివరకే మాట్లాడడం జరిగింది· త్వరలో ఫ్లోర్ లీడర్స్‌తో కొన్ని, కొన్ని ఐటమ్స్ మీద సమావేశం ఏర్పాటు చేయబోతున్నాము· మూడు చట్టాలను పెట్టుకొని, వాటిని సమీకరించి కాంప్రెహెన్సివ్ లెజిస్లేషన్ తీసుకురావడానికి Already we have initiated the proceedings. మేము ఆలోచిస్తాము అన్నాము· మేము మీటింగ్‌లో పెడతాము·

(ఇంటరప్షన్స్)

Law must take its own course. I do not want to stop the proceedings that are to take place. Now we are under the orders of the Court. Now, we will implement them. Poor man should never be subjected to any difficulty అని నేను గౌరవసభ్యులతో సవినయంగా మనవిచేస్తున్నాను·

Sri N.T. Rama Rao:- I am protesting against the trend of the Hon'ble Minister and the words he has used also. కేవలం రైతులు యిబ్బందిపడుతున్నారని గత ప్రభుత్వంలో స్టే ఆర్డర్స్ తేవడం, 1975కి ముందు ఏ విధంగా వుండేదో ఆ ప్రకారం శిస్తు చెల్లించాలని నిర్ణయం చేశాక, క్లాసిఫికేషన్ చేసిన తరువాతనే, రైతుల వివరాలు తెలుసుకున్న తరువాత కట్టవలసినది ఏదో న్యాయ సమ్మతంగా తీసుకోబడుతుందని అప్పుడు చెప్పడం జరిగింది· 'రిచ్ ల్యాండ్ లార్డ్స్' అనే మాట ల్యాండ్ సీలింగ్ తరువాత కూడా మనం వాడుతున్నామంటే మనం సరిగా అమలు చేయడం లేదన్నమాట· I am sorry for it. This is concerning the poor farmers and I appeal to the Government, through you, they should consider it. They should stop the orders harassing the farmers as it is done to-day.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- అధ్యక్షా, నేను మంత్రిగారిని అడగడం లేదు· మిమ్ములను అడుగుతున్నాను·

Mr. Deputy Speaker:- The Hon'ble Minister has said that he would convene a meeting with the Floor Leaders. We will go to the next question. He wanted to bring in a new enactment.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- మంత్రిగారు కేటగిరి అన్నారు· తమరు మా రెస్క్యూకి రావాలి· మేము అడిగిన దానికి జవాబు కావాలి· కాంప్రెహెన్సివ్ లా యిస్తాము అన్నారు· we are very grateful to the Minister Sir. అధ్యక్షా, ఒక్క క్లారిఫికేషన్· మీరు మూడు చట్టాలూ తీసుకురండి, ఫరవాలేదు· నేను మిమ్మల్ని అడుగుతున్నాను· మీరు కూడా వ్యవసాయదారులు·

Mr. Deputy Speaker:- The question is quite clear. The Government is not willing to postpone the collection, until a new law is brought. We cannot force the Government.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- అధ్యక్షా, కాంప్రెహెన్సివ్ లా చేయండి· మీరూ రైతే, మీకూ భూములు వున్నాయి· మీరు కేటగిరీ వన్ క్రిందకు వస్తారా? మాకు కూడా నోటీసు యివ్వలేదు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- గవర్నమెంట్ స్టాండ్ ఏమిటో వారు క్లారిఫై చేశారు· What can I do when the Government is not willing?

శ్రీ సిహెచ్· విద్యాసాగర్‌రావు:- అధ్యక్షా, అర్ధగంట చర్చకు అనుమతి యివ్వండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్రతిపక్షనాయకులతో చర్చించి క్రొత్త ఎనాక్ట్‌మెంట్ చేస్తామన్నారు కదా· It is a complicated one. పొజిషన్ ఏమిటో మీకూ తెలుసు·

Sri Ch. Vidyasagar Rao:- Atleast half-an-hour discussion .....

Mr. Deputy Speaker:- I am not prepared to do it because the Government is not willing.

Sri Ch. Vidyasagar Rao:- I do not want any answer form the Minister. మంత్రిగారికి డైరెక్షన్ ఇవ్వాలి· నా మనవి ఏమంటే మీకూ భూమి ఉంది· నాకూ భూమి ఉంది· మంత్రిగారికి ఉండవచ్చు· ఇది ఏ క్యాటగిరీ క్రింద ఉన్నట్లు? కేటగిరీ I క్రిందా, కేటగిరీ 2 క్రిందా? ఆంధ్రప్రదేశ్‌లో నీటి తీరువా చట్టం II ఆఫ్ 88 క్రింద గ్రామ చావిడీలలో నోటీసు పెట్టాలి· ఫలానా వారి భూమి ఈ కేటగిరీ క్రింద

ఉందనేది, ఇంత డబ్బు వారు కట్టాలనేది నోటీసు ఇస్తే, దాని మీద అవసరమైతే రైతు అప్పీలుకు పోవచ్చు. ఆ పద్ధతే లేదు. రాష్ట్రంలో ఏ గ్రామంలో కూడా గ్రామ వారిడిలో ఈ ఏర్పాటు లేదు. ఇది సిగ్గుచేటు. ప్రభుత్వం దీని కోసం ప్రత్యేకమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. అంతవరకూ, పన్ను వసూలు చేయరాదు. కాంప్రెహెన్సివ్ యాక్టు కాదు. చట్టానికి ప్రాధాన్యత కాదు. చట్టాన్ని ఏ విధంగా అమలు చేయాలనే దానికి ప్రాధాన్యత ఇవ్వాలి. అధికారులు ఏ విధంగా చట్టాన్ని అమలు చేస్తున్నారు? సరిగ్గా అమలు చేసే అధికారులే లేరు. దాని గురించి ప్రభుత్వం ఆలోచించాలి. అంతవరకూ వసూలు చేయకూడదు. Because it is a fact on record. Probably, the Minister might not have received any information from the Revenue Officials. సరైన విధానం లేకుండా, డబ్బులు వసూలు చేస్తామంటే అక్రమం కాదా?

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— ఒక్క మాట అధ్యక్షా, ......

(శ్రీ ఎం. రఘుమారెడ్డి, శ్రీ టి. జీవన్‌రెడ్డి తమ స్థానాలలో లేచి నిలబడి, మాట్లాడే ప్రయత్నం చేశారు)

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— మంత్రిగారు జవాబు ఇస్తారా, లేదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— దయచేసి కూర్చోండి. వారు చెప్పింది.....

శ్రీ సి. నర్సిరెడ్డి:— మీరే మమ్మలిని అడ్డం పెడితే ఎట్లా? వారిని చెప్పనివ్వండి.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:— అధ్యక్షా, విద్యాసాగర్‌గారు చెప్పేది వేరు. నేను చెప్పేది వేరు. నాకు అవకాశం ఇవ్వండి.

(ఇంటరప్షన్స్)

వారు అధికారంలో ఉన్న 7 సంవత్సరాలలో కూడా వసూలు చేశారు. కావాలంటే.....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— అధ్యక్షా, వారితో ఆన్సర్ చెప్పించనంటారా? వారు జవాబు ఇస్తారా, లేదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— గవర్నమెంట్ ఇవ్వదలచుకున్న ఆన్సర్ ఇచ్చింది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— ప్రభుత్వం ఇచ్చిన ఆన్సర్ తప్పుగా ఉంది. కనుక అందుకు నిరసనగా మేము వాకవుట్ చేస్తున్నాము.

(బి.జె.పి.కి చెందిన గౌ. సభ్యులు వాకవుట్ చేశారు)

శ్రీ పి. నాగేశ్వరరావు:— ప్రభుత్వ విధానానికి నిరసనగా మా పార్టీ కూడా వాకవుట్ చేస్తుంది.

(సి.పి.ఐ.కి చెందిన గౌ. సభ్యులు వాకవుట్ చేశారు)

శ్రీ ఎన్.టి. రామారావు:- సమగ్రమైన చట్టం తేకుండా, క్లాసిఫికేషన్ లేకుండా, జులుముతో ప్రత్యేకంగా, అన్యాయమైన విధానానికి గురి చేస్తున్నారు. కనుక మా పార్టీ ఇందుకు నిరసనగా వాకవుట్ చేస్తున్నది.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ. సభ్యులు వాకవుట్ చేశారు)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, చట్టం చేసినవారే వాకవుట్ చేస్తామంటే ఎట్లా?

శ్రీ సి. నర్సిరెడ్డి:- రైతు సంక్షేమానికి వ్యతిరేకమైన విధానాన్ని ప్రభుత్వం అవలంభిస్తున్నది కనుక నేను కూడా వాకవుట్ చేస్తున్నాను.

(జనతాదళ్ పార్టీకి చెందిన గౌ. సభ్యులు శ్రీ సి. నర్సిరెడ్డి వాకవుట్ చేశారు)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మంత్రిగారు ఎన్నిసార్లు చెప్పినా అదే వాదం పట్టుకుని ఉన్నారు. ఇటువైపు ప్రతిపక్షంలో ఉండగా చెప్పిన దానికి, ఎన్నికల ప్రణాళికలో చెప్పిన మాటలకు వ్యతిరేకంగా, కనీసం నోరెన్సీ ఏదో కూడా నోటీసు ఇవ్వకుండా, ప్రభుత్వం తన వైఖరినే తీసుకుని, రైతులను హెరాస్ చేయడానికి పూనుకున్నందుకు నిరసనగా మేము కూడా వాకవుట్ చేస్తున్నాము.

(సి.పి.ఎం. పార్టీకి చెందిన గౌ. సభ్యులు వాకవుట్ చేశారు)

శ్రీ ఎం. ఓంకార్:- ప్రభుత్వం ఆదాయం పెంచుకోడానికి ధనవంతుల మీద ఎక్కువ శిస్తు వేయడానికి మేము వ్యతిరేకులం కాదు. అప్పుడు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడూ చెప్పాము. ఇప్పుడూ అదే చెబుతున్నాము. అయితే ఎన్ని ఎకరాలకు పైబడి ఉంటే వేస్తారు అనేది ఆనాడూ అడిగాము స్పష్టంగా చెప్పాలని. ఈనాడూ అడుగుతున్నాము. నోరెన్సీ డిఫైన్ చెయ్యకుండా, ఆయా భూములను నోటిఫై చెయ్యకుండా, నిర్లిప్తంగా వసూలు చేస్తున్న ఈ పద్ధతికి, ప్రభుత్వం మొండి వైఖరికి నిరసనగా నేను కూడా వాకవుట్ చేస్తున్నాను.

(ఎం.సి.పి.ఐ. పార్టీకి చెందిన గౌ. సభ్యులు శ్రీ ఎం. ఓంకార్ వాకవుట్ చేశారు)

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:- అధ్యక్షా, రెవెన్యూ మంత్రిగారు మాట్లాడుతూ, "I have to abide by the directions and the judgement of the Hon. High Court or other Courts".....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దీని మీద ఇంక డిస్కషన్ అవసరం లేదు.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:- రెవెన్యూ మంత్రిగారు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. తగ్గించడానికి హైకోర్టు వ్యతిరేకం కాదు. ఎక్కువ చేయడానికి వ్యతిరేకం. రైతుకు అనుకూలమైన వైఖరి ఈ ప్రభుత్వంలో లేదు కనుక నేను కూడా నిరసనగా వాకవుట్ చేస్తున్నాను.

(ఇండిపెండెంట్ గౌ. సభ్యులు శ్రీ ఎన్.వి. కృష్ణయ్య వాకవుట్ చేశారు)

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- అధ్యక్షా, 'ఐ వాంట్ టు గో ఆన్ రికార్డ్'. నేను రెవెన్యూ మంత్రిగా గతంలో ఉన్నప్పుడు ఈ బిల్లును ప్రతిపాదించాను. ఆనాడు నేను ఈ కారణాల వల్లనే తీవ్రంగా వ్యతిరేకించాను. రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే, నేను ఇది మంచిది కాదని, రైతుల నెత్తిన దీనిని పెట్టరాదని చెప్పాను. 'నౌ హి ఈజ్ షెడ్డింగ్ క్రొకడయిల్ టియర్స్'. ఆ సవరణ బిల్లు నేను మూవ్ చెయ్యనని, అప్పుడు మంత్రిగా ఉన్న శ్రీ కె.ఇ. కృష్ణమూర్తిగారితో మూవ్ చేయించమని అంటే కాదని, నన్నే మూవ్ చేయమని ఆదేశించారు. అంత గట్టిగా ఈ బిల్లును ఆనాడు నెత్తిన పెట్టిన రామారావుగారే ఈనాడు వ్యతిరేకించడం, వాకవుట్ చేయడం విచిత్రం. మిగిలిన విషయాలు రెవెన్యూ మంత్రి సమరసింహారెడ్డిగారే చెప్పాలి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, వాస్తవానికి, ఈ ప్రశ్న వస్తే, రామారావుగారు లేచి నిలబడినప్పుడు, నా బాధ కొంత వారు తగ్గిస్తారని అనుకున్నాను. రెండు చట్టాలూ వారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేసినవే. ఏ ఏ విధానాలతో వారు వాటిని చేశారో అనేది వివరిస్తారనుకున్నాను. కానీ ఆయన చేసిన చట్టాలను, ఆయనే వ్యతిరేకిస్తుంటే, నాకు అర్థం కాలేదు. వాకవుట్ చేసే పరిస్థితికి వచ్చారంటే, ఎంత దురదృష్టం? దీని విషయంలో సమగ్రంగా తప్పకుండా, త్వరలో చట్టాన్ని తెస్తాము. ఈ సెషన్‌లోనే ఫ్లోర్ లీడర్స్‌ను పిలిచి మాట్లాడతాను. కాంప్రెహెన్సివ్ లెజిస్లేషన్ విషయంలో చర్చిస్తాను. స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్‌ను సతాయించే ప్రశ్న ఉత్పన్నం కాదు. వారిని ఇబ్బంది పెట్టరాదని క్లియర్‌గా ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము. ఎప్పటికయినా రెవెన్యూ బకాయిలు పేరుకుంటూ పోతాయి. కొందరు వాయిదాలలో కడతామని అంటే, ఎంత కడతారో అంతే కట్టించుకోండి, ఇబ్బంది పెట్టవద్దు అని చెప్పాము. రెండు, మూడు వాయిదాలలో కడతామంటే, కట్టించుకోమని చెప్పామే. అయినప్పటికీ మీగతా సోదరులు కూడా వారికే వత్తాసు పలుకుతుంటే ఏమనుకోవాలో అర్థం కావడంలేదు. ఎల్లప్పుడూ పేదల సంక్షేమానికే ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది. పేదలను ఎట్టి పరిస్థితులలోనూ ఎట్టి ఇబ్బందికీ గురి చెయ్యము. అయితే ధనవంతుల విషయంలో మాత్రం వసూలు చెయ్యక తప్పదు. సమగ్రంగా, చట్టాన్ని తెచ్చే వరకూ, ఏ ప్రకారం వసూలు చెయ్యాలో చేసి తీరుతాము.

## కరీంనగర్ జిల్లాలో మానేరు నదిపై వంతెన

238-

*566- సర్వశ్రీ ఎం. దామోదర్ రెడ్డి, డా. ఎస్. వేణుగోపాలాచారి (నిర్మల్):- రోడ్లు, భవనాల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కరీంనగర్ జిల్లాలో మానేరు నదిపై వంతెన నిర్మాణమును చేపట్టుటకు ఏదేని ప్రతిపాదన కలదా;

(ఆ) అయినచో, అందుగూర్చిన వివరములేవి?

శ్రీ ఎం. దామోదరరెడ్డి:- (అ), (ఆ) కరీంనగరు జిల్లా తనుగుల గ్రామం దగ్గర మానేరు నదిమీద కాజువే నిర్మించాలనే ప్రతిపాదన పరిశీలనలో వుంది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- అధ్యక్షా, ఈ ప్రశ్నలో కరీంనగర్ జిల్లాలో మానేరు నదిపై వంతెన నిర్మాణాన్ని చేపట్టాలని అన్నారు కానీ ఫలానా చోటు అని కూడా ఎక్కడా చెప్పలేదు· ఈ నది మీద స్పాట్ ఎక్కడా అని చెప్పలేదు· నది చాలా పొడుగు ఉంటుంది· అయినా కూడా ఊహించి చెబుతాను· గౌరవసభ్యుల మనసులో ఉంది ఊహించి చెప్పవలసినట్లు ఉంది·

ఆన్సర్ టు ఏ అండ్ బి:- కరీంనగరు జిల్లా తనుగుల గ్రామం దగ్గర మానేరు నదిమీద కాజ్‌వే నిర్మించాలనే ప్రతిపాదన పరిశీలనలో ఉంది·

శ్రీ ఎం· దామోదరరెడ్డి:- మంత్రిగారు తెలియజేసినట్లు మానేరు నదిపై తనుగుల వద్ద అని అందులో తెలియజేసాము· కాకపోతే అది వారికి తెలియజేయలేదేమో· వరంగల్, కరీంనగర్, ఆదిలాబాదు ఈ మూడు జిల్లాలకు సంబంధించి అత్యంత ప్రాధాన్యమయిన విషయం· దానికి సంబంధించి వంతెన దాదాపు వరంగల్ నుండి ఆదిలాబాదు, మంచిర్యాల వెళ్లాలంటే వంతెన నిర్మాణంతో 100 కి·మీ· ప్రయాణం ఆదా అవుతుంది· గత రెండు సమావేశాలలో కూడా నేను ఈ వంతెన నిర్మాణం గురించి ప్రశ్నించినప్పుడు రాబోయే సంవత్సరం లోపల తప్పకుండా చేపడతామని గత సమావేశంలో సంబంధిత మంత్రిగారు తెలియజేసారు· దీనికి సర్వే కూడా చేసారు· ఎస్టిమేషన్ కూడా చేసారు· కనీసం సబ్‌మెర్సిబుల్ కాజ్‌వే నిర్మాణం చేయండి· దీనికి రూ· 2 కోట్లు వరకూ ఖర్చు అవుతుందని గతంలో తెలియజేయడం జరిగింది· ఇప్పటికయినా దీని ప్రాముఖ్యత గుర్తించి సంబంధిత మంత్రిగారు ఈ వంతెన నిర్మాణం చేయడానికి తప్పకుండా చర్యలు తీసుకోవాలి· ఇది ఎప్పుడు చేపడతారు?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- కరీంనగర్ పట్టణ సమీపంలో కి·మీ· 156/0లో హైదరాబాదు - కరీంనగర్ చాందా రోడ్డులో ఒక వంతెన నిర్మాణంలో ఉంది· దాని ఎస్టిమేషన్ రూ· 86·56 లక్షలు· రెండవది గౌరవ సభ్యులు అడిగినది తనుగుల గ్రామం దగ్గర అనుకొంటా· ఎందుకంటే క్వశ్చన్‌లో ఆ ఊరి పేరు వ్రాయలేదు· దీనికి రూ· 3 కోట్లు ఖర్చు అవుతుందని - కాజ్‌వే నిర్మించినా కూడా రూ· 3 కోట్లు అవుతుందని అంచనా· దీనికి 1990-91 బడ్జెటు ఎస్టిమేషన్‌లో రూ· 10 వేలు కేటాయించడం జరిగింది· టోకెన్ గ్రాంట్ చేయడం జరిగింది· సబ్జెక్టు టు ఎవైలబిలిటీ ఆఫ్ ఫండ్స్ దీనిని తీసుకొనే దానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను·

శ్రీ ఎం· దామోదరరెడ్డి:- ఎన్ని సంవత్సరాలకు పూర్తి చేస్తారు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సిగ్నిటరీస్ ఉన్నా సరే ఫర్దర్ సప్లిమెంటరీస్ ఎలా చేయబడవు· అది సాధ్యం కాదు· ప్లీజ్ లీవ్ ఇట్ దేర్· రూల్స్ డీవియేట్ కావడానికి లేదు·

**COMPLAINTS AGAINST REFRESHMENTS IN R.T.C. CANTEENS**

239-

*96-Q.- Sarvasri Ch. Jayaram Babu, K. Lakshminarayana (Pedakurapadu) and Baddam Bal Reddy:- Will the Minister for Transport be pleased to state:

(a) whether the Government are in receipt of any complaints for non-providing of proper refreshments in the canteens located at the A.P.S.R.T.C. Bus stands; and

(b) if so, the steps taken thereon?

Minister for Transport (Sri G.V.Sudhakar Rao):- (a) Yes, Sir.

(b) After examining the complaints received, penalties ranging from Rs. 50/- to Rs. 500/- were imposed in 13 (Thirteen) cases during the year 1989-90. A statement showing the details is placed on the table of the House.

STATEMENT SHOWING THE DETAILS OF PENALTIES IMPOSED.

IN RESPECT OF ANSWER TO PART (b) OF L.A.Q. NO. 96 (STARRED)

| Sl. No. | Name of the Bus Station | Penalty imposed | Date |
|---|---|---|---|
| | (Canteens at) | Rs. Ps. | |
| 1. | Korutla | 100-00 | 15.2.1989 |
| 2. | Karimnagar | 200-00 | 24.6.1989 |
| 3. | Metpally | 200-00 | 17.4.1989 |
| 4. | Karimnagar | 500-00 | 21.8.1989 |
| 5. | Korutla | 500-00 | 14.3.1990 |
| 6. | Metpally | 500-00 | 14.3.1990 |
| 7. | Korutla | 100-00 | 7.3.1990 |
| 8. | Korutla | 100-00 | 5.3.1990 |
| 9. | Visakhapatnam | 500-00 | 17.3.1990 |
| 10. | Kothagudem | 50-00 | Dec., 1989 |
| 11. | Tallada | 50-00 | Dec., 1989 |
| 12. | Palawancha | 50-00 | Oct., 1989 |
| 13. | Palawancha | 100-00 | Jan., 1990 |

———— ఇన్ అడిషన్ టు దట్ ఐ వాంట్ టు సే – మూడు రకాలుగా శిక్ష విధింపబడుతుంది. పరిశుభ్రత లేకపోయినట్లయితే మొదటిసారిగా, లేక సరయిన ఆహారం లేకపోయినట్లయితే, లేకపోతే ఆ ప్రాంతంలో ఉన్న వాటికంటే రేట్లు ఎక్కువ పెట్టినట్లయితే ఈ విధంగా మూడుసార్లు శిక్షిస్తారు. మొదటి పర్యాయం శిక్ష రూ. 200 లోపు. రెండవ పర్యాయం రూ. 200 పైన. మూడవ పర్యాయం అదే తప్పు జరిగితే రూ. 500 పైన. వాళ్లవసారి తప్పు చేస్తే లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుంది. అంతే కాకుండా శాసనసభ్యులు చినమల్లయ్యగారు నాకు ఒక ఉత్తరం వరంగల్,

హనుమకొండ గురించి ఇచ్చారు· దానిని వెంటనే ఆర్·టి·సి· హాస్పిటల్‌లోని ఇద్దరు డాక్టర్లను పంపడం జరిగింది· ఆహారానికి సంబంధించి నూనె, పిండి అవన్నీ వారు తీసుకు వచ్చి ఫుడ్ అండ్ అగ్రికల్చర్ లేబరేటరీస్‌కు పంపారు· లేబరేటరీ నుంచి సమాధానం వచ్చిన తరువాత అవసరం అయితే లైసెన్సు కూడా క్యాన్సిల్ చేయడం జరుగుతుంది·

శ్రీ సిహెచ్· జయరాంబాబు:– శాసనసభ్యులు చాలా మంది ఆర్·టి·సి· బస్‌లలో ప్రయాణం చేస్తున్నారు· ఏ స్టేషన్‌లో చూసినా కూడా భోజన వసతి సరిగా లేదు· దాని మీద ఫిర్యాదులు వచ్చాయా అంటే, వచ్చాయి అన్నారు· పెనాలిటీస్ రూ· 50 నుంచీ 500 వరకూ అని టేబిల్ మీద లిస్టు కూడా ఉంచడం జరిగింది· పెనాలిటీస్ వేసేటప్పుడు వాళ్ళు చేసిన తప్పు ఏమిటి? ఏ తప్పు చేయడం వల్ల రూ· 50లు, 500లు పెనాలిటీ వేసారు? అట్లా వేయడానికి కారణం ఏమిటి? అన్న దానికి మంత్రిగారు సమాధానం చెప్పలేదు· రెండవది ఆర్·టి·సి· క్యాంటీన్స్ ఇచ్చేటప్పుడు బిడ్డింగ్ ఎవరయితే ఎక్కువ రేటు పెట్టి తీసుకొంటున్నారో వారికే క్యాంటీన్స్ సౌకర్యం కలుగజేస్తున్నారు· దానివల్ల ప్రాఫిట్ మోటీవ్‌తో క్వాలిటీ తగ్గించి, రేట్లు పెంచి అమ్ముతున్నారు· ఇక్కడ ఎం·ఎల్·ఏ·లకు ఉన్న ఈ క్యాంటీన్‌లో ఆర్·టి·సి· వారు సబ్సిడీ రేట్ల మీద ఇవ్వడం జరుగుతోంది· మీరు పాసింజర్లకు రేట్లు పెంచు తున్నాము· డీజిల్ రేటు పెరిగిందని భోజనం, కాఫీ రేట్లు పెంచుతున్నారు· బిడ్డింగ్ సిస్టం కాకుండా మీరేదయినా క్రొత్త పద్ధతి ప్రవేశపెట్టి క్యాంటీన్స్ ఇచ్చే ప్రతిపాదనేదయినా ఉందా?

శ్రీ డి·వి· సుధాకరరావు:– అటువంటి ప్రాతిపదిక ఏమీ లేదు· ఉండడం కూడా మంచి పద్ధతి కాదని మనవిచేస్తున్నాను· సబ్సిడీ సాంప్రదాయం ఆర్థిక వ్యవస్థకు చాలా ప్రమాదకరంగా బయలుదేరుతుంది· అందుకొరకు ఏదయినా కంప్లయింట్ ఉన్నట్లయితే, ఆ కంప్లయింట్ గురించి వెంటనే చర్య తీసుకోవడం జరుగుతుంది· రెండవది, టెండర్ మీద ఇస్తున్నారు· మంచి ఆహారం ఇస్తామని గ్యారంటీ వ్రాయించుకొని ఇవ్వాలంటే అది మంచి పద్ధతి కాదు· అన్ని రకాల రికమండేషన్స్, వత్తిడులు వస్తాయి· దానిమీద క్యాంటీన్స్ ఇవ్వడం జరిగితే దానివల్ల ప్రయోజనం ఏమీ లేదు· సాధారణ పద్ధతి ఏమంటే ఎక్కువ అద్దెలు ఇచ్చి షరతులకు అనువుగా ఉంటే, వారికే క్యాంటీన్స్ ఇవ్వడం జరుగుతుంది· కానీ ఎవరు మేము బాగా చేస్తామంటే వాళ్ళకు ఇస్తే వాళ్ళు బాగా చేయకపోవచ్చు· దానివల్ల ఆర్·టి·సి·కి నష్టం కూడా వచ్చే పరిస్థితి ఉంది·

## CLAIMING OF BENAMI SCHOLARSHIPS IN SOCIAL WELFARE HOSTELS IN GUNTUR

240-

*1300-Q.- Sarvasri N. Raghava Reddy, P. Ramaiah (Nidumolu), D. Rajagopal (Achanta) and B. Venkateshwara Rao:- Will the Minister for Social Welfare be pleased to state:

(a) whether it is a fact that lakhs of rupees have been claimed in the names of benami students in the two Social Welfare Hostels in Arundalpet, near Donka Road, Guntur; and

(b) if so, whether any enquiry was conducted and the action taken against the persons responsible to recover the said amounts?

**Minister for Social Welfare (Dr. J. Geetha Reddy):-** (a) This will be known only after the completion of enquiries instituted by the Collector, Guntur.

(b) The District Collector, Guntur has appointed the Additional Revenue Divisional Officer, Land Reforms, Guntur and District Manager, Housing, Guntur to enquire into the affairs of these two Students Managed Hostels. The Additional Revenue Divisional Officer has submitted an incomplete enquiry report on the hostel at Donka Road, while the enquiry report by the District Manager, Housing, Guntur, on the other hostel is still awaited. The Collector, Guntur has been addressed by the Commissioner of Backward Classes Welfare to look into the matters personally and send complete details after the enquiries of these two hostels are completed. Suitable action will be taken against the persons responsible after the completion of these enquiries if there are any Irregularities/Mis-appropriation.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మంత్రిగారు చెప్పే దానిని బట్టి ఆ సమాధానంలోనే - ఇక్కడ విచారణ జరపడానికి అదనపు రెవిన్యూ డివిజనల్ అధికారిని ఏ తేదీన వేసారు? అసలు ఆ డొంక రోడ్డు వద్ద విచారణ జరిపిన అధికారి సమర్పించిన నివేదిక అసంపూర్తిగా ఉందని అంటున్నారు. ఆ అసంపూర్తి ఏమిటి? అంటే మీకు సంపూర్తిగా మీకు కొంత తెలిస్తేనే కదా అసంపూర్తిగా ఉంది అనుకోవడానికి. ఏ కారణం మీద ఆయనను పంపారు? జరిగిందని పంపారా? జరగలేదని పంపారా? ఎందుకు పంపారు? అనాడు మీరు ఆఫీసర్‌ని అసంపూర్తిగా వుందని ఎందుకు పంపారు? నెలల బట్టి విచారణ జరుగుతోంది. విచిత్రం ఏమంటే అక్కడ 12 x 16 ఉన్నది ఒక్కటే భవనం. దానిలో 617 మంది విద్యార్థులు. అంటే ఈ భవనం అంత చక్కగా ఉంది. దానిలో డబ్బులు ఎత్తుతున్న వాళ్ళు ఎట్లా ఉన్నారు? డబ్బు తీసుకొంటున్నది నిజమా? అబద్ధమా? ఎంతమంది ఉన్నారన్న పరిశీలన చేయలేదా? ప్రభుత్వ డబ్బు దుర్వినియోగం అయిందని అంటున్నా ప్రభుత్వానికి పట్టకుండా ఒకవేళ ఉంటే అది మేము ఆలోచిస్తాము. వారి రిపోర్టు ఇచ్చిన తరువాత అంటే - డబ్బు దుర్వినియోగం అవుతోంది అన్నా ప్రభుత్వానికి శ్రద్ధ కలగదని వారి యొక్క సమాధానం బట్టి అర్థం చేసుకొన్నాము. స్పెసిఫిక్‌గా మీ దృష్టికి తీసుకువచ్చినప్పుడయినా ప్రభుత్వం విచారించ లేకపోతే దురదృష్టం తప్ప చేయగలిగిందేమీ లేదు. ఏ డేట్‌న వేసారు? ఇంతవరకూ విచారణలో వారికి అసంపూర్తిగా ఉన్నటువంటి నివేదిక ఏమిటి? అందులోని అంశాలు కూడా చెప్పమనండి. What is that incomplete report?

**Dr. J. Geetha Reddy:-** Basically what happened is that certain records were not yet made available. Once the acquittance records upto 1989 are available, it will be easy. But acquittance records upto 1988 యిచ్చాడు. ఆ తరువాత యివ్వలేదు. అది వచ్చిన తరువాత కంప్లీటు చేసి రెండు మూడు వారాల్లో వారికి రిపోర్టు యిస్తాము.

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:- ఏ తేదీన అధికారిని నియమించారు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆ డేట్ ఏమైనా వుందా? When was the enquiry instituted by the Collector?

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:- ఆ యిన్‌కంప్లీటు రిపోర్టులో వున్న వివరాలు ఏమిటి?

Dr. J. Geeta Reddy:- I will start from the actual allegations in the paper dated 16-12-1988. There was an news item published in the Eenadu Paper. అదంతా ప్రిపేర్డ్ వుంది, తరువాత డిస్ట్రిబ్యూట్ చేయమంటే చేస్తాను·

Mr. Deputy Speaker:- Only substance will do.

డాక్టరు జె· గీతారెడ్డి:- ఎంక్వయిరీ వేశారు· ఎంక్వయిరీ జరుగుతూ వుంది· The information was prepared and submitted to the Collector on 11-1-1989.

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:- 1వ నెలలో వేస్తే యిది 4వ నెల· రెండు హాస్టళ్ల విచారణ చేయడానికి ఎంత టైము పడుతుంది?

శ్రీమతి కె· ప్రతిభా భారతి (ఇచ్ఛెర్ల):- అక్కడ ఫ్రాడ్ జరిగింది·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- You have no place to interfere. క్వశ్చన్ వేసిన వారు వున్నారు· You are an Ex-Minister, you must know it.

శ్రీ యం· రఘుమారెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు యిన్ఫర్మేషను చెప్పే పరిస్థితిలో లేరు·

డాక్టరు జె· గీతారెడ్డి:- నేను చెబుతాను, వినమనండి· The information was prepared and submitted to the Collector on 11-1-1989 and the District Collector has appointed the Special Officer on 24-1-1989 to go into the details of the problems of the students of the hostel. This is the D.O.Rc.No.A/16/89 Dt. 24.1.1989. The persons who made the allegations are the S.F.I. students. They have complained orally to the Legislature Committee on 15-12-1989. The Additional Revenue Divisional Officer had enquired into the matter. 24-1-89 అని చెబుతున్నాను· The Enquiry Officers are - 1. Additional Revenue Divisional Officer and 2. District Manager of Housing.

Mr. Deputy Speaker:- The Members are anxious to know when are you going to give the interim report?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- సంవత్సరము మీద మూడు మాసాలు అయింది.

డాక్టరు జె. గీతారెడ్డి:- వారు-అడిగింది చెప్పానుగదా. రెండు మూడు వారాల్లో వారికి ఫుల్ రిపోర్టు యిస్తానని చెబుతున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:- సంవత్సరము మూడు మాసాలు అయింది, రిపోర్టు రాలేదు. మంత్రిగారు చర్య తీసుకోవాలి.

**ఉర్దూ మీడియం పాఠ్య పుస్తకంలో జమ్మూ, కాశ్మీరు లేకుండా భారతదేశ పటం ప్రచురణ**

241-

*1129-సర్వశ్రీ ఎం. నరసయ్య (మైదారం), టి. జీవన్‌రెడ్డి, వై. రామకృష్ణుడు (తుని), బద్దం బాల్‌రెడ్డి, ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి (అలంపూర్), సిహెచ్. విద్యాసాగర్‌రావు:- మహిళ, శిశు సంక్షేమ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1989, ముద్రణలో ఉర్దూమీడియం నాల్గవ తరగతి పాఠ్య పుస్తకంలో భారతదేశంలో భాగముగా జమ్మూ, కాశ్మీరు లేకుండా భారతదేశ పటం వున్న విషయము వాస్తవమేనా;

(ఆ) ఆ పుస్తకం మొదట ప్రచురించినప్పుడు, 1987 సంవత్సరములో ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, 1989లో మరల ఆ తప్పిదాన్ని చేయుటకు గల కారణాలేవి; అందుకు బాధ్యులైన వారిపై తీసుకున్న చర్య ఏమి?

శ్రీమతి పి. శమంతకమణి (మహిళా, శిశు సంక్షేమ, సెకండరీ విద్యాశాఖ మంత్రి:- (అ) అవునండీ.

(ఆ) అవునండీ.

(ఇ) అజాగ్రత్తవలన, లోపభూయిష్టమయిన మ్యాపువున్న అదేప్లేటును ముద్రించ డానికి ఉపయోగించడమయింది. విచారణ పూర్తి అయింది. ఈ తప్పిదానికి బాధ్యులయిన ఫోర్‌మెన్, అసిస్టెంట్ ఫోర్‌మెన్‌లపై క్రమశిక్షణా చర్య తీసుకోవడం జరుగుతున్నది.

శ్రీ యం. నరసయ్య:- అధ్యక్షా, ఇది సామాన్యమైన .....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మా బాల్‌రెడ్డిగారు యిచ్చిన క్వశ్చన్‌ను కూడ దీనిలో కలిపారు.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- అధ్యక్షా, దీనిని పోస్ట్‌పోన్ చేయండి, లేకపోతే నాకు అవకాశం ఇవ్వండి.

శ్రీ యం. నరసయ్య:- ఇది సామాన్యమైనటువంటి విషయం కాదు. ఇది జాతి అంతటికి సంబంధించి, దేశమంతటికి సంబంధించింది. ఏదో ఒకసారి పొరపాటు జరిగిందంటే అది వెంటనే తెలుసుకొని సరిదిద్దవలసిన అవసరం వుండెను. కాని 1987లో జరిగిన యీ విషయాన్ని 1987లో ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినా, ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకోక పోవడముతో 1989లో కేరీడ్‌ఓవర్ అయింది. కేవలం ఉర్దూ పుస్తకాలలో యిలాంటి తప్పిదం జరిగింది. బహుశ: రెండవ తరగతి చదివే వారిలో కూడ భారతదేశ నైసర్గిక స్వరూపము తెలియని వారు లేరనుకుంటాను. దానిని ప్రింటు చేసేవారు, అంతకంటే బాగా చదువుకున్న వారు అయి వుంటారు. కేవలం పొరపాటు జరిగిందని మంత్రివర్యులు చెబుతున్నారు. కాని యిది పొరపాటు జరుగలేదు. తప్పకుండా, కావాలని దీని మీద మళ్లీ ఒక విధమైనటువంటి అల్లర్లు చెలరేగడానికి అని. నిజంగా హిందువులవరకు భారతదేశ నైసర్గిక స్వరూపం తెలుగుపుస్తకములో వచ్చి వుంటే చాలా అల్లరి జరిగేది .....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు క్లోజ్ చేయాలి.

శ్రీ యం. నరసయ్య:- మేము ఎన్నడు మాట్లాడలేదు. మాకు మాట్లాడడం వస్తుంది.

Mr. Deputy Speaker:- You must know etiquette.

శ్రీ యం. నరసయ్య:- మంత్రివర్యులు చెబుతున్నది అబద్ధం. దాని మీద ఎలాంటి చర్య తీసుకోలేదు. ఇప్పటికైనా దాని మీద సీరియస్ యాక్షను తీసుకుంటే తప్ప యిలాంటి తప్పులు ఆగవు. ఇప్పుడు జరిగిన దానికి ఎలాంటి చర్య తీసుకుంటారో స్పెసిఫిక్‌గా చెప్పమని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మినిస్టరుగారు, వాంటన్‌గా చేశారేమోననే అనుమానముతో చాలా మంది సభ్యులు అడుగుతున్నారు. అందుచేత మీరు ఆ యాస్పెక్టు కూడ చెప్పండి.

శ్రీమతి పి. శమంతకమణి:- గౌరవసభ్యులు చెప్పినట్లుగా హిందువులు, మహమ్మదీయులు అనే భేదం ఏమీ లేదు. భారతీయులమైన మనందరికి భారతదేశము ఎంతో గౌరవప్రదమైనది గనుక యిటువంటివి వుద్దేశపూర్వకంగా ఏవి జరుగలేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- భారతదేశానికి పాకిస్తాన్‌కు కూడ ఏమీ భేదం లేదంటారా మంత్రిగారు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నో, హిందూ మహమ్మదీయులకు ఏమీ భేధం లేదంటున్నారు.

శ్రీమతి పి. శమంతకమణి:- హిందూ దేశమని చెప్పాను. బహుశ: ఆయన ఎక్కడా పాకిస్తాన్‌లో విహరిస్తున్నాడేమో నాకు తెలియదు.

Sri Ch. Vidyasagar Rao:- I believe in Akhand Bharat.

శ్రీమతి పి. శమంతకమణి:- అధ్యక్షా, నాలుగవ తరగతి ఉర్దూ వాచకములో భారతదేశం పటం జమ్మూ అండ్ కాశ్మీరు లేకుండా ముద్రణ జరిగినట్లు కరారు చేసుకొన్న వెంటనే రాష్ట్రములోని అన్ని జిల్లా ప్రభుత్వ కార్యాలయపు మేనేజర్సుకు వాటి అమ్మకం నిలుపుదల చేస్తూ, నిలువ వున్న సదరు పుస్తకాలను హెడ్డాఫీసుకు త్రిప్పిపంపవలసిందిగా టెలిగ్రామ్స్ ద్వారా ఆదేశించడం జరిగింది. దాదాపు వారి వద్ద నుండి 9500 కాపీలు వెనక్కు వచ్చాయి. సదరు తప్పుడు పటం ముద్రించి వున్న పేజీని తొలిగించి భారతదేశములో జమ్మూ మరియు కాశ్మీరు ముద్రించిన సరైన పటం గల పేజీని వుంచడం జరిగింది. ఈ పుస్తకమును మీ వద్దకు పంపుతున్నాను. ఇది గత ప్రభుత్వ హయాములో 87వ సంవత్సరములో వచ్చింది. మరి ఆనాడు వారు నెగెటివ్ ప్లేట్‌ను డిస్ట్రాయ్ చేసి వుంటే యి పొరపాటు తిరిగి జరిగివుండేది కాదు. కేవలం ఆ పొరపాటు వల్ల - యినాడు - క్రింది స్థాయి ఉద్యోగుల అజాగ్రత్త వల్ల యిది జరిగింది. దానిని సరిదిద్దడం జరిగింది. మీ వద్దకు యి పుస్తకాన్ని పంపుతున్నాను.

(పుస్తకాన్ని అధ్యక్షులవారికి అందజేశారు)

(ఇంటరప్షన్)

**Mr. Deputy Speaker:-** The question is over.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, రెండు ప్రశ్నలు క్లబ్ చేసారు.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- అధ్యక్షా, దీనిని పోస్ట్‌పోన్ చేయండి లేకపోతే మాకు అవకాశం అయినా ఇవ్వండి. నాకు అవకాశం ఇస్తామని అన్నారు.

**Mr. Deputy Speaker:-** It is over.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- రెండు ప్రశ్నలు క్లబ్ చేసారు. శ్రీ బాల్‌రెడ్డిగారు వేరే ప్రశ్న వేసారు. కనుక వారికి ఒక సప్లిమెంటరీకి అవకాశం ఇవ్వండి.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- అధ్యక్షా, అధ్యక్షా.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- శ్రీ బాల్‌రెడ్డిగారూ, దయచేసి కూర్చోండి. రిప్లయి వచ్చేసింది. I have also suggested your suggestions to the Minister.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఒక సప్లిమెంటరీకి అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మరల వెనుకకు వెళితే ముందుకు వెళ్ళలేము. I have already gone to the next question.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఇది ముఖ్యమైన ప్రశ్న. శ్రీ బాల్‌రెడ్డిగారికి ఒక సప్లిమెంటరీ అడగడానికి అవకాశం ఇవ్వండి.

శ్రీ టి. బాల్‌రెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారి జవాబు తప్పుగా వచ్చింది, దాని వివరాలు నేను తెలియజేస్తాను. మీరు నాకు అవకాశం ఇవ్వండి. లేకపోతే పోస్ట్‌పోన్ చేయండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- లేదండి, దయచేసి దానిని అక్కడికి వదలివేయండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మీరు శ్రీ బాల్‌రెడ్డిగారికి అవకాశం ఇస్తానని చెప్పారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- లేదు. నేను ఇవ్వనని చెప్పాను. ఇస్తానని చెప్పలేదు. ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్. ప్రిన్సిపుల్ ప్రకారం ఇవ్వడానికి లేదు. మీరు దయచేసి ప్రిన్సిపుల్ ఫాలోకండి, డిసిప్లిన్ ఫాలోకండి.

శ్రీ టి. బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ఒక్క మాట మాట్లాడనీయండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి కూర్చోండి, మీరు మాట్లాడడానికి వీలులేదు.

శ్రీ టి. బాల్‌రెడ్డి:- ఇది దేశ ద్రోహం తలపెట్టిన విషయం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మాట్లాడడానికి లేదండి. వారు చెప్పింది మీరు అడుగుతారు కదా. మీకు ఇస్తే ఇంకొకరు అడుగుతారు కదా. దీనికి అంతం ఎక్కడ?

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- అధ్యక్షా, దీనిని పోస్ట్‌పోన్ చేయండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- పోస్ట్‌పోన్ చేయండి ఎందుకు, ఆన్సరు వచ్చేసింది. The point involved is very very simple.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఇది సీరియస్ ఇష్యూ. దీనిని పోస్ట్‌పోన్ చేయండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అపోజిషన్ అన్ని పక్షాల తరపున ఒక సభ్యుడు మాట్లాడండి.

శ్రీ టి. బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ఇది దేశ భద్రతకు సంబంధించినటువంటి విషయం. అధ్యక్షా, ఇది 1980 నుంచి ముద్రణ జరుగుతున్నది. 1987లో అసెంబ్లీలో మాజీ శాసన సభ్యుడు శ్రీ ఎ. నరేంద్రగారు ఈ ఇషూను రెయిజ్ చేసారు. భారతదేశంలో జమ్మూ కాశ్మీరు ఉన్నటువంటి చిత్రపటం ఏదైతే ఉందో దానిని తొలగించివేసి అంటే తలను తొలగించి మొండాన్ని పెట్టినట్లు చేసారు. ఆ విషయాన్ని అసెంబ్లీ దృష్టికి తీసుకొని వస్తే 1989లో కూడా రీప్రింటులో అది తీసుకొని రావడం జరిగింది. ఇది ఎందుకు జరిగిందనే విషయం వచ్చినప్పుడు అపరేటర్సు మీద చర్య తీసుకొంటున్నామని అంటున్నారు. నేను మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఇది అపరేటర్సు చేసిన విషయం కాదు. ఉర్దూ అకాడమీ సంస్థలో

ఈ భారతదేశ పటాన్ని కావాలని దేశద్రోహం తలపెట్టడం పాకిస్థాన్‌కు అమ్ముడుపోయా? ఈ రకంగా చేసినటువంటివారి మీద ఇంతవరకు చర్య తీసుకున్నారా? గత 10 సంవత్సరాలనుంచి చర్య తీసుకోలేదు· 1987లో మేము సభ దృష్టికి తీసుకొని వచ్చినదాని మీద కూడా చర్య తీసకోలేదు· ఇప్పుడు వారి పేర్లు ఏమిటి? ఉర్దూ అకాడమిలో చేసినటు వంటి పటాన్ని ముద్రణ చేసారు· ఉర్దూ ఎకాడమీ ఎందుకు వేసింది? ఎందుకు దేశద్రోహం తలపెట్టింది? వారిమీద చర్య తీసుకోవాలని నేను డిమాండు చేస్తున్నాను·

శ్రీ మహమ్మద్ జానీ:– ఉర్దూ అకాడమీ అంటారేమిటి?

శ్రీ బి· బాల్‌రెడ్డి:– జానీగారిని విచారణ పెట్టమనండి·

డాక్టర్ ఎమ్· చెన్నారెడ్డి:– గౌరవసభ్యుడు ప్రకటించిన అభిప్రాయాలతో నేను ఏకీభవిస్తున్నాను· ఇది బాధాకరమైనది· పొరపాటు అయింది· ఇదివరకు 1985లో, 1989లో – ఇవన్నీ జరుగుతూ వచ్చినాయి· గతసారి జరిగినప్పుడు విచారణ చేసారు· విచారణ పూర్తి అయ్యేలోగా అతను చనిపోయాడు· కనుక ముందు చర్య తీసుకునే ప్రశ్న రాలేదు· ఇప్పుడు ఏదైతే జరిగిందో దానిని సరిదిద్ది యాక్షను తీసుకుంటాము విచారించి·

## స్వల్పవ్యవధి ప్రశ్న – వాగ్రూప సమాధానములు

### విశాఖపట్నంలో కేంద్రరంగ సంస్థల వలన కాలుష్యము

నెం· 1692–ఎల్· శ్రీ జి గురునాధరావు (పెందుర్తి):– గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) విశాఖపట్నంలో కేంద్రరంగ యూనిట్ల నుండి వెలువడే కాలుష్యం మూలంగా విశాఖపట్నం చుట్టుప్రక్కల గ్రామ ప్రజలు అనారోగ్యంతో బాధ పడుతున్నారన్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, కాలుష్య నివారణకు ప్రభుత్వం తీసుకొన్న చర్యలేమిటి?

డా· ఎం· చెన్నారెడ్డి:– (అ) అవునండీ·

(ఆ) మెసర్సు హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషను లిమిటెడ్‌కు సంబంధించి, ప్రస్తుతం వున్న వ్యర్థపదార్థాల శుద్ధి ప్లాంటు వ్యర్థ పదార్థాలను చేయడంలో కనీస నిర్దేశిత ప్రమాణాల మేరకైన పనిచేయలేకపోతున్నది· ఆంధ్రప్రదేశ్ కాలుష్య నివారణ బోర్డు ఉత్తరువుల మేరకు, పెట్రోలియం పరిశ్రమనుండి వెలువడే వ్యర్థపదార్థాలను సముద్రంలోకి వదలిపెట్టే ముందు వాటిని కనీస జాతీయ ప్రమాణాల స్థాయికి శుద్ధి చేసేందుకుగాను రూ· 4·22 కోట్ల వ్యయం కాగల వ్యర్థపదార్థాలను శుద్ధిచేసే పథకాన్ని ప్రతిపాదించింది·

కాలుష్య నివారణ బోర్డు నిర్దేశించిన ఖచ్చితమైన ప్రమాణాలను పాటించేందుకుగాను సల్ఫర్ రికవరీ యూనిటును కూడా పరిశ్రమ స్థాపించాలని ఉద్దేశించింది.

2. మెసర్స్ హిందుస్థాన్ జింక్ లిమిటెడ్‌కు సంబంధించి, ఈ పరిశ్రమ అన్ని హంగులతోను వ్యర్థ పదార్థాలను శుద్ధిచేసే ప్లాంటును నిర్మించింది. శుద్ధిగావించిన వ్యర్థ పదార్థాలను మహాద్రిగడ్డ మురుగుకాలువలోకి వదలడం జరుగుతుంది. ట్రీన్డ్ ఎఫ్లుయంట్స్ డ్రైన్స్‌కు ఏర్పాటు చేయడం ద్వారా వ్యర్థ పదార్థాలు పొర్లి పారడాన్ని అరికట్టేందుకు చర్య తీసుకోవడం జరిగింది. ప్రస్తుత డీడస్టింగ్ యూనిటును ఆధునీకరించాలని, బ్లాస్ట్ ఫర్నేస్‌ను మార్చాల్సిందని పరిశ్రమను కోరడం జరిగింది. ఈ షరతులను పరిశ్రమ పాటిండంలో విఫలమైనందున, ప్రభుత్వం, 1986 పరిసరాల (పరిరక్షణ) చట్టం క్రింద షోకాజ్ నోటీసును జారీచేసిన తర్వాత, నిర్దిష్ట గడువు కార్యక్రమాన్ని ప్రకటించి దానిని అమలు పర్చాలన్న షరతుతో 8–7–89న తాత్కాలిక ఆదేశాలను జారీచేసింది.

పరిశ్రమ తీసుకోవలసిన చర్యలను 1991 ఏప్రిల్‌లోపే అమలు పరచడం కోసం నిర్దిష్ట గడువు కార్యక్రమాన్ని సమర్పించి రూ. 4.5 కోట్ల కాలుష్య నివారణ యంత్రాల సరఫరా కోసం ఆర్డరు చేసింది.

శ్రీ కె. ప్రభాకరరావు:– వైజాగ్‌లో ఉన్న చాలా సెంట్రల్ సెక్టార్, ప్రయివేటు పరిశ్రమలలో పొల్యూషన్ కంట్రోల్ బాగానే చేయడానికి ప్రయత్నం చేస్తున్నాను. మేము కూడా కమిటీలో వెళ్లి పరిశీలించాము. ఓర్ కన్వేయర్ బెల్ట్ సిస్టం కవర్ చేసినప్పటికి కూడా లైట్ It is causing lot of pollution. పాత లైట్ హౌస్ దాకా డస్ట్ వస్తున్నది – చుట్టుపక్కల అంతా డస్ట్ పడుతున్నది. Inspite of several complaints nothing seems to have been done. కాబట్టి దాని పైన కొన్ని చర్యలు తీసుకుని స్ట్రిక్ట్‌గా అమలు చేయాలని కోరుతున్నాను. కోల్ దిగుమతి చేసుకుని షిప్ యార్డ్‌లో స్టాక్ చేస్తున్నారు. దానిని ఇంకొక చోటికి మారిస్తే తప్ప – లేకపోతే దాని డస్ట్ పట్టణంలో న్యూసెన్స్ క్రియేట్ చేస్తున్నది. ఆ యార్డ్‌ను అక్కడ నుంచి మారుస్తారా?

డా ఎమ్. చెన్నారెడ్డి:– వైజాగ్‌లోని ఈ రెండు పరిశ్రమల గురించి వివరాలు చెప్పాను. గౌరవసభ్యులు డీడస్టింగ్ సరిగ్గా జరగడం లేదని చెప్పిన దానితో ఏకీభవిస్తున్నాను. దానిని కంట్రోల్ చేసేందుకు ఇంకా అదనంగా జరగాల్సిన వాటిని చూసుకోమని పొల్యూషన్ బోర్డుకు ఆదేశాలు ఇస్తాము.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– దీనికి సంబంధించినవే ముఖ్యమంత్రిగారు శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉన్నవి ఇంకా కొన్ని ఉన్నాయి – వారి దృష్టికి తెస్తున్నాను. ఖమ్మం జిల్లాలో భద్రాచలం పేపర్ మిల్ నుంచి పోయే నీరు గోదావరిలో కలిసి పొల్యూషన్ జరుగుతున్నది. అట్లాగే పాలేరులోని తెలంగాణా పేపర్ మిల్ నుంచి ఏట్లోకి వదిలిపెడుతున్నారు. పాల్వంచలోని థర్మల్ స్టేషన్ నుంచి యాషెస్ పొలాల మీద

పడుతున్నది, పొలాలకు నష్టం జరుగుతున్నది. వీటిని ముఖ్యమంత్రిగారు గమనంలోకి తీసుకుని, పొల్యూషన్ కంట్రోల్ చేసే విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవడం లేదు కనుక వారిప్పు కఠిన చర్యలు తీసుకుంటారా? పొల్యూషన్ నివారించేందుకు చర్యలు తీసుకుంటారా? ముఖ్యమంత్రి శ్రద్ధ ఉంచి హౌసులో వాగ్దానం చేయమని కోరుతున్నాను.

డా. ఎమ్. చెన్నారెడ్డి:- గౌరవ సభ్యులు చెప్పినటువంటి విశాఖపట్నానికి దూరంగా ఉన్న విషయం. వారు చెప్పింది చాలా ముఖ్యమైనది. భద్రాచలం పేపర్ మిల్లులో గాని, ప్రయివేటులో గాని, పబ్లిక్ సెక్టారులో గాని ఇంకా కొంత కట్టుదిట్టం చేసి, డిసిప్లిన్ జరిగేట్లు రిపోర్టు తెప్పించుకుని, తగిన చర్యలు తీసుకోడానికి ప్రయత్నం చేస్తాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- స్వల్ప వ్యవధిప్రశ్న - వాగ్రూప సమాధానములు ముగిసినవి. తరువాతి అంశానికి వెళ్ళడానికి ముందు - రోశయ్యగారు ఒక స్టేట్‌మెంట్ చేస్తారు.

## ఆర్థిక శాఖామంత్రి ప్రకటన
## 1990 జూన్‌లో జరుపబోవు ఇంటర్‌మీడియేట్ పబ్లిక్ పరీక్ష గురించి.

Sri K. Rosaiah:- Sir, it is a small statement with regard to Intermediate Public Examination to be conducted in June, 1990.

It is observed that many students fail in one Paper marginally even though they passed in other Papers. They have to appear for supplementary examination to get the Pass Certificate. But, they are loosing one academic year, since they have to seek admission only in the succeeding academic year. They not only, loose one academic year but become idle in their important period of life.

To help these students save the academic year, the Board of Intermediate Education has started an innovative scheme of examination by holding "instant examination", immediately after the publication of II Year Annual Examination results. Generally the annual examination results are being released in the month of May. Instant examination was conducted in the second week of June last year and the results of instant examinations were published before July, to help the students to prosecute higher studies without loss of one academic year. This scheme is the first of its kind in the country.

Last year out of 37,342 candidates appeared for instant examination, 25,375 passed (67.95 percent)) Since, the instant examination proved to be beneficial to many students who failed in one Paper, this year also it is proposed to conduct "instant examination" in the end of second or third week of June, 1990.

అధ్యక్షా, దీనికి తోడుగా ఈ సంవత్సరం ఇన్‌స్టెంట్ ఎగ్జామినేషన్ కండక్ట్ చేస్తూ, వచ్చే సంవత్సరం ఒక కొత్త ఆలోచన - ఇన్‌స్టెంట్ ఎగ్జామినేషన్ పెట్టినా కూడా కొంత ఖర్చు అవుతుంది, దానికి కొంత ఎఫర్ట్ పెట్టాలి, పేపర్ లీకేజీ లేకుండా చూసుకోవాలి - ఇవన్నీ ఉన్నాయి. నార్మల్ ఎగ్జామినేషన్ - అంటే, ఒక పేపర్‌లో ఫెయిల్ అయినా, ఇంటర్ విద్యార్థిని బి.ఏ. లో చేరి స్టడీ కొనసాగించడానికి అనుమతిస్తూ, ఫస్ట్ పరీక్ష జరిగేప్పుడు దీనిని జరిపించవచ్చు అనే స్థూలమైన ఒక ఆలోచన ఉంది. సమగ్రమైన పరిశీలన జరిపిన తరువాత ఈ ఆలోచన బాగుంటుందని అనిపిస్తే నెక్స్ట్ ఇయర్ నుంచి ఆ పద్ధతి ప్రవేశ పెడ్తామని మనవిచేస్తున్నాను.

## సభా కార్యక్రమము

శ్రీ ఏ. మాధవరెడ్డి:- అధ్యక్షా, xxx

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మాధవరెడ్డిగారూ .....

శ్రీ ఏ. మాధవరెడ్డి:- xxx

Mr. Deputy Speaker:- This is not an urgent public matter.

శ్రీ ఏ. మాధవరెడ్డి:- xxx

శ్రీ మహమ్మద్ జానీ:- మిస్టర్ డెప్యూటీ స్పీకర్ సర్.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జానీగారూ, కూర్చోండి ..... This does not come under 'Zero Hour' You are misusing the zero hour. This will not go on record. మాధవరెడ్డిగారికి మైక్ విత్‌డ్రా చేస్తున్నాను. ఇంకెవరైనా జీరో అవర్‌లో ఏదన్నా రైజ్ చేస్తే చేయండి.....

Sri K. Prabhakara Rao:- Is this matter of public importance?

Mr. Deputy Speaker:- This is misuse of zero hour. It will not go on record. Mr. Madhava Reddy's statement will not go on record.

---

*Expunged as ordered by the Chair.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, మనం బి.ఏ.సి.లో వాస్తవానికి జీరో అవర్ ఉండవద్దు అనే ధోరణిలో ఆలోచించకపోయినా డిస్కస్ చేద్దాము అనుకొన్నాము - లేటెస్ట్‌గా ఉన్న విషయాలు ఒకటి రెండు రోజుల క్రిందటి విషయాలు ఉంటే జీరో అవర్‌లో రెయిజ్ చేద్దాము అనుకొన్నాము. ఇది ఎక్కడ జీరో అవర్‌లో వస్తుంది? నేను మిగతా ప్రతిపక్ష నాయకులను కూడా కోరుతున్నాను - Is it according to our agreement that we have reached in the B.A.C. Kindly come to the rescue of the House.

Mr. Deputy Speaker:- The subject itself shows that it does not come under 'zero hour'. It is not permissible.

Sri D.K. Samarasimha Reddy:- If he thinks that anybody has mislead the House there are so many forums available, under the Rules. He should resort to that. Why do you waste Legislature time here?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇన్‌కన్వీనియెన్స్ ఉందనుకుంటే - Yes, you have got somany remedies. Zero hour is available only. Please resume your seat Mr. Madhava Reddy. It is irrelevant.

(Interruptions)

This cannot be raised under zero hour. చేతులు ఊపటం తగ్గించండి చంద్రబాబునాయుడుగారూ - చేతులు ఊపటం ఇక్కడ మంచిది కాదు - తగ్గించండి దయచేసి....

(ఇంటరప్షన్స్)

Mr. K. Vidyadhara Rao, Have you anything to raise under zero hour?

(ఇంటరప్షన్)

20. శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం):- వారు చేస్తే ఒక రూలు, మేము చేస్తే ఒక రూలా?

Sri D.K. Samarasimha Reddy:- I would even appeal to the other leaders of opposition to come to the rescue of the House. Let us adhere to the agreement in B.A.C. Let us not drive away beyond the scope of agreement. I am surprised, what was agreed in BAC, and what points they are raising here?

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- విద్యాధరరావుగారు జీరో అవర్‌కు సంబంధించి ఎటువంటి పబ్లిక్ ఇస్యూ రెయిజ్ చేయాలో తమరికి తెలుసు. అటువంటివి ఏమైనా వుంటే రెయిజ్ చేయండి.

శ్రీ కె. విద్యాధరరావు:- ఒక ప్రెసిడెంటు క్రియేట్ చేసిన తర్వాత ఇది ఎవరూ అడిగింది కాదు. పెట్టింది కాదు. ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు ఏవో ప్రకటనలు చేశారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వాటికి వీటికి ఇక్కడ సంబంధమేమిటి?

శ్రీ కె. విద్యాధరరావు:- నన్ను చెప్పనివ్వండి. నన్ను పూర్తి చేయనివండి. మీరు ప్రశ్నలు వేస్తారేమిటి? నేను చెప్పేదేమిటంటే .....

Mr. Deputy Speaker:- I can allow only relevant matters. but not irrelevant matters. ఈ ఇర్రెలివెంట్ మ్యాటర్ వస్తే నేనే ఆపాలి.

శ్రీ కె. విద్యాధరరావు:- మీరు ఎంత కాలము ఆపుతారు సార్? How can you choke the voice of Opposition?

Mr. Deputy Speaker:- It is not choking the voice. You are must uncharitable.

Sri K. Vidyadhara Rao:- I am not at all uncharitable. However, this is the declaration.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అవకాశాన్ని యూజ్ చేసుకుంటూ, ఆరోపణలు చేస్తారేమిటండీ?

(ఇంటరప్షన్స్)

Sri D.K. Samarasimha Reddy:- I would appeal to Mr. Vidyadhara Rao let us adhere to the agreement reached in BAC. They are not in a mood even to hear my appeal. What am I to do?

Sri K. Vidyadhara Rao:- There is an allegation against a Cabinet Minister. He has to clarify.

Sri D.K. Samarasimha Reddy:- Now the point is simple, Sir, According to them the declaration made by one of the Ministers is not correct and that the Minister has mislead the House. There are other forums available under the Rules of the House. They can take recourse to that.

(Interruption)

So, you do not want to have recourse. I am sorry to hear from the Hon'ble Member that

(Interruption)

So, you do not want to have recourse. I am sorry to hear from the Member that 'rule'.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- రూలు ఏమిటండి?...

(ఇంటరప్షన్స్)

రూలు ఏమిటండీ అంటే, ఏమిటండీ? ఇది సభనా లేకపోతే ఏమిటిది?

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రూలు లేకుండా ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు ఇక్కడ మాట్లాడడానికి వీలు లేదు. రూలు ప్రకారం మాట్లాడాలి.

(ఇంటరప్షన్స్)

ఆ స్టేట్‌మెంట్‌లో ఇన్‌కన్సిస్టెన్సీ అనే దానికి మాత్రం అవకాశం ఇవ్వనండి. మీరు ఇంకా ఏమైనా పబ్లిక్ ఇష్యూ రెయిజ్ చేయదలచుకుంటే రెయిజ్ చేయండి.

Sri K. Vidyadhara Rao:- The Government is being cheated on financial account, so they are bringing the matter to the House. ప్రభుత్వమునకు అధిక ధనం నష్టం జరిగింది.

Mr. Dy. Speaker:- There are other provisions under which it can be raised. It does not come under 'zero hour'. There are other forums.

శ్రీ కె. విద్యాధరరావు:- జీరో అవర్ మంటె, you have suspended in BAC all the Rules and permitted zero hour.

Mr. Dy. Speaker:- This is not an urgent matter. Nothing will go on record.

Sri D.K. Samarasimha Reddy:- I would appeal to the other leaders of opposition to come to the rescue. This is not the way of conducting....

Mr. Deputy Speaker:- I appeal to the TDP Members first to observe discipline and speak only one at a time.

(Interruptions)

ఆ సబ్జెక్టుకు మాత్రం అవకాశం ఇవ్వను. You cannot misuse the House for your own purposes.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:- మీరు డిసిప్లిన్ లేదనే పదాలు వాడవద్దు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీ జబర్దస్తీ ఇక్కడ సాగదు. దయచేసి జబర్దస్తీ తగ్గించండి. ఇక్కడ రూల్సు ప్రకారం ప్రొసీడ్ అవుతాము. నాగేశ్వరరావుగారు. Do you beleive what he is raised comes under Zero Hour?

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, అధ్యక్షా, ...

(ఇంటరప్షన్స్)

Sri D.K. Samarasimha Reddy:- Sir, one at a time.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I want to. ....

Sri G. Muddukrishnama Naidu (Puttur):- You must give. ..

Mr. Dy. Speaker:- I want you to stop this bullying tactics.

Sri P. Ashok Gajapathi Raju:- You are bullying.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. నాగేశ్వరరావు:- మొన్న బి.ఏ.సి. జరిగింది. చంద్రబాబునాయుడుగారి మీద రెయిజ్ చేసినప్పుడు కూడా, మనం సభ్యులకు, నోటీసు ఇవ్వకుండా, రెయిజ్ చేయడం తప్పు అనే అభిప్రాయమే చెప్పినాము. ఆ రోజు కూడా మేము వ్యతిరేకించినాము. వారి మీద చేసిన దానికి పర్సనల్ స్టేట్‌మెంట్ ఇచ్చేదానికి, నోటీసు ఇచ్చి చేయాలని ఒక అంగీకారానికి వచ్చినాము తరువాత. ఎవరిమీద ఎవరు ఆరోపణలు చేసుకోదలచుకొన్న నోటీసు ఇచ్చి చేస్తే మంచిది అన్నది నా అభిప్రాయం. మొన్న ఒక అంగీకారానికి వచ్చినాము. చంద్రబాబునాయుడుగారి మీద చేసినప్పుడు మేము ఇదే అభిప్రాయాన్ని వెలిబుచ్చినాము. చివరకు వారికి ఎక్స్‌ప్లెయిన్ చేయడానికి అవకాశము ఇచ్చాము. నోటీసు యిచ్చి చేస్తే మంచిదని నాకున్న అభిప్రాయం. మీరు ఏద్కైనా రూలింగ్ ఇస్తే అదర్ మేటర్‌కు పోవడానికి మేము కూడా జీరో అవర్‌లో రెయిజ్ చేయాలి అంటే - అందువల్ల దయచేసి వారిని చెప్పాలని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇక్కడ 281 ఒకటే అడ్డం కాదు·

(ఇంటరప్షన్స్)

ఇది రొటీన్ కోర్సులో రూల్స్ ప్రకారం తీసుకు రావమ్ము తప్పు· ···

(ఇంటరప్షన్స్)

Sri D.K. Samarasimha Reddy:- There is a method and manner of raising issue before the House. If this type of conduct prevails and bullying tactics is there. ....

(Shouts and counter shouts)

(ఇంటరప్షన్స్)

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- ఏమన్నాడు?

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి లెజిస్లేచర్ మినిష్టరుగారిని మాట్లాడనీయండి·

Sri D.K. Samarasimha Reddy:- Particularly, the conduct of Mr. Ashok Gajapathi Raju and Mr. Muddukrishnama Naidu is reprehensible. They are not only defying the Chair, but they have been using unparliamentary words on the floor of the House. Under Rule 300, I have to seek recourse if they do not mend themselves and behave properly on the floor of the House according to rules. We want to go according to Rules.

(Interruptions)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- విద్యాధరరావుగారు మీరే కాదండి· 294 మంది ఎలెక్ట్ అయ్యారండి·· చంద్రబాబునాయుడుగారు మీరే కాదండి 294 మంది ఎలెక్ట్ అయ్యారు·

(ఇంటరప్షన్స్)

విద్యాధరరావుగారు మీరు మాట్లాడుతూ వుంటే మీ వెనుక నుంచి జబర్దస్తీ చేస్తారేమిటి?

(ఇంటరప్షన్స్)

Let the House come to order.

(ఇంటరప్షన్స్)

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:- అన్నారా? ఎవరన్నాడు?

(ఇంటరప్షన్స్)

Sir, as far as Mr. Ashok Gajapathi Raju is concerned, he has defied the Chair. I want the Chair to take proper action; and so far as Mr. G. Muddukrishnama Naidu is concerned, he has behaved in a reprehensible manner. He has no respect or regard for the Rules or the Constitution. He has no right to remain in this House. Sir, with your permission, under Rule 300.

I beg to move:

"That he (Mr. G. Muddukrishnama Naidu) should be suspended for the rest of the Session from this House".

Mr. Dy. Speaker:- Motion moved.

Sri D.K. Samarasimha Reddy:- Sir, he has to immediately vacate the House. He has to be removed from the House. He should be thrown out....

(Interruptions)

(Hon'ble Members from both sides were on their legs drawing the attention of the Chair.)

Sri K. Rosaiah:- Sir, now the Motion is before you. It is to the Chair to decide. యిది ఒక రోజు కాదు. రోజూ యిది అంతా ఇక పథకం ప్రకారం జరుగుతున్నది.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:- నాకు మైకు యివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- తమరు కూర్చోండి. I want to hear from Sri B. Venkateswara Rao please. Let him speak.

శ్రీ పి. అశోక గజపతిరాజు:- పాయింట్ ఆఫ్ ఆర్డరు. ...

Mr. Dy. Speaker:- No permission for not only your point of Order but also for your behaviour....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- చేయండి. చేయండి. ఎంత కాలం చేస్తారో...

శ్రీ కె. విద్యాధరరావు:- మోషను మూవ్ చేసే అధికారం మీకుంది. కాని మంత్రిగారికి లేదు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- మంత్రులు ఎందుకు భయపడతారు.

Sri D.K. Samarasimha Reddy:- Sir, I have a right to move whenever there is much an occasion as Legislative Affairs Minister. Sir, first of all with the permission of the Chair I have moved that he should be sent out of this House. He has no right to remain in this House.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ముందు వెంకటేశ్వరరావుగారి అభిప్రాయం విననివ్వండి.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I have to given an opportunity.

Sri D.K. Samarasimha Reddy:- Sir, he has categorically used a word "Rascal Ministers" here. He has no respect and regards to this House. He has no right to remain in this House. He has to be removed. He has no right to remain in this House. He must be sent out. Sir, we are acting with great restraint. We have been strictly adhereing to the Rules. This is a Resolution moved by me.

శ్రీ కె. విద్యాధరరావు:- వెంకటేశ్వరరావుగారికి మీరు మైక్ యిచ్చారు. మంత్రిగారికి ఎవరు మైక్ యిచ్చారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వెంకటేశ్వరరావుగారి అభిప్రాయం తెలుసుకోదలచాను.

శ్రీ కె. విద్యాధరరావు:- తమరు మూవ్ చేయమని పర్మిషను యివ్వకుంటే మూవ్ చేసే అధికారం మంత్రిగారికి లేదండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ఈ సభలో ఆ నాడు శ్రీ చంద్రబాబునాయుడు గారి మీద వచ్చినప్పుడు మనమంతా కూర్చుని ఒక నిర్ణయానికి వచ్చాము. సభ్యులుగా

ఉన్నప్పుడు వారి మీద ఏద్నైనా వచ్చినప్పుడు నోటీసు లేకుండా చదవడానికి అంగీకరించ కూడదని నిర్ణయానికి వచ్చాము· యిప్పుడు వారు చదివారు· తప్పు అని అంటున్నాము· వారు నోటీసు యివ్వవలసి ఉండే అట్లాగ నోటీసు యివ్వకుండా చదవకూడదు· దానిమీద రూలింగు యివ్వాలి· తమరు చెప్పిన దానితో నేను ఏకీభావిస్తున్నాను· రెండవ విషయం ఏమిటంటే ఆనాటి బి·ఏ·సిలో చాలా స్పష్టముగా మాట్లాడుకున్నాము· లీడరు లేచినప్పుడు సభ్యులు కూడా లేస్తున్నారు·

శ్రీ పి· అశోక గజపతిరాజు:– మైకు యివ్వనప్పుడు ఏమి చేయమంటారు·

శ్రీ టి· వెంకటేశ్వరరావు:– నన్ను మాట్లాడనివ్వండి· లీడరు లేచినప్పుడు సభ్యులు లేస్తున్నారు· అది సరియైనది కాదు· డెప్యూటీ లీడరుకు మాట్లాడడానికి అవకాశం యివ్వండి· నోటీసు యివ్వకుండా మాట్లాడిన దాని మీద తమరి రూలింగు యివ్వండి· ··· ఏమిటండి నన్ను మాట్లాడనివ్వండి· మనం అనుకున్న నిర్ణయానికి విరుద్ధముగా యిక్కడ జరగడం అనేది నాకు యిష్టం లేదు· మా పార్టీ అంగీకరించదు కూడా· నోటీసు లేకుండా చదవకూడదు ఎంత లావు మాటరు అయినా····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీ అభిప్రాయం చెప్పారు· జీరో హావర్‌లో సబ్జెక్టు రైజ్ చేసిన దాని మీద మీ అభిప్రాయం చెప్పారు· ఎలా ఫేసిన తరువాత రెసిస్టు చేస్తూ చాలా తీవ్రమైన మాటలు వాడుతున్నారు· ఫియర్‌ఫుల్ గెస్చ్యర్స్ వాడుతూ – అనేటు వర్డ్సు మాటలు అన్నట్టు – I did not here personally అవి నోటీసుకు వచ్చి మంత్రిగారు ఈ ఇస్యూ రైజ్ చేశారు·

శ్రీ టి· వెంకటేశ్వరరావు:– తమరు మాట్లాడేటప్పుడు ఇంటరప్టు చేయడం మంచిది కాదు· తమరు రూలింగు యివ్వాలని కోరుతున్నాను· అనుకున్న దానికి విరుద్ధముగా సభ్యులు మాట్లాడినా దానికి మేము బ్కెండు కాము· సరియైనది కాదు· లీడరు లేచినప్పుడు సభ్యులు లేచి మాట్లాడకూడదు· అందరూ లేవకూడదు·

(ఇంతలో శ్రీ యం· ఓంకార్ మాట్లాడడానికి లేచారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– యిక యిక్కడితో దీనిని వదలండి· మీకు యిస్తే మొత్తం అంతా తిరగవలసిన అవసరం వస్తుంది·

శ్రీ యం· ఓంకార్:– నేను చెప్పది వినండి· విషయం పనికి రాదని చెప్పకండి· నేను చెప్పేది వినండి·

డాక్టరు యం· చెన్నారెడ్డి:– నోటీసు యివ్వకుండా యిటువంటి విషయం రైజ్ చేయడం మంచిది కాదని వెంకటేశ్వరరావుగారు చెప్పిన అభిప్రాయంతో నేను కూడా ఏకీభవిస్తున్నాను· దీన్పై తమరు రూలింగు యివ్వండి· గట్టిగా పట్టుపట్టి ఉండాల్సింది· వారు వినకపోతే మీకున్న అధికారాన్ని మీరు తీసుకోవాలి· రెండవ విషయం ఆగ్రహానికి అంతు ఉండాలి· ఉద్రేకానికి అంతు ఉండాలి· ".రాస్కెల్ మినిష్టరుస్" అని తిట్టడం – చెప్పడానికి సిగ్గుగా ఉండే పదము·

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి నిశ్శబ్దముగా ఉండండి. లీడరును మాట్లాడ నివ్వండి.

డాక్టరు యం. చెన్నారెడ్డి:- కాబట్టి ఈ విధంగా రియాక్టు కావడం "రాస్కెల్ మినిస్టర్సు" అనే పదము నాయుడుగారు వాడారని చెప్పారు. వాడలేదనే మాట చెప్పమనండి. క్షమాపణ కోరుకోమనండి. రిజల్యూషను విత్‌డ్రా చేసుకుంటాము. Mr. G. Muddu Krishnamma Naidu should tell.

శ్రీ కె. విద్యాధరరావు:- దయచేసి 'రాస్కెల్ మినిష్టర్సు' అని ఎవరూ వాడలేదు. సభా నాయకులు గుర్తించాలి. అది క్షమించరాని విషయం. అది ఎవరూ కాదనరు.

డాక్టరు యం. చెన్నారెడ్డి:- నేను నేరుగా ముద్దు కృష్ణమనాయుడుగారి పేరు చెప్పాను. ఎవరి పేరు చెప్పలేదు. దయచేసి ఎవరిని మధ్యన లేకుండా - వారినే చెప్పమనండి. విత్‌డ్రా చేసుకుంటాము.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- అధ్యక్షా .....

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా,......

Sri K. Rosaiah:- Sir, please put it to vote. మా రిజల్యూషను తప్ప రెండవది చర్చించకూడదు. అది తప్ప చర్చించడానికి వీలులేదు; మా రిజల్యూషను ఓటింగుకు పెట్టండి. పార్టీ ఎక్స్‌ప్లనేషను అక్కర లేదు. మేము వినడానికి సిద్ధంగా లేము. ఏమిటి చెప్పేది కథ .....

Shri D.K. Samarasimha Reddy:- Sir, the point is very simple. My point is very simple. Either Mr. Muddukrishnama Naidu must tender his explanation and withdraw it or tender his apology to this House. Or he must be ... the Resolution must be immediately put to vote. Sir, nothing else other than this please.

Mr. Deputy Speaker:- Let him first answer. I want Mr. G. Muddukrishnama Naidu to explain. We will not allow others. This is about the dignity of the House.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- తమరితో మనవిచేస్తున్నాను. Sir, we will not allow just to go on like this. Our submission is - I will not allow him ... there are only two things..... అనలేదు, అనలేదు అని చెప్పమనండి. క్షమాపణ చెప్పమనండి. విత్‌డ్రా చేసుకుంటాము. మాకు అభ్యంతరం లేదు.

(Interruptions)

(Mr. Deputy Speaker was on his legs to bring the House into order as some of the Hon'ble Members were on their legs and shouting)

(ఇంటరప్షన్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- విద్యాధరరావుగారూ, ముద్దు కృష్ణమనాయుడుగారు అన్న మాటల గురించి ఆయనే ఎక్స్‌ప్లెయిన్ చేయడం భావ్యము. తక్కిన వేరే విషయాల గురించి ....

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:- నో నో నేను పూర్తి చేయకుండా మధ్యలో వారు అడ్డు పడ్డారు. కనుక నాది పూర్తి అయ్యేవరకు ముద్దు కృష్ణమనాయుడిని మాట్లాడమనడం ధర్మం కాదు ...

(ఇంటరప్షన్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- (తన స్థానంలో నుంచి లేచి) - మీరు పాయింటాఫ్ ఆర్డరు గురించి మాట్లాడుతూ వుంటే, మధ్యలో ముద్దుకృష్ణమనాయుడుగారి ఇష్యూ వచ్చింది. మధ్యలో వచ్చిన ముద్దుకృష్ణమనాడయుడుగారి మీద మంత్రిగారు రెజల్యూషన్ మూవ్ చేశారు. అందువల్ల, మధ్యలో వచ్చిన ~~ఇష్యూ ముందు డిస్పోజ్~~ చేయాలి. ముద్దు కృష్ణమనాయుడుగారి అభిప్రాయం తెలుసుకోవాలి. వారు ఆ మాట అన్నారా, లేదా అని వుంటే ఒకటి, అనకపోతే మరొకటి ...

(ఇంటరప్షన్)

శ్రీ కె. విద్యాధరరావు:- ముఖ్యమంత్రిగారు నన్ను ఇంటరప్ట్ చేశారు. ఇది ప్రజాస్వామ్యము కాదు. ముందు నేను చెప్పేది వినండి. తరువాత, మీ రూలింగ్ ఇవ్వండి.

(ఇంటరప్షన్)

Mr. Deputy Speaker:- I want Mr. Naidu to explain as to whether he has told it or not. Other than this, nothing will go on.

Sri D.K. Samarasimha Reddy:- Sir, Nothing other than this. That is what I submit. Nothing other than this to go on record Sir. This is our submission to the Hon'ble Chair.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:- నేను మాట్లాడుతుంటే, ఇంటరప్ట్-చేయడం జరిగింది.

Sri D.K. Samarasimha Reddy:- Sir, let not Mr. K. Vidyadhara Rao lead us to propose to name him also under Rule 300 (2).

We are interested about the Rules to be maintained here. Nobody could hold this House to ransom. We are not going to alow anybody like this. Under the Rules, I have moved the Resolution Sir. The Resolution must be put to vote.

Mr. Deputy Speaker:- I want to know the reason from Shri G. Muddu Krishnama Naidu please.

(ఇంటరప్షన్)

మీకు (విద్యాధరరావుగారిని ఉద్దేశిస్తూ) ఇదివరకే అవకాశమిచ్చాను. ఇక ఇవ్వను.

శ్రీ ఎం. ఓంకార్:- నేను చెప్పేది వినండి. నాకు కూడా ఎక్స్‌ప్లెయిన్ చేయటానికి అవకాశం ఇవ్వండి. సభను అదుపులో పెట్టేది లేదా?

(ఇంటరప్షన్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ముద్దు కృష్ణమనాయుడుగారు మీరు ఎక్స్‌ప్లెయిన్ చేయటానికి పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నాను.

(ఇంటరప్షన్)

శ్రీ కె. విద్యాధరరావు:- మాకు మైకు ఇవ్వరా? మైకు ఏమైంది? నేను మాట్లాడితే ఇవ్వరు. ముఖ్యమంత్రిగారు లేచి నాకు అడ్డుపడ్డారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు మైకును మిస్‌యూజ్ చేస్తున్నారు.

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఏమిటండీ. ఇదేమి న్యాయం? మీరే ...

(ఇంటరప్షన్)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- నేను ఎంతో ఓపికతో ప్రవర్తిస్తున్నాను. I would appeal to Mr. Vidyadhara Rao, that this is an issue pertaining to the respect of the entire House and entire Cabinet. I earnestly appeal to you, it is totally ...

(Interruptions)

I earnestly appeal to the Hon'ble Member, that I have to move a Resolution naming anybody whoever intervenes. దీన్ని ముందు కానివ్వండి. I would definitely appreciate .....

(Interruptions)

Mr. Deputy Speaker:- (On his legs) I do not allow any further discussion regarding the Motion moved by the Hon'ble Minister, naming Mr. G. Muddukrishnama Naidu. If he wants to explain, he is welcome.

(Interruptions)

(loud noices - nothing could be heard clearly)

.. Bell ..

Mr. Deputy Speaker:- I want to know particularly from Mr. K. Vidhadhara Rao and Mr. N. Chandrababu Naidu, as to whether they will allow to proceed further - or, are they interested to interrupt in this way. I have to name them. Please mind that. Constantly you have been interrupting. I want Mr. G. Muddukrishnama Naidu to explain his stand. You are forcing me to repeat Mr. Muddu Krishnama Naidu .....

(ఇంటరప్షన్)

శ్రీ కె. విద్యాధరరావు:- మమ్ములను మాట్లాడనివ్వండి యాజ్ ఎ డెప్యూటీ లీడర్ ఆఫ్ ది అపోజిషన్.

(ఇంటరప్షన్)

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- సమరసింహారెడ్డిగారు, లెజిస్లేచర్ మినిస్టరు, నేను ఏదో 'రాస్కెల్ మినిస్టరు' అని అన్నానని, వారు వినకుండానే అశోక గజపతిరాజుగారి మీద మొదట మోషన్ మూవ్ చేశారు. అశోక గజపతిరాజుగారు అన్నారని మొదట అన్నారు, మోషన్ మూవ్ చేశారు. తరువాత మరల లేదని అంటున్నారు.

(ఇంటరప్షన్)

టేపు వినండి.

Sri D.K. Samarasimha Reddy:- Sir, I raised both the names. Mr. P. Ashok Gajapathi Raju has defied the Chair and I leave it to the Chair to take proper action. I proposed Mr. G. Muddukrishnama Naidu under Rule 300 (2) for suspending him for the rest of the House.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- నేను ఆ మాట అనే అవసరం లేదు. మొదట మంత్రిగారు అశోక గజపతిరాజుగారి మీద మోషన్ మూవ్ చేశారు. నేను రాస్కెల్ అని అనలేదు. కావాలంటే టేపు చూడండి. లేదా అశోక గజపతిరాజుగారు అని వుంటే, టేపు చూడమనండి. వుంటే, తప్పకుండా క్షమాపణ చెబుతాము. గౌరవ మంత్రిగారు ఎవరన్నారో తెలుసుకోకుండా, అశోకగజపతిరాజుగారి మీద మొదట మోషన్ మూవ్ చేశారు. నేను

అన్నానని గౌరవ ముఖ్యమంత్రిగారు అన్నారు. నేను అన్నానా? అశోక గజపతిరాజుగారు అన్నారా? ముఖ్యమంత్రిగారు ఒక స్టేట్‌మెంట్, మంత్రిగారు యింకో స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఎవరన్నారో రికార్డు చూచి చెప్పండి.

**Sri D.K. Samarasimha Reddy:-** Sir, may I intervenue with your permission.

(ఇంటరప్షన్స్)

**డా. ఎం. చెన్నారెడ్డి:-** సమస్య అంతా ముద్దుకృష్ణమనాయుడుగారు అన్నారా లేకపోతే సమరసింహారెడ్డిగారు .....

(ఇంటరప్షన్)

let me talk please. I am on my legs.

**Mr. Deputy Speaker:-** When the Leader of the House is on his legs you must maintain that much etiquettee.

**డా. ఎం. చెన్నారెడ్డి:-** అసెంబ్లీ మంత్రిగారు అశోక గజపతిరాజుగారి పేరు చెప్పింది నిజమే కానీ వారు చెప్పింది నేను విన్నది ఏమిటంటే వారు చైర్‌ను డిఫయి చేసినట్లు అన్నారు. కాని ప్రత్యేకంగా ముద్దుకృష్ణమనాయుడుగారు, ఆ పదాలు వాడారని అన్నారు. ఈ సందర్భంలో ఎవరు అన్నారో ఎవరు అనలేదో కానీ కావాలంటే హౌస్‌ను పది నిముషాలు అడ్జర్న్ చేసి టేపును మీరే చూడండి. He must be given chance under the rules. If he has not said then we are prepared to bear it.

**Mr. Deputy Speaker:-** I adjourn the House for 15 minutes.

(The House then adjourned at 11.50 a.m.)

సభ తిరిగి మధ్యాహ్నం 12.37 గం.లకు సమావేశమైనది

(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

సభా కార్యక్రమము

**శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:-** అధ్యక్షా, ఇక్కడ గౌరవ ముఖ్యమంత్రిగారి సలహా మేరకు సభ వాయిదా వేయడం జరిగింది. మనం స్పీకరు ఛాంబరులో కలుసు కున్నాము. సరే అక్కడ ఏదో కారణాలవల్ల టేపు వినే అవకాశం లేకుండా పోయింది. టేపు వినిపించలేదు. నేను అటువంటి పదాలు వాడలేదు అని చెప్పి, ఇంతకు ముందు కూడ నేను ఆ పదాలు నేను వాడలేదు, సభలో క్లారిఫై చేశాను. ఇప్పుడు కూడ నేను క్లారిఫై చేస్తున్నాను.

**Mr. Deputy Speaker:-** Now, the Hon'ble Member has categorically denied the allegations made against him. Further

discussion on that is not necessary. The motion moved by the Hon'ble Minister may be .....

Sri D.K. Samarasimha Reddy:- In view of the categorical admission made by the Hon'ble Member here on the floor of the House.....

Sri Ch. Vidyasagar Rao:- Is it admission or denial?

Sri D.K. Samarasimha Reddy:- Admission was that he did not say. I have put it in a positive terminalogy. I don't want to go into the negative aspect. In view of this, I request the Hon'ble Deputy Speaker to permit me to withdraw my resolution. Sir, I beg to move that leave be granted to withdraw the following resolution:

"That he (Mr. G. Muddukrishnama Naidu) should be suspended for the rest of the session from this House"

Mr. Deputy Speaker:- Motion moved. Now the question is that leave be granted to withdraw the following resolution:

"That he (Mr. G. Muddukrishnama Naidu) should be suspended for the rest of the session from this House"

(Pause)

The motion was adopted and the resolution was withdrawn.

Mr. Deputy Speaker:- So far as the matter moved in the zero hour relating to the Minister regarding the properties is concerned, still I hold that it does not come under zero hour. It relates to some allegations made against him. There is no notice under Rule 281. Further, it is not a matter of urgent public importance. The Member may move in any other manner but not in the zero hour. Therefore, that discussion does not go on record. He may try in any other manner. The discussion relating to that Minister does not go on record.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ప్రకాశం జిల్లాలో గిద్దలూరు మండలం దిగువమెట్ల గ్రామంలో దాదాపు 200 నుంచి 300 గృహాలు అగ్ని ప్రమాదానికి గురై దాదాపు 50 లక్ష రూపాయలు ఆస్థి నష్టము అయినది. ఈ నెలలో ఈ సంఘటన 13వ తేదీన జరిగింది. అక్కడ కొంతమంది చనిపోవడం కూడా జరిగింది. దీనికి సంబంధించిన సంఘటనల విషయంలో యింతవరకూ ప్రభుత్వం తరఫునుంచి ఏ చర్యలూ తీసుకోలేదు. అందువల్ల దీనిని ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరుగుతున్నది. ఇక వీరికి సహాయం

చేయడం విషయంలో ఇంతకుపూర్వము ఏ విధంగా గృహనిర్మాణ పథకాలలో ఇళ్ళను ప్రత్యేకంగా యీ అగ్ని బాధితులకు యిచ్చినారో అదే విధంగా శాశ్వత గృహనిర్మాణ పథకం వీరికొరకు చేపట్టాలని ప్రభుత్వమును కోరుతున్నాను. అంతేకాకుండా వారికి కావలసిన వంటసామగ్రి, బియ్యము దుస్తులు యితర పరికరాలు కూడా యీ ప్రభుత్వం యిచ్చే విధంగా చూడాలని కోరుతున్నాను. అదే విధంగా కోనపల్లి గ్రామం బెస్తవారిపేట మండలంలో కూడా మరొక అగ్ని ప్రమాదానికి ప్రజలు గురిఅయినారు. అక్కడ కూడా ప్రభుత్వం యింతవరకూ ఏ విధమ్మైన చర్యలు తీసుకోలేదు. కాబట్టి వెంటనే బాధితులకు ప్రభుత్వం సహాయం అన్ని రూపాలలో చేయాలని కోరుతున్నాను. అంతేకాకుండా ఆ ప్రాంతాలలో త్రాగడానికి నీటి వసతులు లేవు. జిల్లా పరిషత్తువారు బావులు త్రవ్వకానికి నిధులు లేవని అంటున్నారు. వాటికి కూడా యీ ప్రభుత్వం జిల్లా పరిషత్తువారికి నిధులు అందించాలని కోరుతున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- నేను జిల్లా కలెక్టరుగారితో యీ విషయం గురించి మాట్లాడతాను. ఏమి జరిగింది ఏమి చర్యలు తీసుకొన్నది. యింకా ఏమైనా చర్యలు తీసుకోవలసి ఉంటే కూడా తీసుకోవలసిందిగా కలెక్టరుగారికి ఆదేశాలు యిస్తానని మనవిచేస్తున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:- అధ్యక్షా, యీరోజు ఆంధ్రదేశము నలుమూలల నుంచి సహకార రంగంలో పనిచేసే 10,000 మంది శాసన సభ స్పీకరుగారి దృష్టికి వారి బాధలు చెప్పుకోవడానికి మెమోరాండం సమర్పించడానికి వచ్చినారు. వారు యిచ్చిన మెమోరాండమును స్పీకరుగారికి అందజేస్తున్నాను.

(ఉప సభాపతికి అందజేశారు.)

ఎన్.జి.ఓ. స్ట్రయిక్ సందర్భంలో స్ట్రయిక్ పీరియడ్‌కు జీతభత్యాలు యివ్వాలని యీ ప్రభుత్వము నిర్ణయం చేసినది. అదేవిధంగా యీ కోఆపరేటివ్ సెక్టారులో పనిచేసే సిబ్బందికి కూడా ఎన్.జి.ఓలకు యిచ్చినట్లు వారి వేతనం డి.ఏ. తో సహా యివ్వాలని కోరుతున్నారు. అంతేకాకుండా వారి పే స్కేలు రివిజన్, వారి ఉద్యోగాలు రెగ్యులరైజేషన్ విషయంలో కూడా వారు ఆందోళన చేస్తున్నారు. మంత్రిగారు కూడా చాలా సందర్భాలలో యీ సభ దృష్టికి యిదివరకు తెచ్చినారు. కాబట్టి యీ విషయంలో సహకార శాఖామంత్రిగారు ఒక స్టేటుమెంటు యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- అధ్యక్షా, యీ పెయిడ్ సెక్రటరీలు 118 రోజులు స్ట్రయిక్ చేశారు. గతములో యిప్పుడు నాగేశ్వరరావుగారు చెప్పినట్లు ఎన్.జి.ఓ. లకు వారి స్ట్రయిక్ పీరియడ్‌కు జీతాలు యివ్వడం జరిగింది. అదే ప్రాతిపదికమీద యీ 118 రోజులకు యీ పెయిడ్ సెక్రటరీలకు జీతాలు యివ్వాలని యీ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఈ విషయంలో కొంతమంది కార్యదర్శులకు యీ ఉత్తర్వులు అందజేయడం జరిగింది. వారికి యీ డబ్బు ఏ రకంగా ఎప్పుడు యివ్వాలన్నది చూస్తున్నాము. ప్రభుత్వం వద్ద ఉన్న డబ్బు పొజిషన్ చూసుకోవాలి. తప్పకుండా వీరికి జీతాలు యివ్వడం జరుగుతుంది. ఇక కేడర్ ఫిక్సేషన్‌కు సంబంధించి వారు కోర్టుకు పోయారు. కోర్టుకు పోవడం వల్ల దానిమీద ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సబ్‌జుడిస్ అవుతుంది. కాబట్టి యీ రెండు విషయాల మీద సరైన సమయంలో తగు నిర్ణయాలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. వెంకటేశ్వరరావు (పరుచూరు):— అధ్యక్షా, ఖమ్మంజిల్లా ప్రజాతంత్ర యువజన సంఘ అధ్యక్షుడు, అదే విధంగా ఖమ్మం పట్టణంలో మా పార్టీ కార్యకర్తలు ధనియాల కొండయ్య, శ్రీనివాసరావు, శ్రీకాంత్, అనేవారిని 3 టౌన్ పోలీసు స్టేషన్‌లో కానిస్టేబుల్స్ వెళ్ళి సి.ఐ.గారు మిమ్మల్ని రమ్మంటున్నారు అని పిలుచుకొని వెళ్ళిన వారిని లాకప్‌లో పెట్టి రాత్రి 2 గంటలకు అతి నీచంగా, నగ్నంగా వారిని చేసి కొట్టారు. ఆ కొట్టిన వారు ఎవరు అంటే 3 టౌన్ పోలీసు స్టేషన్ ఎస్.ఐ. శ్రీ చంద్రశేఖర్, అలాగే సి.ఐ. వెంగళయ్యగార్ల నాయకత్వంలో యీ సంఘటన జరిగింది. దానితోపాటు కానిస్టేబుల్స్ అప్పారావు, వెంకటేశ్వరరావు ఏ పద్ధతిలో వారిని కొట్టారంటే వెంగళయ్య పులి వచ్చిందని చెప్పరా మీ నాయకులకు అంటూ వారిని కొట్టడం జరిగింది. వారు పులో, పిల్లో అర్థం కాదు అని యీ చంద్రశేఖర్ అనే సబ్ ఇన్‌స్పెక్టర్ కావాలని, రిక్షావారిని, హోటల్ వర్కర్ర్సను వారి పాదాలమీద పడేట్లు చేసుకొని చాలా దారుణంగా కొడుతున్నారు. ఇక్కడ పరిస్థితి చాలా దారుణంగా ఉంది. పోలీసు కంప్లెయింట్ చేసినవారిని కూడా కొట్టడం జరుగుతున్నది. దెబ్బలు తగిలిన వారిని హాస్పిటల్స్‌లో జాయిన్ చేయాలని కోర్టువారు డైరెక్షన్ యిచ్చినా వాటిని ఖాతరు చేయకుండా దారుణంగా దెబ్బలు పోలీసు స్టేషన్‌లోనే కొడుతున్నారు. మా కార్యకర్తలను అందరినీ కూడా అక్కడ బెదిరించడం జరుగుతున్నది. కాబట్టి యీ సి.ఐ. వెంగళయ్యను, చంద్రశేఖర్‌ల మీద యితర సంబంధిత అధికారుల మీద వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను. అట్లాగే కానిస్టేబుల్స్, అప్పారావు, వెంకటేశ్వరరావులను కూడా వెంటనే శిక్షించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:— ఇప్పుడు గౌరవసభ్యులు మా దృష్టికి తీసుకువచ్చిన విషయాలను వెంటనే విచారణ జరిపించడానికిగాను వివరాలు సేకరిస్తాను. వాటిమీద ఏమి యాక్షన్ తీసుకున్నది గౌరవసభ్యులకు తెలియజేస్తాను. విచారణలో ఏమైనా అన్యాయం జరిగి ఉంటే అన్యాయం చేసిన వారిమీద చర్యతీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— అధ్యక్షా, నేను తమకు ఒక శుభలేఖ పంపిస్తున్నాను. అట్లాగే రోశయ్యగారికి, గౌరవనీయులైన ఎండోమెంట్సు మినిష్టరుగారికి కూడా పంపిస్తున్నాను. ఈ శుభలేఖ భద్రాచలంలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణమునకు సంబంధించినది. ఈ శుభలేఖ మీద ఏమి వ్రాసి ఉన్నదో మీకు తెలియజేస్తున్నాను. ఇది ప్రమోదూత నామ సంవత్సరం అని యిక్కడ అందరికీ తెలుసు. కాని యీ శుభలేఖమీద క్రింద వ్రాసినది చూస్తే ప్రభుత్వం అధికారుల యొక్క నిర్లక్ష్య వైఖరి ఏమిటో తెలియ జేస్తుంది. వారికి లక్షలాది రూపాయలు జీతభత్యముల క్రింద యీ ప్రభుత్వం చెల్లిస్తున్నది. వారు యీ శుభలేఖ మీద వ్రాయించిన డేట్ చూడండి. స్వస్తిశ్రీ శుక్లనామ సంవత్సర చైత్ర శుద్ధ నవమి, బుధవారం తేదీ 4.4.1990 తేదీన ఆల్ ఇండియా రేడియో వారి రిలే యుక్తంగా సీతారాముల కళ్యాణం జరుగుతుందని శుభలేఖ మీద వ్రాశారు. కాని యిప్పుడు కళ్యాణము జరిగిపోయింది కాబట్టి 1990 సంవత్సరానికి సంబంధించి మరల సీతారాముల కళ్యాణం జరుపుతారా? ఈ శుభలేఖ మంత్రిగారికి కూడా యివ్వలేదను కుంటాను. అందువల్ల పాపం వారికి ఏమీ తెలియదనుకుంటాను. అక్కడ ఎండోమెంటు కమీషనరు పార్థసారధిగారు ఆంజనేయుడు మాదిరిగా పనిచేసారు. కాబట్టి మంత్రిగారు దీనికి సంబంధించిన వారిమీద ఏమి చర్యలు తీసుకుంటారో వెంటనే తెలియపరచవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం. రవీంద్రనాథ చౌదరి:- దీనిమీద విచారణ జరిపించి ఏమి చర్యలు తీసుకోవాలో ఆలోచించి చర్యలు తీసుకుంటాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఇంకా ఆలోచించి చర్యలు తీసుకోవడం ఏమిటి? మంత్రిగారు దీనికి సంబంధించిన అధికారులను ఆగమశాస్త్ర పండితులను వెంటనే శిక్షించాలని కోరుతున్నాను. ఎందుకంటే ఇది మొత్తం ఆరు కోట్ల ఆంధ్రప్రజానీకం యొక్క సెంటిమెంట్సుకు సంబంధించినది.

శ్రీ ఎం. రవీంద్రనాథ్ చౌదరి:- వెంటనే తగుచర్యలు తీసుకుంటాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, నేను చెప్పబోయేటటువంటి విషయం కూడా చాలా ముఖ్యమైనటువంటి విషయం. రోశయ్యగారికి సంబంధించిన విషయం – లేచిపోతున్నారు. రాష్ట్రభాష అయిన హిందీ గతములో 6వ తరగతికి బదులు 8వ తరగతి నుంచి మొదలు పెట్టారు. అంటే ఇంకో రెండు తరగతులు తరువాత హిందీ బోధించడం మొదలుపెట్టారు. దీని వల్ల యుక్త వయస్సులోని విద్యార్థులు రాష్ట్రభాషను అభ్యసించడములో వెనుకబడి పోతూ ఉన్నారు. దీని వల్ల ఈ రాష్ట్రానికే గాకుండా ఈ రాష్ట్రములో ఉండే యువతరానికి కూడా నష్టం కలుగుతోంది. దీనికి ఇప్పుడైనా గాని ఈ ప్రభుత్వం ఇంతకుముందు 6వ తరగతిలో హిందీ ఏ విధంగా బోధిస్తున్నారో అదే విధంగా ఇప్పుడు 8వ తరగతి బదులు 6వ తరగతి నుంచే రాబోయే విద్యా సంవత్సరములో ఏమైనా ప్రారంభించే అవకాశం, ఆలోచన ప్రభుత్వానికి ఉందా అని తమరి ద్వారా అడుగుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:- సూచన మంచి సూచనే. నేను పరిశీలన చేయిస్తాను.

శ్రీ డి. చినమల్లయ్య:- నేను రూలు 74 క్రింద నోటీసు ఒకటి ఇచ్చాను. మా జిల్లాలోని మెట్ట ప్రాంతాలకు నీరు లేక కరువుతో మలమల మాడుతున్న ప్రాంతాలకు మేము లోయర్ మానేరు డామ్‌లో ఎత్తయిన లిఫ్టు పెట్టి ఈ ప్రాంతపు చెరువులు, కుంటలు నింపాలని చాలా కాలంగా పోరాటం సాగుతోంది. మొన్ననే 24-3-89న అన్ని పార్టీల యొక్క రైతు సంఘాలు సమన్వయ రైతు సంఘము ద్వారా కలక్టర్ ఆఫీసు ముందు ధర్నా చేశారు. దానిపైన ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో – వెంటనే మానేరు డామ్‌లో లిఫ్టు పెట్టి ఆ మెట్ట ప్రాంతాలలోని చెరువులకు, కుంటలకు నీరు అందించే కార్యక్రమం చేపట్టవలసిందిగా మీ ద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇరిగేషన్ మినిస్టర్‌గారు ఏమైనా చెపుతారా?

శ్రీ డి. చినమల్లయ్య:- మంత్రిగారు లేరా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కన్సరన్డ్ మినిస్టర్‌గారు లేరు. చిన్నమల్లయ్యగారు ఇరిగేషన్ విషయం చెప్పారు. ప్లీజ్ మేక్ నోట్ ఆఫ్ ఇట్.

శ్రీ డి. చినమల్లయ్య:- మంత్రివర్యులకు కూడా నేను అప్లికేషన్ ఇచ్చాను. లోయర్ మానేర్ డామ్‌లో ఎత్తయిన లిఫ్టు పెట్టి మెట్ట ప్రాంతాలలోని చెరువులు, కుంటలు నింపడం ద్వారా నీరు అందించాలి. అనేక పోరాటాలు జరుగుతున్నాయి. ధర్నాలు,

పికిటింగులు, రస్తారోకోలు, జరిగాయి. ఆ రైతాంగానికి ఇది గుండెకాయ లాంటిది. దీనిని చేపట్టవలసిందిగా గత ప్రభుత్వాన్ని కోరితే గత ప్రభుత్వం చేస్తాను అన్నది. కాని, ఇది ఇంకా విచారణలోనే ఉంది. దీనిని చేపట్టి ఆ మెట్ట ప్రాంతాలలో ఉండే రైతాంగం పంటలను కాపాడవలసిందిగా నేను కోరుతున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- సంబంధిత శాఖామాత్యులకు తెలియజేసి దానిని పరిశీలన చేయిస్తాము.

شری سید سجاد:۔ سنگاریڈی میں پولیس کا ظلم بڑھ چکا ہے اسکے تعلق سے دو مرتبہ ھوم منسٹر صاحب کو توجہ دلائے تھے لیکن پھر بھی ھوم منسٹر کوئی توجہ نہیں دے رہے ہیں۔ ۱۱ لوگوں کو آج تک (Bell) بیل پر چھوڑا نہیں گیا جبکہ پولیس اکثریتی طبقہ سے تعلق رکھنے والے ۷ لوگوں کو رہا کردی ہے۔ لیکن مائنارٹیز سے تعلق رکھنے والے ۱۱ لوگوں کو پولیس (Approach) ہوکر (Bell) بیل پر رہا ہونے نہیں دے رہی ہے۔ وہاں کا سرکل انسپکٹر مائنارٹیز پر انتہا سے زیادہ ظلم کررہا ہے اس انسپکٹر کو معطل کرنا چاہیئے۔ اگر معطل نہیں کرینگے تو ہم لوگ اسی اسمبلی کے اندر دھرنا دینگے۔

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఇప్పుడు అక్కడ సంగారెడ్డిలో ఉన్నటువంటి పరిస్థితులు అక్కడ జరిగినటువంటి మర్డర్స్, అక్కడ జరిగినటువంటి కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకుంటూ ప్రజలకు శాంతిభద్రతలు అందించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. శాంతిభద్రతలను అందించడములో ఏ చర్యలు తీసుకోవాలనే దానిలో కొన్ని సార్లు కఠినముగా కూడా వ్యవహరించవలసి వస్తుంది. అలా వ్యవహరించకపోతే మిగతా సమాజానికి మొత్తం నష్టం చేసినవారం అవుతామనే ఉద్దేశముతో కఠినముగా వ్యవహరించడం జరుగుతుంది తప్ప ఎవరి పట్ల ఎలాంటి వ్యతిరేక భావం లేదు. సంఘ విద్రోహ శక్తులు ఇటు గాని, అటు గాని ఎటుగాని, ఎక్కడ ఉన్నా వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తాము. వ్యవహరించవలసిన అవసరం కూడా ఆ సర్కుమస్టెన్సెస్‌లో చాలా ఉంది కాబట్టి దీనిలో కోపరేట్ చేయవలసిందిగా గౌరవసభ్యులను కోరుతున్నాను. చట్టప్రకారం ఎవరయితే ఖూనీ కేసులో అరెస్ట్ కాబడ్డారో వారిని విడుదల చేసే హక్కు పోలీసులకు కూడా లేదు. వారిని విడుదల చేయాలంటే కోర్టుకు పోయి బెయిల్ తీసుకోవలసి వస్తుంది కేసు లోపల. బెయిల్ మూవ్ చేయమనండి. బెయిల్ మూవ్ చేసినాక బెయిల్ లోపల చట్టం ఏమి తీర్పు ఇస్తుందో, కోర్టు ఏమి తీర్పు ఇస్తుందో దాని ప్రకారం బద్ధులమై ఉండవలసి ఉంటుంది అని గౌరవసభ్యులకు సవినయంగా మనవిచేస్తున్నాను. కాని సమాజం పట్ల ఉన్నటువంటి మా యొక్క విధ్యుక్త ధర్మం ఏదయితే ఉందో ప్రభుత్వానికి దానిని నిర్వర్తించడములో ఎట్టి పరిస్థితులలో కూడా ఏ పద్ధతిలో కూడా రాజీ పడే ప్రస్తావన రానేరాదని ఈ సందర్భంగా గౌరవనీయ సభ్యులకు సవినయంగా మనవిచేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

شری سید سجاد:۔ سرکل انسپکٹر ظلم کررہا ہے ھوم منسٹر صاحب اسکے بارے میں جواب دیں سرکل انسپکٹر اسپیکر صاحب کا نام لیکر ظلم کررہا ہے۔

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- చర్య తీసుకుంటామన్నారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- మర్డర్ కేసులో ఇన్వెస్టిగేట్ చేసేటప్పుడు శాంతి భద్రతలను మెయిన్‌టెయిన్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని నేను మొదటే మనవి చేశాను. వాటిని అమలుపరచడములో, శాంతిభద్రలను కాపాడడంలో కఠినముగా వ్యవహరించినంతమాత్రాన అధికారుల పైన చర్య తీసుకోవాలని కోరితే మనము అడ్మినిస్ట్రేటివ్ యంత్రాంగాన్ని తప్పు చేసినవారము అవుతాము. కాబట్టి మనకు సంఘం పట్ల ఉన్న బాధ్యతతో మనము సక్రమంగా కార్యక్రమాలు నిర్వర్తించాలి అన్నప్పుడు ఈ విషయాలలో ఇంటర్‌ఫియరెన్స్ ఉండకుండా ఉంటే బాగుంటుందని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. ఒకవేళ చట్టానికి అతీతముగా ఎవరైనా ప్రవర్తించినట్లయితే మీ దృష్టికి వస్తే మీరు ఒకవేళ వ్రాతపూర్వకంగా తెలిపితే దానిపైన విచారణ చేయిస్తాము. విచారణలో తప్పుచేసినట్లు బయటపడితే తప్పకుండా చర్యలు తీసుకుంటామని గౌరవసభ్యులకు సవినయంగా మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:- టెక్నికల్ ఎడ్యుకేషన్ మంత్రిగారిని ఉద్దేశించి ప్రశ్నిస్తున్నాను. జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ వారు పోస్టు గ్రాడ్యుయేట్ కరస్పాండెన్స్ కోర్సులను ప్రవేశపెడతామని చెప్పారు. ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ తీసుకున్నారు. కాండిడేట్స్‌ను క్వాలిఫై చేశారు. ఇప్పటికి సుమారు 5,6 మాసాలు అవుతున్నది. వారికి అడ్మిషన్స్ లేవు. ఎంట్రన్స్ ఎగ్జామినేషన్‌లో క్వాలిఫై అయిన వారిని గుర్తిస్తారా? లేదా? ఈ కోర్సులు ఎప్పుడు ప్రారంభిస్తారు? దయచేసి నిర్దుష్టముగా హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ కె. ఈశ్వరకుమార్:- అధ్యక్షా, ఈ జె.ఎన్.టి.యు వారు పోస్టు గ్రాడ్యుయేషన్ కరస్పాండెన్స్ కోర్సుకు ఎగ్జామినేషన్స్ సెప్టెంబర్‌లో కండక్టు చేయడం జరిగింది. అక్టోబర్‌లో రిజల్ట్సు ఎనౌన్స్ చేయడం జరిగింది. మరి మొదటగా జనవరిలోనే ఈ కోర్సు స్టార్టు చేయాలని అనుకోవడం జరిగింది. కాని, పోస్టు గ్రాడ్యుయేషన్ కరస్పాండెన్స్ కోర్సు అనేది మన దేశములో మొట్టమొదటిసారిగా ఈ జె.ఎన్.టి.యు వారు స్టార్టు చేయడంవలన సిలబస్ ఫారమ్ చేయడములో కొంచెము లేటు అయింది. రేపు జూలై నుంచి కోర్సు కండక్టు చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. తరువాత, ఎవరైతే ఇప్పటి దాకా సెలక్టు అయ్యారో వారినే తీసుకోవడం అనేది జరుగుతుంది. మళ్ళా సెపరేట్ ఎంట్రన్స్ అనేది కండక్టు చేయమని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్:- థాంక్స్.

శ్రీ డి. కిరణ్‌కుమార్ (అచ్చంపేట):- 1988-89వ సంవత్సరములో ఒక కోటి రూపాయల కుంభకోణం జరిగింది. ఆనాటి అటవీశాఖ మంత్రి శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుగారి దృష్టికి కూడా తేవడం జరిగింది. కోటి రూపాయలు అధికారులు, తరువాత బ్లాక్‌మార్కెటీర్స్ కలిసి కుంభకోణం చేసి కట్టెలు అమ్ముకున్నారు. అంతేకాదు. నర్సరీస్ పెంచడములో అనేక లోపాలు జరిగియి...

(ఇంటరప్షన్స్)

Mr. Deputy Speaker:- Mr. Kiran Kumar, please do not make any allegations against any Member here. It would not be entertained here. You give notice.

Sri D. Kiran Kumar:- Already, I have given notice.

Mr. Deputy Speaker:- No. 'జీరో అవర్‌లో' ఇది వుండకూడదు·

It is not urgent matter or immediate affair. It is a old matter. I drop it.

శ్రీ కె· విద్యాధరరావు:- ముద్దుకృష్ణమనాయుడుగారి మీద చేసిన ఎలిగేషన్స్ ఎక్స్‌పంజ్ చేయండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ముద్దు కృష్ణమనాయుడుగారి మీద చేసిన ఎలిగేషన్స్ రికార్డులోకి పోవు·

వ్యవసాయ శాఖమంత్రి (శ్రీ ఎన్· జనార్ధన్‌రెడ్డి):- అధ్యక్షా, ముద్దుకృష్ణమ నాయుడుగారు ఫారెస్టు మినిస్టరుగా వున్నప్పుడు వారికి రిప్రజెంట్ చేశామన్నారు· అంతేకాని ఎలిగేషన్స్ చేయలేదు· It is fact that he was the Minister then and that is what our Member says. వారికి రిప్రజెంట్ చేశామన్నారు అంతేతప్ప వేరే కాదు· హౌస్‌లో ఎందుకు ప్రాబ్లెమ్ క్రియేట్‌చేస్తారు· There is no insinuation. Why should you bother about it?

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- వారి పేరు ఎత్తినంత మాత్రాన ప్రతి ఒక్కరూ మమ్ములను ఏదో అంటున్నారని వారు అంటే కష్టం· గౌరవ సభ్యుడు ఏమన్నారంటే కోటి రూపాయల కుంభకోణం జరిగింది· అప్పుడు ఆయన (శ్రీ ముద్దుకృష్ణమనాయుడు) ఫారెస్టు మంత్రిగా వున్నారు, వారికి రిప్రజెంట్ చేశాము, వారేమీ పట్టించుకోలేదు అని అనడం జరిగింది·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అంతవరకు తప్పులేదు·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- విద్యాధరరావుగారు దానిని ఎక్స్‌పంజ్ చేయమనడం అంత భావ్యంగా వుడదేమో·

శ్రీ కె· విద్యాధరరావు:- ఎలిగేషన్స్ వుంటే ఎక్స్‌పంజ్ చేయమన్నాం·

శ్రీ డి· కిరణ్‌కుమార్:- అధ్యక్షా, అప్పటి ఫారెస్టు మినిస్టరుగారి దృష్టికి తేస్తే జాప్యం అయిందన్న ఉద్దేశంతో కొందరు మిత్ర పక్షాలకు చెందిన యం·యల్·ఏ·లు

అప్పటి ముఖ్యమంత్రిగారి దృష్టికి తెచ్చారు. దీనిపై ఎంక్వయిరీ చేయడానికి ప్రైయాఫెసి కేసు వుందని వారు చెప్పడం జరిగింది. ఫైలు ఎక్కడపోయిందో ఏమి జరిగిందో తెలియకుండా మూసిపెట్టారు. ఆ తరువాత ఫైలు దొరకలేదు. ఇది ఏమైందని ప్రజలు ఆతృతతో వున్నారు. ఆ ఫైలును బయటకు తెచ్చి, విచారణ చేసి సంబంధిత అధికారులపై చర్య తీసుకోవాలి. ప్రజల ఇంటిరెస్టు ఇందులో ఇన్‌వాల్వ్ అయి ఉంది. అప్పటి మంత్రిగారు ఈ ఫైలును బయటకు తీయలేదని ఈ సందర్భముగా మనవిచేస్తున్నాను. అప్పటి ముఖ్యమంత్రిగారు కూడా చేయలేదు.

Mr. Deputy Speaker:- Strictly speaking, it does not come under Zero Hour.

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:- వారు చెప్పిన ఫైలు బయటకు తెస్తాము. ఆ పర్టిక్యులర్స్ వ్రాసి నాకు పంపించమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- 'జీరో అవర్‌లో' స్పీచ్‌లు వుండకూడదు. That is the correct method.

శ్రీ టి. పెంచలయ్య:- అధ్యక్షా,.....

Sri M. Janakiram (Udayagiri):- Mr. Dy. Speaker, Sir....

Mr. Deputy Speaker:- Mr. Janakiram, I did not give permission to you. I have given permission only to Sri Penchalaiah.

Sri M. Janakiram:- Are you very particular to give to only one from one party. Are you particular in not allowing me to speak?

Mr. Deputy Speaker:- No, Mr. Janakiram. I am not particular. I will be impartial to everybody and to anybody. But, you have to give notice. You have no patience to give notice and you have no interest to give notice.

Sri M. Janakiram:- I am talking about a very relevant thing.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు స్టార్డ్ క్వశ్చన్ ఇవ్వవచ్చు, అన్ స్టార్డ్ క్వశ్చన్ ఇవ్వవచ్చు, రూల్ 304 క్రిందగాని, రూల్ 74 క్రింద గాని నోటీసు ఇవ్వవచ్చు. కాని

నోటీసు ఇవ్వడానికి మీకు ఇంటెన్స్ట్ లేదు, ఓపికా లేదు. కాని ఇలా జీరో అవర్‌లో మీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎలా? it cannot be allowed here. You must maintain the decorum of the House.

Sri M. Janakiram:- Mr. Dy. Speaker, Sir.

Mr. Deputy Speaker:- Yes. Every one of you must maintain discipline. You cannot shout as you like here. Please resume your seat. Only one person from one party. You come through your Whip. Your Whip has not given your name. Your Whip has given the name of Mr. Kiran Kumar. You settle the issue with your Whip. You cannot quarrel with the Chair and belittle the status of the Chiar. Please resume your seat.

Sri M. Janakiram:- If I do not resume my seat, what are you going to do?

Mr. Deputy Speaker:- You know very well. You know very well.

Sri M. Janakiram:- You are not impartial. I will resign in protest.

Mr. Deputy Speaker:- No. it is for you whether to be a Member or to resign. You cannot thereaten like that. You must not educate about the manners of the House.

Sri M. Janakiram:- I know how the House is being conducted.

Mr. Deputy Speaker:- You please resume your seat. Mr. Penchalaiah, you please speak tommorrow and not today. The Congress-I quota is over. If I give opportunity to you, so many complications will arise.

Sri P. Sivaramamurthy (Amudalavalasa):- What about me, Sir...

Mr. Deputy Speaker:- You also come under the same principle.

శ్రీ పి. పురుషోత్తమరావు (సిరిపూర్):- అధ్యక్షా, కాగజ్‌నగర్ పట్టణంలోని సర్‌సిల్క్ ఫ్యాక్టరీ కార్మికులు గత రెండు మూడు రోజులుగా ధర్నాలు, ప్రదర్శనలు, రైల్ రోకోలు, బంద్‌లు చేస్తున్నారు. గత ఆరు సంవత్సరాలుగా మూత పడిన ఆ మిల్లును ఈ ప్రభుత్వం వచ్చాక అయినా తెరుస్తారని కార్మికులు ఆశతో ఉన్నారు. కాని ఈ ప్రభుత్వం వచ్చి నాలుగు మాసాలైనా ఆ మిల్లును తెరవకపోవడంతో వారు తీవ్ర ఆందోళనకు దిగారు. ఆ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితి ఉంది, ఎన్నో అనర్థాలు జరిగే పరిస్థితి ఉంది. కాబట్టి కార్మికుల ఆందోళన విషయంలో ప్రభుత్వం ఏ విధంగా స్పందించిందో తమ ద్వారా తెలుసుకోగోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- లేబర్ మినిస్టరుగారు లేరు.

Sri D.K. Samarasimha Reddy:- We will inform him.

శ్రీ జె. కోదండరామిరెడ్డి:- నెల్లూరు జిల్లాలో కుంభకోణం జరిగింది. దానిగురించి అవకాశం ఇవ్వండి.

Mr. Deputy Speaker:- Now, the Zero Hour is over. We will go to the next business. A short time is remaining there. I am postponing matters under 304 and 74. There is no time. Are there any demands that are to be moved now?

1990 సంవత్సరమునకు బడ్జెటు గ్రాంట్లకొరకు అభ్యర్థన.

(1) అభ్యర్థన నెం. XXXVI - సాగునీరు
(2) అభ్యర్థన నెం. XLV - విజ్ఞానశాస్త్రము, సాంకేతిక విద్య మరియు పరిసరములు.
(3) అభ్యర్థన నెం. XXXVIII - చిన్నతరహా సాగునీరు.
(4) అభ్యర్థన నెం. XXXIX - విద్యుచ్ఛక్తి అభివృద్ధి.

Sri R. Changa Reddy (On behalf of Sri M. Channa Reddy):- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 769,71,99,000 under Demand No. XXXVII - Irrigation."

"That the Government be granted a sum not exceeding Rs. 2,26,45,000 under Demand No. XLV - Science, Technology and Environment."

Sri R. Changa Reddy:- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 80,45,81,000 under Demand No. XXXVIII - Minor Irrigation."

Sir, there are some corrections here. In the Statement of the Demands for Grants on Irrigation for 1990-91 under Demand No. XXXVII some corrections have to be made. In Page 18 (Third Para) instead of '1989', '1990' should be there. In Page 24 (Second Para) instead of 'Shortage', Storage' must be there.

Mr. Deputy Speaker:- Corrections allowed. Demands moved.

Sri D.K. Samarasimha Reddy:- Sir, on behalf of the Hon'ble Minister for Finance and Power, I beg to move:

"That the Government be granted a sum, not exceeding Rs. 258,96,74,000 under Demand No.XXXIX -- Power Development."

Mr. Deputy Speaker:- Demand moved. Now cut motions.

Sri S. Venugopalachary:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 258,96,74,000/- for Power Development by Rs.100/-

రాష్ట్రంలో వ్యవసాయమునకు విద్యుత్ కోతను విధించి వ్యవసాయ ఉత్పత్తులకు పూర్తి నష్టము గలుగజేయుచున్నందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 258,96,74,000/- for Power Development by Rs.100/-

విద్యుత్ కోతకు నిరసనగా, నిజామాబాదు రైతులు ఆందోళన జేస్తున్న వారిపై కాల్పులు జరిపిన దానికి నిరసనగా

To reduce the allotment of Rs. 258,96,74,000/- for Power Development by Rs.100/-

కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీలో ప్రభుత్వ అనుమతికి మించి విద్యుచ్ఛక్తి వాడుకొన్ననూ, అపరాధ చర్యలను తగ్గించునందులకు నిరసనగా

Mr. Deputy Speaker:- Cut motions moved.

| | | |
|---|---|---|
| 1. అభ్యర్థన నెం. | XXXIII | – మత్స్య పరిశ్రమ |
| 2. అభ్యర్థన నెం. | XXXV | – సహకారము |
| 3. అభ్యర్థన నెం. | XXXI | – వ్యవసాయము |
| 4. అభ్యర్థన నెం. | XXXIV | – అడవులు |
| 5. అభ్యర్థన నెం. | XLVIII | – పౌరసరఫరాల పరిపాలన |
| 6. అభ్యర్థన నెం. | XXXII | – పశుసంవర్ధక మరియు పాడిపరిశ్రమాభివృద్ధి పై చర్చ. |

డా. జి. చిన్నారెడ్డి (వనపర్తి):– అధ్యక్షా, వ్యవసాయం, అడవులు, మత్స్య సహకారం, పౌరసరఫరాలు, పశుసంవర్ధక, పాడిపరిశ్రమశాఖామాత్యులుగారు ప్రవేశ పెట్టిన పద్దులను హృదయపూర్వకంగా బలపరుస్తూ ఉన్నాను. చక్కటి పద్దులు ప్రవేశపెట్టి నందులకు మంత్రివర్యులను అభినందిస్తున్నాను. మొట్టమొదటగా వ్యవసాయం పద్దుపై చర్చను కొనసాగిస్తూ మన రాష్ట్రంలో వ్యవసాయం ప్రధాన వృత్తిగా గల రాష్ట్రమని మనవిచేస్తున్నాను. ఒక కొటేషన్‌ను కోట్ చేస్తున్నాను. 'దేర్ యీజ్ నొ కల్చర్ విత్‌అవుట్ ఎగ్రికల్చరు' అని చెప్పుతూ, దాదాపు 77 శాతం జనాభా మన రాష్ట్రంలో యీనాడు వ్యవసాయంపై ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని ఆధారపడి ఉన్నారు. సుమారు 23 శాతం జనాభా ఈ రోజు ఆంధ్రరాష్ట్రంలో పట్టణాల్లో నివశిస్తున్నారు. మిగతా 77 శాతం మంది పల్లెలలో నివశిస్తున్నారు. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా పల్లె సీమలు బాగుపడాలంటే, వ్యవసాయంపైన ఆధారపడిన రైతు కూలీలు బాగుపడాలి. ఈ వ్యవసాయంపై మనం ఈనాడు ఏది అయితే పద్దు సమర్పించామో ఆ పద్దులో ఈ రోజు వ్యవసాయ కూలీలు మొదలైనవారికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో గత సంవత్సరం కన్నా 14 కోట్లు ఎక్కువగా కేటాయించడం జరిగింది. కాని, మూడు రోజుల క్రితం తెలుగుదేశం పార్టీ తరఫునుంచి యీ పద్దుపై చర్చ కొనసాగించినటువంటి ఒక సభ్యుడు మాట్లాడుతూ, గత సంవత్సరం కన్నా, ఈ సంవత్సరం యీ వ్యవసాయశాఖకు పద్దులో చాలా కోత పెట్టడం జరిగిందని చెప్పడం జరిగింది. ఒకసారి పద్దులను చూడండి. ప్లానుకు ఇచ్చిన పద్దులో యీ సంవత్సరానికి 30 కోట్ల 62 లక్షల 64 వేలు కేటాయిస్తే, అదే నాన్ ప్లానులో 80 కోట్ల 63 లక్షల 2 వేల రూపాయలు కేటాయించారు. ఇది గత సంవత్సరంలో చూసుకుంటే, నాన్‌ప్లాన్‌లో 57 కోట్లు 13 లక్షల 15 వేలు కేటాయించడం జరిగింది. ఇంచుమించు యీ నాన్‌ప్లాన్‌లో 23 కోట్ల రూపాయలు పెంచడం జరిగింది. ఓవర్‌ఆల్‌గా యీ ప్లాను, నాన్‌ప్లాన్ క్రింద ఏర్పాటు చేసిన పద్దులో చూస్తే 14 కోట్ల 25 లక్షల రూపాయలు ఎక్కువగా ఈ సంవత్సరం కేటాయించడం జరిగింది. అది కూడా యీ రాష్ట్రంలో ఉన్నటువంటి రైతాంగానికి, వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో ఇది చేయడం జరిగింది. మన రాష్ట్రంలోని రైతాంగంలో 75 శాతంలో చిన్న, సన్నకారు, మధ్యతరహాకు చెందిన రైతుల సంఖ్య చెప్పుతున్నాను. మన రాష్ట్రంలో ఇంచుమించు 77 లక్షల 16 వేల భూకమతాలు ఉంటే, అందులో ఒక హెక్టారు ఉన్న వారి సంఖ్య 24 లక్షల 70 వేలు ఉన్నారు. 31 లక్షల 68 వేల మంది ఒక హెక్టారు నుంచి రెండు హెక్టార్ల మధ్య వారు ఉన్నారు. రెండు నుంచి నాలుగు హెక్టార్ల మధ్య ఉన్నవారు

6 లక్షల 87 వేల మంది ఉన్నారని చెప్పుతున్నారు. ఈ విధంగా 75 శాతం మంది చిన్న, సన్నకారు, మధ్యతరహా రైతులు ఉన్నారు. 4-10 హెక్టార్లు గల రైతుల సంఖ్య 6 లక్షల 87 వేలు, 10 హెక్టార్లకు పైబడినవారి సంఖ్య ఈనాడు ఒక లక్షా 82 వేల వరకు ఉన్నదని చెప్పుతున్నాను. రాష్ట్రానికి ఆదాయం దాదాపు 47 శాతం వ్యవసాయ రంగం నుంచి సమకూరుతున్నది. మన ఆంధ్ర రాష్ట్రంలోనే కాదు, యీ దేశంలో కూడా యీ వ్యవసాయరంగంలో చాలా గణనీయమైన అభివృద్ధి జరిగింది. 1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పుడు మన దేశంలో ఇంచుమించు 50 మిలియన్ టన్నుల ధాన్యం మనం పండించుకున్నాము. ఆనాడు ఉన్న జనాభాకు అది సరిపోక మనం వేరే దేశాల నుంచి దిగుమతి చేసుకున్నాము. ఉదాహరణకు – అమెరికా నుంచి పిఎల్ 480 స్కీమ్ ద్వారా దీర్ఘకాలిక రుణాలపై వారు సప్లయి చేశారు. అది ఏమిటంటే, వారి దేశంలో రైతులకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలి. ఎక్కువ పండిన ధాన్యాలను సముద్రంలో డంప్ చేయడం ఎందుకని బీద దేశాలకు వారు సప్లయి చేశారు. అటువంటి దేశం 1947లో, 43 సంవత్సరాల క్రితం, ఆహారధాన్యాలపై ఇతర దేశాలపై ఆధారపడిన దేశం ఈనాడు గణనీయమైన అభివృద్ధి సాధించి ఇంచుమించు 200 మిలియన్ టన్నులు పండించుకుంటున్నాము. దీనికి ప్రధాన కారణం ఒక్కటే. మొదటి ప్రధానమంత్రిగారు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఈ రోజు దేశంలో ఉన్న ప్రాజెక్టులను, డామ్‌లను వారు మాడరన్ టెంపుల్ అన్నరే వాటి ద్వారా అంతేకాకుండా వారి తరువాత వచ్చినటువంటి శ్రీమతి ఇందిరాగాంధీగారి హయాంలో సైన్సు అండ్ టెక్నాలజీ ఇంప్రూవ్ అయి ఈనాడు ఆహారధాన్యాల్లో మన దేశం హా[illegible] స్వయం సమృద్ధిని సాధించిందని చెప్పుతున్నాను. దక్షిణాదిన మన [illegible] స్టేపుల్ ఫుడ్ ఈనాడు రైస్ ఉన్నది. అదే ఉత్తర భారతదేశానికి పోతే, అక్కడ వీట్ ఉన్నది. అక్కడ వీట్ ఎక్కువ పండిస్తున్నారు. మెక్సికోలో నార్మన్ ఇ. బొర్లోగ్ అనే గోధుమ వంగడాలు తయారు చేశారు. వాటిని భారతదేశానికి దిగుమతి చేసుకోవడం జరిగింది. దాని తరువాత మన భారతదేశంలో యీ గోధుమ రంగంలో గ్రీన్ రివల్యూషన్‌ను సాధించుకోగలిగాము. మన దక్షిణాది రాష్ట్రంలో వరి ప్రధానంగా ఉన్నది. నాకు తెలిసినంతవరకూ 20-30 సంవత్సరాల క్రింత చూస్తే ఎకరాకు మహా అంటే 20 బస్తాలకన్నా ఎక్కువ పండించేవారు కాదు. ప్రధానంగా ఇక్కడ ఉండే కష్టం ఏమిటంటే, మనం ఎక్కువ ఎరువులు వేయడం వలన పంట బాగా పెరిగి కోతకు వచ్చే కాలానికి దిగుబడి చాలా తక్కువగా ఉండేది. ఈ విధంగా జరుగుతున్నది కాబట్టి, ఒక వెరైటీని చైనా నుంచి మనం ఇంపోర్టు చేసుకుని, మనం సాగుబడి చేసుకునేటటువంటి మేలు రకంలోకి సమకూర్చడం వల్ల యీనాడు వరి పంటల్లో కూడా చాలా గొప్ప అభివృద్ధి సాధించామని మీతో మనవి చేస్తున్నాను. ఏ సామాన్య రైతు కూడా ఎకరాకు కనీసం 40 బస్తాలు పండిస్తున్నాడు. మన దేశంలో పండిస్తున్నటువంటి ఆహారధాన్యాలలో 80 శాతం మన వారే వినియోగిస్తున్నారని మనవిచేస్తున్నాను. ఈ మాదిరిగా మన రాష్ట్రంలో చాలా గొప్ప అభివృద్ధి జరిగింది. కాని, దురదృష్టము, 1983-84లో మొదటిసారిగా యీ రాష్ట్రంలో కాంగ్రెసు పార్టీ ఓడిపోయి, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు ఆహారధాన్యాల ఉత్పత్తి 118 లక్షల 82 వేల టన్నులు ఉంటే, అది ప్రతి సంవత్సరం పెరుగకపోగా తగ్గుతూ వచ్చింది. 1983-84లో 188 ఉంటే, 1985లో 103, 1986లో 96, 1987లో 93, 1988లో 97.55 లక్షల టన్నులు ఆహారధాన్యాలను మాత్రమే ఉత్పత్తి చేసుకోగలిగాము. కొంత మంది సభ్యులు నా కన్నా ముందుగా మాట్లాడిన సభ్యులు చెప్పుతూ, గత 7 సంవత్సరాలలో గొప్ప ప్రగతి

సాధించామని చెప్పారు. ఒకసారి ఈ సంఖ్యను చూస్తే వారు ఏ మాత్రం కూడా ప్రగతిని సాధించారో తెలుస్తుంది. ఈనాడు రైతు యొక్క పరిస్థితి చాలా దీనావస్థలో ఉన్నది. రైతు పంటనుపండించడానికి, వ్యవసాయానికి అవసరమయ్యే వస్తువుల ధరలు బజారులో విపరీతంగా పెరుగుతున్నాయి.

ఉదాహరణకు వ్యవసాయోత్పత్తి ధరలు 286.5 శాతం వుంటే, రైతు కొనుగోలు చేసే వస్తువుల ధరలు 324.2 శాతం వున్నాయి. అదే విధంగా 1986-87 సంవత్సరంలో పారిశ్రామిక వస్తువుల ధరల 6 శాతం పెరిగితే, రైతులు పండించే వస్తువుల ధరలు 0.53 శాతం మాత్రమే పెరిగాయని మనవి చేస్తున్నాను.

పారిశ్రామిక రంగాన్ని గనుక చూసినట్లయితే, పారిశ్రామిక వేత్తలు గుండు సూది మొదలు భారీ యంత్రాల దాకా, ఎట్లాంటి వస్తువులను తయారు చేసినా, ఫలానా ధరకు అమ్మండి అని ఎవరూ కూడా నిర్ణయించే అధికారం లేకుండా పోతోంది. కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ ప్రకారం ఎంతధరకు అమ్మాలనేది పారిశ్రామిక వేత్తలే నిర్ణయించడం జరుగుతోంది. వ్యవసాయరంగం విషయం చూసినప్పుడు రైతు చెమటోడ్చి రాత్రనక, పగలనక, ఎండనక వాననక, చలి అనక కష్టపడి పంటలు పండిస్తే, ఆ పంటను ప్రభుత్వం వ్యవసాయోత్పత్తుల ధరల నిర్ణయం కొరకు ఏర్పాటు చేసిన కమిటీ నిర్ణయించిన ధరకు రైతు అమ్ముకోవలసిన పరిస్థితి ఏర్పడింది. ఉదాహరణకు పారిశ్రామిక వేత్తలు తయారు చేసిన వస్తువులను, వ్యాపారస్తులు ఈ జిల్లాలోనే కాకుండా, ఈ రాష్ట్రంలోనే కాకుండా దేశంలో ఎక్కడికైనా, ఏ మారుమూల ప్రాంతానికి అయినా వెళ్ళి అమ్ముకోవడానికి అవకాశం వుంది. ఉదాహరణకు తమిళనాడులో తయారైనా టివిఎస్ మోటార్స్ తమిళనాడులోనే కాకుండా మారుమూల ప్రాంతాలలో అమ్ముకోవడానికి కూడా ఆస్కారం వుంది. రైతు పండించిన ధాన్యాన్ని ప్రక్క జిల్లాకు తీసుకుపోవాలన్నా ప్రభుత్వ పర్మిషన్, పర్మిట్ అవసరం అవుతోంది. ఇరుగుపొరుగు రాష్ట్రాల్లో అమ్మాలన్నా ప్రభుత్వ పర్మిట్ అవసరం అవుతోంది. వీటన్నింటిలో చాలా వరకు అవినీతి నడుస్తోంది. ఈ పద్ధతిని మనం సరిచేసిన నాడే రైతుకు గిట్టుబాటు ధర దొరుకుతుందని మనవిచేస్తున్నాను. మన రాష్ట్రం యిప్పుడు వరి ఎక్కువగా పండిస్తోంది. మనం వరిని ఎక్కువగా దక్షిణాది రాష్ట్రమైన కేరళకు సప్లయి చేస్తున్నాము. నేరుగా రైతే అమ్మితే రైతుకు సరియగు ధర దొరుకుతుంది. ఈనాడు ఎఫ్.సి.ఐ., ఎ.పి.స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ద్వారా యక్వయిర్ చేసి వేరే రాష్ట్రాలకు, ప్రభుత్వ సంస్థల ద్వారా అమ్మితే వేరే వారికి లాభం వస్తోందే తప్ప కష్టపడి పండించే రైతుకు లాభం రావడం లేదని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు చాలా డీప్‌గా సబ్జెక్ట్‌లోకి పోతున్నారు. సమయం తక్కువగా వుంది.

డాక్టర్ జి. చిన్నారెడ్డి:- వ్యవసాయానికి కావలసిన అవసరాలు, యిన్‌పుట్స్, ఎరువులు, నాణ్యమైన విత్తనాలు, సస్య రక్షణ మందులు, వ్యవసాయ రుణాలు, ఇవే కాకుండా నీరు, విద్యుచ్ఛక్తి కూడా చాలా అవసరం. ఆంధ్రరాష్ట్రంలో సాగుబడిలో

వున్నటువంటి భూమి విస్తీర్ణం చూస్తే ఒక కోటి 47 వేల హెక్టార్లకే పరిమితమై వుంది. 30 సంవత్సరాల క్రితం వివరాలు తీసుకున్నా ఇవే అంకెలు కనబడతాయి. ఈనాడు ఇవే అంకెలు కనబడతాయి. కానీ ఒకనాడు ఆహారధాన్యాలకు ఇతర దేశాలపై ఆధారపడిన మనదేశం, ఈనాడు స్వయంసమృద్ధిని సాధించిందంటే, విస్తీర్ణం (సాగుబడి) పెరగకుండా, వున్న విస్తీర్ణంలోనే నాణ్యమైన వంగడాలను వాడడం వల్ల స్వయం సమృద్ధిని సాధించగలిగాము. ఈనాడు వరి విషయం చూస్తే యించుమించు 70 శాతం నాణ్యమైన వంగడాలను వాడుతున్నాము. మెట్టప్రాంతంలోని వ్యవసాయంలో మాత్రం నాణ్యమైన విత్తనాలను వాడకపోవడం వల్ల దిగుబడి చాలా తక్కువగా వుంది. చైనా దేశం విషయం పరిశీలించినప్పుడు అక్కడ వరి స్టేపుల్ ఫుడ్. నాణ్యమైన వెరైటీ విత్తనాలే కాకుండా, హై బ్రీడ్ సీడ్స్‌ను కూడా అక్కడ వాడుతున్నారు. నాణ్యమైన విత్తనాలను వాడడం కంటే, హైబ్రీడ్ విత్తనాలను వాడడంలో యించుమించి రెట్టింపు పంటను రాబట్టడానికి అవకాశం వుందనేది ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. మన రాష్ట్రంలో కూడా హైబ్రీడ్ సీడ్స్‌ను ప్రొడ్యూస్ చేసి రైతులకు అందించవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. హైబ్రీడ్ సీడ్ విషయంలో ఆ సీడ్ ఒక సంవత్సరం వాడిన తరువాత మరుసటి సంవత్సరం అదే సీడ్‌ను వాడలేము. అందువల్ల హైబ్రీడ్ సీడ్‌ను ప్రతి సంవత్సరం ప్రొడ్యూస్ చేసి రైతులకు యివ్వవలసిన అవసరం ఎంతయినా వుంది. ఇనిషియల్ కాస్టు ఎక్కువయినప్పటికీ రిటరన్స్ ఎక్కువగా వుంటాయి. రెట్టింపు పంటను ఉత్పత్తి చేసే అవకాశం వుందని మనవిచేస్తున్నాను. నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయడం విషయంలో మన రాష్ట్రంలో రెండు సంస్థలు వున్నాయి. ఒకటి – ఎ.పి. సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, రెండు – ఎ.పి. సీడ్ సర్టిఫికేషన్ ఏజన్సీ. ఎ.పి. సీడ్ డెవలప్‌మెంట్ ఏజన్సీ మన రాష్ట్రంలోని రైతుల అవసరాలలో 60 శాతం తీరుస్తోంది. మిగతా 40 శాతం అవసరాల విషయంలో, రైతులు ప్రైవేటు ఫర్మ్సలో నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేస్తున్నారు. దురదృష్టం ఏమిటి అంటే కొంతమంది రైతులు తాము పండించిన విత్తనాలు నాణ్యమైనవి కాకపోయినా, ఎ.పి. సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పైన ప్రెజర్ తెచ్చి అమ్ముకుంటున్నారు. 1987లో సంవత్సరంలో, ఈనాడు ప్రతిపక్షంలో కూర్చున్న చంద్రబాబునాయుడు.....

**Mr. Deputy Speaker:-** Please do not quote the names. Go to the subject only.

**డాక్టర్ జి. చిన్నారెడ్డి:–** ఒక సభ్యుడు 27 ఎకరాల మెట్ట భూమిలో హైబ్రీడ్ వేరు శనగ పండించి రూ. 44 వేలకు ఎ.పి. సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా అమ్మడం జరిగింది. వారు యిచ్చినటువంటి విత్తనాలను ఎ.పి. సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వారు రైతులకు అందజేస్తే, ఆ విత్తనాలు మొలకెత్తక ఈ రాష్ట్రంలోని రైతులు చాలా నష్టపోయారు. నేను చెప్పడమే కాకుండా, చాలా కాలం క్రితమే ఒక ప్రముఖ తెలుగు దినపత్రిక దీన్ని ప్రచురించడం కూడా జరిగింది. ఇంతవరకు ఎటువంటి చర్య వారి మీద తీసుకోలేదు. ఈ యొక్క నాణ్యమైన విత్తనాల ధరలు మామూలు విత్తనాల ధరల కంటే దాదాపు మూడింతలు వున్నా, ఎ.పి. సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వారిపైన ప్రెజర్ తెచ్చి అమ్మించడం జరుగుతోంది. ఇటువంటి వాటిని అరికట్టవలసిన అవసరం ఎంతయినా వుందని రైతుల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ యొక్క సీడ్ డెవలప్‌మెంట్

రైతుల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ యొక్క సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో ఏవయితే విత్తనాలు వున్నాయో, ఆ యొక్క విత్తనాల శాంపుల్స్‌ను, 36 వేల శాంపుల్స్ ఎనలైజ్ చేస్తే, అందులో రెండు వేల శాంపుల్స్ బాగాలేనట్లుగా తేలింది. శాంపుల్స్‌ను ఎనలైజ్ చేసే పద్ధతిని ఉధృతం చేసి, నాణ్యమైన విత్తనాలను సప్లయి చేసినట్లయితే బాగుంటుందని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వ్యవసాయంలో కెమికల్ ఫెర్టిలైజర్స్ ఆవశ్యకత ఎంతయినా వున్నది.

(బెల్)

హైబ్రిడ్ వెరైటీస్, యింప్రూవ్డ్ వెరైటీస్ విత్తనాలను ఉపయోగించడం, కెమికల్ ఫెర్టిలైజర్స్‌ను ఉపయోగించవలసిన అవసరం ఈనాడు రైతు పైన వుంది. ఆ విధంగా చేయనట్లయితే పంట దిగుబడి తగ్గిపోతుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. మన రాష్ట్రం ఎరువుల వినియోగంలో మన దేశంలోనే రెండవ స్థానం ఆక్రమించింది. ఎరువులను సప్లయ్ చేసే సందర్భంలో చాలామంది డీలర్లు రైతులను మోసం చేస్తున్నారు. కొన్ని ప్రాంతాలలో ఈ యొక్క రసాయనిక ఎరువులను ఎక్కువ రేట్లకు అమ్మడం, మరికొన్ని ప్రాంతాలలో కల్తీవి అమ్మడం జరుగుతోంది. ఇటువంటివి అరికట్టిననాడే, ప్రభుత్వం రైతు సంక్షేమం కొరకు పాటుపడుతోందని అనుకోవలసివస్తుంది. సస్యరక్షణ మందుల విషయానికి వస్తే తెగులు, పురుగు నివారణకు యించుమించు మన రాష్ట్రంలో రూ. 150 కోట్ల మేరకు ఈ మందులను వాడుతున్నాము. మన రాష్ట్రంలో వ్యవసాయం కొరకు ఎలకేట్ చేసిన బడ్జెట్‌ను చూసినట్లయితే ఈ ఆర్థిక సంవత్సరానికి రూ. 111 కోట్ల పై చిలుకు మాత్రమే కేటాయించడం జరిగింది. కానీ ఒక్క సస్య రక్షణ మందుల కొరకే మన రాష్ట్ర రైతులు రూ. 150 కోట్ల పైన ఖర్చు చేయడం జరుగుతోంది. ఇక్కడ యిబ్బంది ఏమంటే, సస్యరక్షణ మందులను అమ్మే డీలర్సు రైతులను మోసం చేస్తూ కల్తీ మందులను అమ్ముతున్నారు. ఈ మందులను తనిఖీ చేయడానికి ఎగ్రికల్చరల్ ఆఫీసర్‌ను గానీ, లేదా ఏదైనా సంస్థ ద్వారా గానీ, శాంపుల్స్‌ను ఫ్రీక్వెంట్‌గా చెక్ చేయించి, కల్తీ మందులను అమ్మే వారిపైన కఠిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

వ్యవసాయ రుణాల విషయం తీసుకుందాము. ఈ రాష్ట్ర రైతాంగంలో 75 శాతం మంది చిన్న, సన్నకారు, మధ్య తరగతి రైతులే వున్నారు కనుక వ్యవసాయ పెట్టుబడి కొరకు చాలావరకు బ్యాంకులపైన ఆధారపడుతున్నారు. కోఆపరేటివ్ సంస్థల ద్వారా రూ. 300 కోట్లు, బ్యాంకుల ద్వారా రూ. 850 కోట్లు ప్రతీ సంవత్సరం రుణాలుగా అందజేస్తున్నారు.

ఇంచుమించు రు. 11 వందల 50 కోట్ల వరకూ సంవత్సరానికి రైతాంగానికి రుణాలు అందుతున్నాయి. ఈ మధ్య ఈ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైపోయింది. కారణమేమంటే, మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో అధికారానికి వచ్చిన ఈనాటి ప్రభుత్వం రు. 10 వేల లోపు రుణాలను మాఫీ చేస్తామని చెప్పడమే. దాని వల్ల చాలా వరకూ రీపేమెంట్ జరగడం లేదు. రీపేమెంట్ జరిగేంత వరకూ క్రొత్తగా రుణాలు ఇవ్వలేని పరిస్థితి. కేంద్రం నుంచి ఎటువంటి సహకారం లేకపోయినా, ఈనాడు వడ్డీని, అపరాధపు

వడ్డీని మాఫీ చేసే అవకాశముంటే, మాఫీ చేయ్యాలి. అసలు మాత్రం వసూలు చేసి, వడ్డీ మాఫీ చేసి, వచ్చే ఖరీఫ్‌లో రైతులకు రుణాలు ఇస్తేనే, 140 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు పండించాలని మనం పెట్టుకున్న టార్గెట్ చేరడానికి వీలుంటుంది.

మెట్ట భూమి వ్యవసాయం తెలంగాణాకు, రాయలసీమకు చాలా అవసరం. ఇంచుమించు ఈ రాష్ట్రంలో 68 శాతం మెట్ట భూమి వ్యవసాయం క్రిందకు వస్తుంది. కానీ 30 శాతం ఆదాయం మాత్రమే దాని నుంచి వస్తున్నది. మిగతాది ఇర్రిగేటెడ్ ఏరియా క్రింద గల భూమి నుంచి వస్తున్నది. తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలు పారుదల నీటికి కటకటలాడుతున్నాయి. ఈ పరిస్థితి బాగు చెయ్యాలంటే వాటర్ షెడ్ ప్రోగ్రాం డెవలప్ చెయ్యాలి. స్టేట్ వాటర్ షెడ్, నేషనల్ వాటర్ షెడ్ అనే రెండు పథకాలున్నాయి. ఊట చెరువులు తీసుకున్నాము. ఈ ఊట చెరువుల క్రింద బోర్‌వెల్స్, ఓపెన్ వెల్స్‌లో గ్రౌండ్ వాటర్ టేబుల్ పెరిగి వ్యవసాయదారుడికి చాలా అనుకూలంగా ఉంది. కనుక ఈ కార్యక్రమాన్ని ఇకముందు కూడా చక్కగా కొనసాగించాలి. మెట్ట భూమి వ్యవసాయానికి – ముఖ్యంగా ఉద్యానవనాలు, హార్టీకల్చర్ క్రాప్స్‌కు అనుకూలంగా ఉంటాయి. మామిడి చెట్లు, జీడిమామిడి, ఇంకా ఇతర తోటలు పెంచితే, ఈ మెట్టభూమి వ్యవసాయం చాలా లాభదాయకంగా ఉంటుంది.

పంటల భీమా పథకానికి వస్తే, దీని క్రింద 13 పంటలు మాత్రమే కవర్ అవుతాయి. మండలాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని కొన్ని పంటలకు, కొన్ని మండలాలను ఒక యూనిట్‌గా తీసుకుని కొన్ని పంటలకు చేస్తున్నారు. ఉదాహరణకు, రబీలో వరికి కొన్ని గ్రామాలలో వడగళ్ల వాన వచ్చి, నష్టం వచ్చింది. మొత్తం మండలం అంతా నష్టపోతేనే భీమా సదుపాయం ఉంటుందని, కొన్ని గ్రామాలకు నష్టం వస్తే, వర్తించదని అన్నారు. అట్లా కాకుండా ఒక గ్రామాన్నే యూనిట్‌గా తీసుకోవాలి. మండలాన్ని యూనిట్‌గా తీసుకోకూడదు. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని, అక్కడ వచ్చిన పంట నష్టాన్ని ఎసెస్ చేసి, పరిహారం చెల్లించాలి. ఆ రకంగా కాంపెన్‌సేషన్ ఇస్తే బాగుంటుంది. కమర్షియల్ క్రాప్స్ అయిన చెరుకు, పొగాకు, మిరప పంటలను కవర్ చెయ్యలేదు. వీటిని కూడా చెయ్యాలి. క్రాప్ ఇన్స్యూరెన్స్ పథకాన్ని క్రాప్ లోన్ తీసుకున్న రైతులకే వర్తింప చేస్తున్నారు. అట్లా కాకుండా అందరికీ చెయ్యాలి. మోటారు వాహనాలు కొన్న వారికి, ఫైనాన్స్ తీసుకోకుండా కొన్నా, కానీ, ఇన్స్యూరెన్స్ చేసుకునే అవకాశం ఉంది. వెహికిల్ నష్టపడితే, ఇన్స్యూరెన్స్ చెల్లిస్తారు. అట్లాగే క్రాప్ లోన్స్ తీసుకోకపోయినా, ప్రీమియం కలెక్టు చేసి, రైతులందరికీ ఈ సదుపాయం కల్పించాలి.

అగ్రికల్చర్ డిపార్ట్మెంట్:– కర్షక పరిషత్ అని గత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అల్లుడికి ఒక ఉద్యోగం చూపాలనే ఉద్దేశంతో దీనిని ఏర్పాటు చేశారని నేను భావిస్తున్నాను. నేను కూడా గతంలో అగ్రికల్చర్ ఆఫీసర్‌గా పని చేశాను. అప్పట్లో ఇన్‌పుట్స్ శాఖ, సాయిల్ కన్సర్వేషన్ అనే శాఖ ఉండేవి. ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్, ప్లాంట్ ప్రొడక్షన్ ఆఫీసర్స్ అని కొందరు ఉండి, కోఆర్డినేషన్‌తో పని చేస్తుండేవారు. అందరూ చక్కగా పనిచేస్తుండేవారు. కానీ కర్షక పరిషత్ ఏర్పాటు చేసి, ఆఫీసులో ఒక టేబుల్, కుర్చీ తప్ప ఇంకేం లేకుండా

చేశారు. అల్లుడు ఛైర్మన్ అయితేనే ఇటువంటి అధికారాలన్నీ ఇస్తాము తప్ప లేకపోతే లేదు అనే విధంగా ఏర్పాటు చేశారు. కనుక ఈ వ్యవస్థను పూర్తిగా మార్చి తిరిగి పాత విధానాన్ని తెస్తేనే రైతులకు లాభం కలుగుతుంది.

అగ్రికల్చర్ యూనివర్సిటీ: రాష్ట్రంలో దీని ద్వారా మంచి కార్యక్రమాలు జరుగుతున్నాయి. దేశంలో గల ఏ అగ్రికల్చర్ యూనివర్సిటీకి మన రాష్ట్రంలోని అగ్రికల్చర్ యూనివర్సిటీ దేనికీ తీసిపోదు. రెండు రోజుల క్రితం గౌరవ ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతూ కొన్ని ప్రాంతాలలో తాము క్రొత్తగా అగ్రికల్చర్ కాలేజీలు ఏర్పాటు చేయడం ప్రగతికి నిదర్శనం అన్నారు. ఖమ్మంలో అశ్వరావుపేటలో ఒక కాలేజీ పెట్టారు. శ్రీకాకుళంలోని ఎచ్చెర్లలో కాకుండా నైరాలో ఒక కాలేజీ నడుస్తోంది. రీసెర్చి సెంటర్స్ ఉన్న చోట ఏర్పాటు చేశారు. ఆ కాలేజీలకు పర్మనెంట్ భవనాలు లేవు. 35 మంది స్టూడెంట్స్ ఉన్నారు. వాటిలో ముందు వారికి ఎలాట్ చేసినా కూడా, ఏదో విధంగా కష్టపడి రాజేంద్ర నగర్‌లో, బాపట్లకో, తిరుపతికో వెడుతున్నారు కానీ క్రొత్తగా ఏర్పాటు చేసుకున్న కాలేజీలలో వారు చదువుకోవడం లేదు. కాలేజీలు ఏర్పాటు చేయడమే ప్రగతి అనుకుంటే, అది తప్పు. ఉన్న వాటికి ఎక్కువ వసతులు కల్పించాలి. వీలయితే క్రొత్తగా రీసెర్చి సెంటర్లు పెట్టాలి. రైతాంగానికి పనికి వచ్చే క్రొత్త వంగడాలు తయారు చేయించాలి. అంతే కానీ కాలేజీలు ఓపెన్ చేసినంత మాత్రాన ఉపయోగముండదు.

అగ్రికల్చర్ యూనివర్సిటీలో బయో టెక్నాలజీకి చాలా డిమాండ్ ఉంది. దీని విషయంలో మన రాష్ట్రంలో ఎరువుల వాడకంలో దేశంలో రెండవ స్థానంగా ఉంది. ఉదాహరణకు పల్స్ క్రాప్స్ ఉంటాయి. వీటిని భూమి నుంచి పెరికి చూస్తే, వేర్లకు పైన బుడిపెలు ఉంటాయి. అందులో రైజోబియా బాక్టీరియా గాలిలోని నైట్రోజెన్‌ని భూమిలో ఫిక్స్ చేసి, దాని ద్వారా చెట్లకి అందిస్తుంది. వేరే దేశాలలో గొప్పగా రీసెర్చి జరుగుతోంది. ఈ రైజోబియా బాక్టీరియాలో ఉండే జీన్, ఈ నైట్రోజెన్ వాక్సిన్ తయారు చేసేది – దీనిని క్రాప్స్‌లోకే ఇంట్రొడ్యూస్ చేయగలిగితే, ఎరువుల వాడకాన్ని పూర్తిగా తగ్గించవచ్చు అనేది ఉంది. కనుక బయో–టెక్నాలజీ యూనిట్‌ని అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఏర్పాటు చెయ్యాలి.

కాలేజీలు, యూనివర్సిటీల విషయానికి వస్తే, ఇక్కడ పాస్ అయిన విద్యార్థుల విషయం చెప్పాలి. 1978వ సంవత్సరం నుంచీ పాస్ అయిన అగ్రికల్చర్ గ్రాడ్యుయేట్స్‌కి కూడా ఉద్యోగాలు కల్పించలేని పరిస్థితి గత ప్రభుత్వం, అంతకు ముందు ప్రభుత్వంలో కూడా ఉంది. వీరంతా పాస్ అయిన తరువాత ఆర్డినరీ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజిలలో రిజిస్టర్ చేసుకోవడం లేదు. ప్రొఫెషనల్ ఎక్స్చేంజిలలో రిజిస్టర్ చేయవలసి వస్తున్నది. అగ్రికల్చర్ ఆఫీసర్ల పోస్టులకు కాకుండా, క్లర్కు పోస్టులకు వెడదామంటే, వారికి ఇంటర్వ్యూలు వచ్చే అవకాశం లేదు. ఇంచుమించు 12 సంవత్సరాల నుంచీ వీరికి ఎటువంటి ఉద్యోగావకాశాలు లేవు. అగ్రికల్చర్ ఆఫీసర్స్ పోస్టులు 3 వేల నుంచి 4 వేల వరకూ ఉన్నాయి. వాటన్నిటినీ భర్తీ చేసినా కూడా చాలా మంది ఇంకా నిరుద్యోగులుగానే ఉంటారు. వారికి సబ్ అసిస్టెంట్ గ్రేడ్ 1 పోస్టులలో అవకాశం ఇచ్చి, తరువాత ఎప్పుడయినా అవకాశం వచ్చినప్పుడు, అగ్రికల్చర్ ఆఫీసర్లుగా ప్రమోషన్ ఇవ్వాలి. ఈ మధ్య అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కాలేజీలని తెరవడం జరిగింది. ఇంత వరకూ నాలుగు

బ్యాచెస్ బయటకు వచ్చాయి. సుమారు 100 మంది నిరుద్యోగులుగా ఉన్నారు. వారికి కూడా ఎక్కడయినా ఉద్యోగావకాశాలను కల్పించాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— ఇంక క్లోజ్ చేయండి. చాలా సమయం తీసుకున్నారు. ప్లీజ్ స్టాప్ దేర్.

డా. జి. చిన్నారెడ్డి:— ముగిస్తాను. నూనె గింజల విషయం తీసుకుందాము. నూనె గింజల విషయానికి వస్తే మన రాష్ట్రంలో నూనె గింజలు 16, 17 నుంచి 22.5 టన్నుల హెక్టారుకు పండించుకోగలుగుతున్నాము. ఇందులో 80 శాతం అధికమించాము. కానీ వేరుశనగ విషయం .....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— ఇంక ఆపేయండి. చాలా సమయం అయింది.

శ్రీ పి. రామయ్య:— అధ్యక్షా, ఇక్కడ మనం అందరం ఒక విషయంలో కో ఇన్సైడ్ అవుతున్నాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— ఈవినింగ్ సిటింగ్ లేదు. రామయ్యగారు మాట్లాడడం అయిన తరువాత క్లోజ్ చేద్దాం.

శ్రీ పి. రామయ్య:— అధ్యక్షా, మన జాతి పురోగమనానికి ఈ వ్యవసాయరంగం అన్నది చాలా కీలకమయినది. స్పెషనల్ కార్డ్ అన్న విషయంలో అభిప్రాయ భేదం లేదు. అందరమూ ఒప్పుకొంటున్నాము. మన వ్యవసాయాన్ని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. అందువల్ల మేము అంతకు ముందు ఉన్న దానిని రెస్టోర్ చేస్తామూ అని గవర్నర్ ప్రసంగం ద్వారా ఈ ప్రభుత్వం చెప్పింది. కానీ ఈ నిధులూ, ఈ కేటాయింపులూ చూసినట్లయితే ఆ మాట ఆశాభంగం కలిగించే మాటగా ఉంది. ఇప్పుడు రివైజ్డ్ ఎస్టిమేట్స్ ప్రకారం వ్యవసాయ రంగానికి రు. 70 కోట్లు నాన్ ప్లాన్‌లో ఇచ్చారు. ఇప్పుడు రు. 80 కోట్లు ఖర్చు పెడుతోంది. 10 శాతం ఇన్‌ఫ్లేషన్ ఉంది. ఇంకా తక్కువ అవుతుంది కానీ ఎక్కువ కాదు రెవెన్యూ ఎక్స్‌పెండిచర్, క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ చూసినా కేటాయింపులు తక్కువగా ఉన్నాయి. క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ 1988–89లో రు. 14 కోట్లు 1990–91 లో రు. 11 కోట్లకు దిగజారింది. ఇది ముఖ్యంగా మనకు ఈ పంటల దిగుబడికి సంబంధించి — గత రెండు సంవత్సరాల కాలం కలిసి వచ్చి ఉత్పత్తి పెరిగింది. అది మన అదృష్టం. ఆల్ ఓవర్‌గా చూసినట్లయితే దిగుబడి మాత్రం తక్కువగా ఉంటోంది. ఎరువుల వాడకంలో మనం జాతీయస్థాయిలో రెండవ స్థానంలో ఉన్నామని చెబుతున్నారు. హర్షించదగిన విషయమే. 112 కిలోలు ఒక హెక్టారుకు వాడాము 1989–90లో. ఇప్పుడు 120 కిలోలు వాడాలని అంచనా. మంచిదే. కానీ ఎరువుల వాడకంలో పెరుగుదల ఉంది. విత్తనాలు మంచివి వస్తున్నాయి. పురుగు మందులు వస్తున్నాయి. సైంటిఫిక్‌గా వాడుతున్నాము. అన్నీ ఉన్నాయి కానీ ఉత్పత్తి పెరగడం లేదు. జాతీయ స్థాయిలో రెండవ స్థానంలో ఉన్నాము. దిగుబడి రావాలి కానీ రావడం లేదు. ఇది అర్థం కాని విషయం. ఎందువల్లనంటే ఒకటి నా అభిప్రాయంలో రెండు కారణాలున్నాయి. ఒకటి కల్తీ రంగం

విజృంభణ. రెండు భూసార పరి రక్షణ నిర్వహణలో జరుగుతున్న లోపం. ఇవి సరిచేసుకో లేకపోతే చాలా ఇబ్బందులు పడతామన్నది మాత్రం నా అభిప్రాయం. కొన్ని ఎరువులలో సబ్ స్టాండర్డ్ కలవి. 1988-89లో 122 కేసులున్నాయి. 1989-90లో 673 కేసులు పెట్టారు. వీరందరికీ శిక్ష పడిందా? మీరు ఇంకా ఏమీ చర్యలు తీసుకోవడం లేదని అవి విజృంభి స్తున్నాయి. పెస్టిసైడ్స్ కూడా కల్తీ, పురుగుల మందులు కల్తీ లేని చోటు ఎక్కడయినా ఒక్కటి చూపించమనండి గౌరవ మంత్రిగారిని. చాలా సంతోషిస్తాము. కల్తీ మందుల కేసులు 1988-89లో 140, 1989-90లో 63 పట్టుకొన్నారు. కానీ 1988-89లో 140 కేసులలో 10 మాత్రం కేసులు పెట్టారు. మిగతా 130 కేసులు ఏమయ్యాయి? ఎట్లా తప్పించుకుపోయాయి? మీరు దయతలచి వదిలివేసారా? మీరు తప్పించారా? చెప్పవలసిన అవసరం ఉంది.

వంగడాల అవసరం. సైంటిఫిక్ అభివృద్ధి అవుతున్నాయి. కానీ ప్రసిద్ధమయిన విత్తనాలు రైతులకు చేరడం లేదు. వీటిని రైతుకు చేర్చవలసిన బాధ్యత ఉంది. భూసార పరి రక్షణ ల్యాబ్స్ ఉన్నాయి. వాటి మీద రైతులకు నమ్మకం కూడా పోతోంది. ఫలితాలు ఎప్పుడు ఇస్తారో తెలియదు. ఫలితం ఎప్పుడు ఇస్తారో తెలియదు. నమ్మకం లేదు. ఈ లోపం ఎక్కడుందో, ఎక్కడ జరుగుతోందో తెలుసుకోవడానికి అవకాశం ఉంటుంది. సిఫార్సులు తీసుకోకుండా ఉంటే లోపాలు సరిదిద్దడానికి అవకాశం ఉంటుంది. సాయిల్ టెస్టింగ్ చాలా ఇంపార్టెంట్ అయినది. ఏ భూమిలో ఎటువంటి ఎరువులు వేయాలి, ఎటువంటి విత్తనాలు వేయాలి అన్నది పరీక్షలో తెలుస్తుంది. అది తెలుసుకోకుండా దానిని అభివృద్ధి చేయడం ఎలా? కాబట్టి ప్రత్యేకమయిన శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.

పంటల భీమా పథకం. ఇది అగమ్యగోచరంగా ఉంది. మండల్ యూనిట్‌గా తీసకుంటే అయ్యే పని కాదని రైతులు కూడా అభిప్రాయపడుతున్నారు. కాబట్టి విలేజ్‌ని యూనిట్‌గా తీసుకోమని రైతులు కోరుతున్నారు. మనది కాదు కేంద్రానిది అంటున్నారు. మనం ఎట్లా పర్‌స్యూ చేయాలి? పరిష్కారానికి మీరు ఏమి చేసారు? పంటల భీమా పథకంలో 1988-89లో రు. 4.40 లక్షలు కాంపెన్సేషన్ ఇచ్చారు. 1990-91 లో మీరు ఇవ్వబోయే కాంపెన్సేషన్ రు. 2.5 లక్షలు అంటున్నారు. రైతులను ఏ విధంగా ఆదుకొంటారు? సహాయం ఎట్లా చేస్తారు? రు. 2.5 లక్షలూ నలుగురు ఆఫీసర్లను నియమిస్తే వారి జీతాలకు కూడా రాదు. అది ఎట్లా చేస్తాము? రైతులకు నిష్ప్రయోజనం ఈ పంటల బీమా పథకం. ఏ విధంగా ఉపయోగపడుతుంది? సాధ్యమా? అర్థం కావడం లేదు. 1987-88లో రు. 5.94 లక్షలు రైతుల నుంచి ప్రీమియం వసూలు చేసారు. అందులో రు. 11.39 వేలు మాత్రమే కాంపెన్సేషన్ ఇచ్చారు. 1987-88 లో 11.39 అని మాత్రమే అన్నారు. అవి కోట్లో, లక్షలో మంత్రిగారే చెప్పాలి. లక్షలని నేను అనుకొంటున్నాను. పెర్‌ఫార్మెన్సు పేపర్సులో 11.39 అని చూపించారు. ఎంతవరకూ ఉపయోగపడుతున్నారో అర్థం కాదు కానీ వసూలు చేసుకొన్నది మాత్రం రు. 594 లక్షలని మాత్రం చెప్పారు. రు. 11.39 కోట్లో, లక్షలో మంత్రిగారు చెప్పవలసిన అవసరం ఉంది.

మార్కెటింగ్ విషయం. దాదాపు రు. 40 నుంచి 50 కోట్లు మార్కెట్ సెస్ క్రింద వసూలు చేసుకొంటున్నారు. మార్కెటు యార్డులలో కానీ, యార్డులలో కానీ ఏవయినా

సదుపాయాలు కానీ, సౌకర్యాలు కానీ రైతులకు ఉన్నాయా? గుంటూరులో పెద్ద పెద్ద యార్డుల దగ్గర ఏ మాత్రం సౌకర్యాలు లేవు. గెస్టుహౌసులు కట్టాము, బిల్డింగులు కట్టాము అని గోడలు చూపిస్తున్నారు కానీ అక్కడేమీ లేవు. రైతులకు ఆరుగాలం పండించిన తరువాత పంటలకు వచ్చేది లాభం కాదు. కనీసం దిగుబడికి గిట్టుబాటు ధరైనా ఇప్పించే మార్గం చూడమంటే స్పందన లేదు. ప్రత్తి రైతులు ఆత్మహత్యలు చేసుకున్నా కూడా స్పందన కనపడడంలేదు. మాది కాదూ కేంద్రానిదీ అంటారు. చేతులు ముడుచుకొని కూర్చొంటారా? రైతుల కష్టం ఎలా తీర్చబోతున్నారు? గవర్నమెంటు ముందుకు రావాలి. మిగతా వారిని కూడా కలుపుకోవాలి. గతంలో గ్రోయర్స్ సొసైటీస్ అని పెట్టి ఒక కోటి రూపాయల దాకా ఇచ్చి కొనుగోలు చేయించింది. అది కొనసాగించండి. మేము ఇది చేసాము మీరు ఏమీ చేస్తారని కేంద్రంతో దెబ్బలాడేదానికి పూనుకోవాలి. గౌరవ మంత్రిగారు వ్యవసాయ శాఖామంత్రిగారితో సంప్రదించినట్లు పత్రికలలో చూసాను. అవసరం అయితే ఆల్ పార్టీ రాయబారం తీసుకొని ఎప్పటికప్పుడు కేంద్రం మీద వత్తిడి తీసుకురావడానికి ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంటుంది గిట్టుబాటు ధరల విషయంలో. మొదట మిర్చికి కొంత ధర ఉంది. అది వారం రోజులలో కొంత పెరిగింది. మళ్లీ ఇప్పుడు తగ్గింది. అలా పెరుగుతూ, తగ్గుతూ ఫ్లక్చుయేషన్ వస్తున్నది. ఇదేమయినా జూదమా? పెరిగినప్పుడు రైతు సంతోషపడతాడు. పెరిగినప్పుడు అమ్ముకోలేని రైతు నష్టపోతున్నాడు. ఈ మార్కెటింగు చూసేవాళ్లు మొత్తం ప్రపంచం మేరకు ఏ వస్తువుకు ఎంత ధర ఉందీ, ఆయా వస్తువులకు మన రాష్ట్రంలో వివిధ కేంద్రాలలో ఏ ధర ఉందీ, ఎలా ఉందీ అన్నది అధ్యయనం చేసి, ఎప్పుడు రైతులు ఎట్లా అమ్ముకోవాలీ అని చెప్పవలసిన బాధ్యతా, మార్కెట్ చూడవలసిన అవసరం ఉంది. మార్కెటు యార్డులు, మార్కెటు కమిటీలు ఇవన్నీ ఎందుకు? రైతులకు సహాయం చేయలేనప్పుడు ఇవ్వన్నీ ఎందుకు? రైతులకు సహాయం చేయడానికి ఈ అధ్యయనం చేయవలసిన బాధ్యత మార్కెటు కమిటీల పైన ఉంచి, ఆ రకమయిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఇక పాడిపరిశ్రమ చూద్దాము. దానిలో ఎంతో పెద్ద అర్థం కాని దోపిడీ జరిగిపోతున్నది. ఆ పాడి పరిశ్రమలో మన రైతు స్త్రీలు కూడ ఎంతో శ్రద్ధ పడి పాల్గొంటున్నారు. అందులో దోపిడీ మాత్రము ఎక్కువ జరుగుతోంది. ఎట్లా అంటే – 8 లక్షల లీటర్లు కొంటున్నాము, వ్యాపారము చేస్తున్నామని చెబుతున్నారు. 7 పర్సెంటు ఫ్యాట్‌తో ఒక లీటరు పాలు నాలుగు రూపాయలు యిచ్చి తీసుకుంటున్నారు. తిరిగి వినియోగదారుడికి యిచ్చేటప్పుడు అందులో 4 పర్సెంటు తీసుకొని 3 పర్సెంటు ఫ్యాట్‌తో ఆరు రూపాయలకు యిస్తున్నారు. ఇది ఏమిటీ? అంటే ఫ్యాట్‌లోను దోపిడీ, అమ్మేటప్పుడు దోపిడీ జరుగుతుంది. గుజరాతులో అయిదున్నర దాకా యిస్తున్నారు. ఫ్యాట్‌లో కూడా కొంత రాహిత్ వుందీ: కాబట్టి యిక్కడ మీరు ఎందుకు చేయలేదు అంటే ఖర్చులు, ట్రాన్స్‌పోర్టు అని చెబుతురు. ఇంత దుర్వ్యయము, దుబారు ఖర్చు ఎందుకు వుండాలీ అని అడుగుతున్నాను. అందువల్ల దానిని అరికట్టండి. అది అరికట్టి, పాడి పరిశ్రమలో వుండే రైతులకు సరసమైనటువంటి మంచి ధర యిచ్చే దానికి ప్రయత్నం చేయాలి, వినియోగ దారుడికి సౌమ్యంగా వుండేట్లు చూడాలి. ఆ రెండు సమన్వయం చేసి ఆ పరిశ్రమను అభివృద్ధి చేసే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

— ఇక కోఆపరేషను విషయం. సింగిల్ విండో, కర్షక పరిషత్తు విషయాలలో మీరు డోలాయమానంలో వున్నారు. ముందు నుయ్యి, వెనుక గొయ్యిలాగా వుంది. తీసి వేద్దామా అంటే ముందు నుయ్యి, వుంచుదామా అంటే వెనుక గొయ్యి అనే పరిస్థితిలో మన ప్రభుత్వము ఆలోచిస్తున్నట్లు అర్థం అవుతుంది. ఏదైనా అస్తవ్యస్తంగా వుంటే, లోపం వుంటే సరిదిద్ది పగడ్బందిగా వాటిని నడిపించాలనేది ఆలోచించి వాటిని కొనసాగిస్తారా లేదా అనేది చెప్పండి. ఎందుకు యీ గందరగోళం రైతాంగములో – మనందరికి తెలుసు. గ్రామీణ రుణ భారం ఇప్పటి నుండి కాదు, స్వాతంత్ర్య కాలము నుండి వుంది, ఆ తరువాత వుంది, కొనసాగుతున్నది. ఆఖరుకు యిప్పుడు తడిసి మోపెడు అయింది. రైతాంగం నడుము విరిగిపోయే పరిస్థితి వచ్చింది. గత సమావేశాలలో యిక్కడ ఒక తీర్మానము పెట్టారు. ఏమని? కోఆపరేటివ్ సెక్టారులో వుండేవి అన్నీ రద్దు చేయండి అని అప్పుడు పెద్ద చర్చ జరిగింది. అందరము ఒప్పుకున్నాము. ఏమన్నారు వారు, షెడ్యూలు అక్కడ చేస్తే యిక్కడ చేస్తాము అనే ఒప్పందం అయిన తరువాత ఒక తీర్మానము ఆమోదించాము. కొన్ని నెలలు అయింది. అటు మారారు. మనం చెప్పే మాటలకు ఏమైనా విలువ వుందా లేదా అనేది ఆలోచించుకోవాలి. ఇంకొక మాట అంటారు. నేషనల్ ఫ్రంటు వారి ఎన్నికల ప్రణాళికలో పెట్టారు, పోయి వారిని అడగండి, మాకేమిటి అని. అది నిజమే, కాని ఒక విషయం మాత్రము విస్మరించబడుతున్నది. ఈ వాగ్దానం యింతకు ముందు కాంగ్రెస్ చేసి వున్నదని నా ప్లీ. ఎట్లాగంటే, 1936లో జరిగిన ఫేజ్‌పూర్ కాంగ్రెస్ అనేది చాలా ప్రసిద్ధి చెందిన కాంగ్రెస్. అది వ్యవసాయ కార్యక్రమానికి సంబంధించి పెద్ద డాక్యుమెంటును ఆమోదించింది. పండిట్‌జీ అధ్యక్షుడు. అప్పుడు ఒక మాట చెప్పారు. ఏమని చెప్పారంటే – ".....The crushing burden of rural debt should be removed, special tribunals should be appointed to enquire into this, and all debts, which are unconscionable or beyond the capacity of peasants to pay, should be liquidated. Meanwhile, a moratorium should be declared and steps should be taken to provide cheap credit facilities..." అనేది స్పష్టంగా ఒక డాక్యుమెంటు, మన భారత రైతాంగానికి యిచ్చినటువంటి పిలుపు, ఇచ్చినటువంటి హామీ, యిచ్చినటువంటి వాగ్దానము. స్వాతంత్ర్యం వచ్చి 42 ఏండ్లు అయిపోయింది. అది చేసి 54 ఏండ్లు అయింది. ఆ రోజు చెప్పినటువంటి ప్రజాతంత్ర కర్తవ్యాలు వున్నవి. వాటి అన్నింటిని తుంగలో తొక్కినట్లే యీ వాగ్దానాన్ని కూడ తుంగలో తొక్కుతాము అని చెప్పగలిగితే మాకు అభ్యంతరం లేదు. ఆ కాంగ్రెస్ మాది కాదు, మాది వేరే కాంగ్రెస్ అని చెబుతారా మాకు అభ్యంతరం లేదు. కాని ఆ రెండింటిలో ఏదో ఒకటి చెప్పవలసిన అవసరం ఉంది.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– అధ్యక్షా, రామయ్యగారు చెప్పింది వాస్తవమే, కాదనడం లేదు. కాని ఆ రెజల్యూషన్ పైననే డెట్ రిలీఫ్ యాక్టు ఆ రోజుల్లోనే వచ్చింది, అది మరిచిపోతే ఎట్లా?

శ్రీ పి. రామయ్య:– అందువల్ల అది తెలుసుకోవలసిన బాధ్యత వారిది, ఏదో నేషనల్ ఫ్రంటు వారు చెప్పారంటే సరిపోదు. ఆ తీర్మానము మన భారత రైతాంగానికి

స్ఫూర్తిని, ఉత్తేజాన్ని యిచ్చింది – స్వాతంత్ర్య పోరాటములో – దానిని మరచిపోతే ఎట్లా? ఏరు దాటే దాక ఓడ మల్లయ్య, ఏరు దాటాక బోడి మల్లయ్య అంటే ఎట్లా? ఎవరు నమ్ముతారు? అది మంచిది కాదు. ఇక అటవీ శాఖ వుంది. పోయినవి, పోయినవి అడవులు అంటారు. ఎవరు పోగొట్టారు, ఎట్లా పోయినవి, అది చెప్పాలి. కాంట్రాక్టర్సు, గుత్త వ్యాపారస్తులు, అందులో పని చేసే అధికారుల ముఠా, వీరందరు కలసి అడవులను నాశనం చేశారు. అందులో ఎవరికి అనుమానం లేదు. రక్షించండి, మాకు అభ్యంతరం లేదు. హార్టికల్చర్‌ను పెంచడానికి అడవి ప్రాంతాలు వుపయోగపడుతాయి. మొన్న సుభాష్ చంద్రబోసుగారు చెప్పారు, ఆ విషయాలతో ఏకీభవిస్తున్నాను. మనకు అన్ని వనరులు వుండి కూడ హార్టికల్చర్‌ను పెంపొందించలేకపోతున్నాము. మన ఫలాలు, పండ్లు, శీతోష్ణస్థితి మన దేశానికి వరం, అందులోను మన రాష్ట్రానికి – వాటిని ఉపయోగించు కోలేని అసమర్థతతో మనం వుంటే హార్టికల్చర్ ఎట్లా పెరుగుతుందని అడుగుతున్నాను. పెంచండి. అడవుల విషయానికి వస్తే – మొన్న ముఖ్యమంత్రిగారు తునికి ఆకు రేట్లను పెంచామని చెప్పారు. మేము సంతోషము వ్యక్తపరిచాము. అంతకు ముందు ఫిబ్రవరి 15వ తేదీనాడు గౌరవనీయ అటవీ శాఖమంత్రిగారిని కలిసి మేము ఒక మెమోరాండం యిచ్చి వున్నాము. మనకు 76 కోట్ల ఆదాయం వస్తుందనుకొని 50–55 పైసలు పెంచారు ఏదో కొంత పెంచారు. సంతోషం అన్నాము. దానితోపాటు కొన్ని జరుగవలసిన కోరికలు వున్నవి. ప్రూనింగ్ సరిగా చేయకపోతే ఆకు పుష్కలంగా మంచి వెరైటీ రాదు. అందువల్ల – ప్రూనింగ్ రేటు యిప్పుడు ప్రోత్సాహకరంగా లేదు, దానికి కార్మికులు రావడం లేదు, దానిని కూడ – ఎందుకు పెంచకూడదు అని అడిగాము. ప్రూనింగుకు 40 రూపాయలు యివ్వాలని మేము కోరాము, దాని ఊసే మంత్రిగారు ఎత్తుకోలేదు. అట్లాగే క్యూరింగ్‌కు సంబంధించి కూడ – లూజ్ చేయడానికి – 20 రూపాయలు యివ్వండి స్టాండర్డ్ బ్యాగ్‌కు అని ఆ రోజు చెప్పాము. దాని విషయం కూడ ఎత్తుకోలేదు. అట్లాగే ఉల్టా పల్టా ఆకు త్రిప్పే దానికి 7 రూపాయలు అయినా యివ్వండి అని కోరాము. ప్రూనింగు అయిపోయింది, మిగతా యిప్పుడు జరుగవలసిన పనులు వున్నవి. ఫిటింగ్ చేయడానికి 35 రూపాయలు – యిట్లా మొత్తం మీద 75 రూపాయలు నిర్ణయం చేయాలని కోరాము. తునికి ఆకు రేటు మాత్రము చెప్పారు. ఈ పనుల విషయములో ఏమి నిర్ణయం తీసుకున్నారో తెలియదు. అవి కన్సిడరు చేయాలని మా కోరిక.

పోతే యిప్పుడున్నటువంటి పరిస్థితులలో మత్స్య పరిశ్రమ మిగతా అన్ని పరిశ్రమలతోపాటు ముందుకు వస్తున్నది. మనకు విస్తారమైన తీరభూములు వున్నవి, చేపలు పట్టుకోడానికి కావలసిన అవకాశాలు వున్నవి. మత్స్య పారిశ్రామికులకు ప్రోత్సాహం యిచ్చి ఆర్థికంగా ఏడ్ యిచ్చి వారి కుటుంబ జీవన పరిస్థితులను మెరుగు పరచడానికి ఎంత శ్రద్ధ తీసుకోవాలో అంత తీసుకోవడం లేదు. సొసైటీలు పెట్టారు, అందులో ఎన్ని మంచివో, ఎన్ని భోగసో మంత్రిగారు చెప్పాలి. భోగస్ సొసైటీల ద్వారా అన్ని చేస్తామంటే అయ్యే పని కాదు. మధ్యదళారీలు పేరు పెట్టుకొని – వెస్టెడ్ యింటరెస్ట్సు – లాభపడడం జరుగుతున్నది. ఆ విషయము గమనములో పెట్టుకోవాలి. వాటిని తొలగించే ప్రయత్నం చేయాలి. మత్స్యపేటలు వున్నాయి, చెరువులో నుండి చేపలు పట్టుకొని వస్తారు, ఎక్కడో రోడ్ దగ్గరకు పోవాలంటే వారికి బస్సు లేదు, కారు లేదు, లారీ లేదు; బురదలో, డొంకలో పోవాలంటే సాధ్యం అయ్యే విషయం కాదు. అందువల్ల రోడ్స్ – యిన్‌ఫ్రాస్ట్రక్చర్ – లేకుండా ఎన్ని చేసినా వుపయోగం లేదు. వాటికి

కేటాయించింది 12 లక్షలు మాత్రమే. అది ఏ మాత్రము సరిపోదు. అన్ని అవకాశాలు యిచ్చినా, మార్కెటుకు పోయి అమ్ముకోడానికి చాలా అవస్థలు పడుతున్నారు. అందువల్ల వారికి రోడ్ సౌకర్యాలు ఎక్కువ చేయాలి. ఆ రోడ్ సౌకర్యాల గురించి అటు జిల్లా పరిషత్తులు చూడడం లేదు, యిటు ఆర్ అండ్ బి. వారు చూడడం లేదు. మత్స్య పారిశ్రామికుల శ్రేయస్సును కోరి, యింకా ఎక్కువ నిధులు యిచ్చి ఎక్కడ అవసరమైతే అక్కడ రోడ్ సౌకర్యాలు ఏర్పాటు చేయవలసిన అవసరము వుంది. మొత్తానికి ఈ డిమాండ్సు చూస్తే వ్యవసాయరంగం అభివృద్ధి కావడానికి పంటలు దిగుబడికి ఎక్కువ ప్రోత్సాహం ఇవ్వడానికి, తగినటువంటి శాస్త్రీయ పరిజ్ఞానం రైతాంగానికి ఇవ్వడానికి ఈ కేటాయింపులు ఏ మాత్రం సరిపోవు. రుణభారం తగ్గించే విషయంలో, ప్రోత్సాహం ఇచ్చే విషయంలో – మొత్తంలో చూస్తే – మొత్తం రైతాంగం ప్రయోజనాలను విస్మరించే పద్ధతులలో ఈ ప్రభుత్వం ఉంది. ఈ ప్రభుత్వం ఇటువంటి వైఖరి తీసుకుంటే రైతులు చాలా నష్టపోతారు. రైతాంగం యొక్క ప్రయోజనాలను విస్మరించే ఏ ప్రభుత్వం మనజాలదు. ఇది గుర్తు పెట్టుకోవాలి. అది గుర్తు పెట్టుకొని ఈ కేటాయింపులు పెంచే విధంగా చూడవలసిన అవసరం ఉంటుంది. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షుల వారికి అభినందనములు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఈ సభను రేపు ఉదయం 8–30 నిముషములకు వాయిదా వేస్తున్నాను.

(The House then adjourned at 2.01 p.m. to meet again at 8.30 a.m. on Tuesday, the 17th April, 1990.)